
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20
రంగారెడ్డి
గురువారం 31 ఆగస్టు 2017

ఉమ్మడి జిల్లాలో 27,272 డబుల్ బెడ్‌రూం ఇళ్లు

- మల్లాపూర్‌లో 2700 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ
- శంకుస్థాపన చేసిన మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ, ఎమ్మెల్యే

20 లో



డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి



రుణం

చేతికందని డబ్బు • ఖరీఫ్‌లో అన్నదాతకు బ్యాంకుల మొండిచేయి • ఇప్పటికీ 53శాతమే..
ముందుకురాని బ్యాంకులు • వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్న రైతులు • ఫసల్ బీమా చేసుకోని రైతులు

రైతులు పంటల పెట్టుబడి కోసం రణం చేయాల్సి వస్తోంది. రుణాలు ఇస్తామంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్భాటాలు ప్రచారానికే పరిమితమయ్యాయి. ఈసారి వర్షాలు సమృద్ధిగా కురిశాయని సంబరపడిన అన్నదాతకు రుణాలు ఇవ్వకుండా బ్యాంకులు మొండిచేయి చూపించాయి. ఖరీఫ్ సీజన్ చివరిదశకు చేరుకున్నా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యంలో 53శాతం రుణం మాత్రమే అందింది. ఇందులో రీషెడ్యూల్ చేసినవే ఎక్కువ.. కొత్త రుణాలు ఇచ్చింది మాత్రం చాలా తక్కువ.. అవి కూడా బడా రైతులకు మాత్రమే ఇస్తున్నారే తప్ప.. చిన్న, కౌలు రైతులకు రుణాలు ఇవ్వకుండా బ్యాంకర్లు తిప్పించుకుంటున్నారు. నోట్లరద్దుతో డిపాజిట్లు తగ్గాయని బ్యాంకు అధికారులు తప్పించుకుంటున్నారు. దీంతో రైతన్నలు వడ్డీవ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది.

7 లో



ప్రతి గ్రామంలో 40వేల మొక్కలు నాటాల్సిందే

- విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే విధుల నుంచి తొలగించక తప్పదు
- డ్వామా పీడీ ప్రశాంత్‌కుమార్



మాట్లాడుతున్న డ్వామా పీడీ ప్రశాంత్‌కుమార్

7

గుట్కా తయారీ కేంద్రంపై పోలీసుల దాడి

- రూ. 15 లక్షల విలువైన గుట్కాల స్వాధీనం..?
- పోలీసుల అదుపులో నిర్వాహకులు



3

వాహనంలో గుట్కాలను తరలిస్తున్న పోలీసులు

జెండాలను పక్కన పెట్టి ఫార్మాసిటీని అడ్డుకోవాలి

- ఫార్మాసిటీ ఏర్పాటుతో జిల్లాకు భవిష్యత్తులో పెను ప్రమాదం
- పచ్చని పంటపొలాల్లో ఫార్మాబాంబు వద్దు
- టీఆర్ఎస్ ప్రభుత్వం ఒంటెద్దు పోకడను అరికట్టడానికి ప్రజలు చైతన్యం కావాలి
- అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశంలో నేతలు

- వివరాలు 3లో..



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సబితారెడ్డి

ధాన్యం నిల్వల కోసం లక్ష మెట్రిక్ టన్నుల గోదాంలు

- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామెల్
- చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎమ్మెల్యేతో కలిసి మొక్కలు నాటిన చైర్మన్

20 లో



వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కలు నాటుతున్న మందుల సామెల్, ఎమ్మెల్యే

ఉమ్మడి జిల్లాలో

27,272

డబుల్ బెడ్‌రూం ఇళ్లు


- మల్లాపూర్‌లో 2700 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ
- శంకుస్థాపన చేసిన మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ, ఎమ్మెల్యే

20లో



డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20
రంగారెడ్డి
గురువారం 31 ఆగస్టు 2017



రుణం

చేతికందని డబ్బు ● ఖరీఫ్‌లో అన్నదాతకు బ్యాంకుల మొండిచేయి ● ఇప్పటికీ 53శాతమే.. ముందుకురాని బ్యాంకులు ● వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్న రైతులు ● ఫసల్ బీమా చేసుకోని రైతులు

రైతులు పంటల పెట్టుబడి కోసం రణం చేయాల్సి వస్తోంది. రుణాలు ఇస్తామంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్భాటాలు ప్రచారానికే పరిమితమయ్యాయి. ఈసారి వర్షాలు సమృద్ధిగా కురిశాయని సంబరపడిన అన్నదాతకు రుణాలు ఇవ్వకుండా బ్యాంకులు మొండిచేయి చూపించాయి. ఖరీఫ్ సీజన్ చివరిదశకు చేరుకున్నా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యంలో 53శాతం రుణం మాత్రమే అందింది. ఇందులో రీషెడ్యూల్ చేసినవే ఎక్కువ.. కొత్త రుణాలు ఇచ్చింది మాత్రం చాలా తక్కువ.. అవి కూడా బడా రైతులకు మాత్రమే ఇస్తున్నారే తప్ప.. చిన్న, కౌలు రైతులకు రుణాలు ఇవ్వకుండా బ్యాంకర్లు తిప్పించుకుంటున్నారు. నోట్లరద్దుతో డిపాజిట్లు తగ్గాయని బ్యాంకు అధికారులు తప్పించుకుంటున్నారు. దీంతో రైతన్నలు వడ్డీవ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది.

7లో



ప్రతి గ్రామంలో 40వేల మొక్కలు నాటాల్సిందే

- విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే విధుల నుంచి తొలగించక తప్పదు
- డ్వామా పీడీ ప్రశాంత్‌కుమార్



మాట్లాడుతున్న డ్వామా పీడీ ప్రశాంత్‌కుమార్

7

గుట్కా తయారీ కేంద్రంపై పోలీసుల దాడి

- రూ. 15 లక్షల విలువైన గుట్కాల స్వాధీనం..?
- పోలీసుల అదుపులో నిర్వాహకులు



3

వాహనంలో గుట్కాలను తరలిస్తున్న పోలీసులు

జెండాలను పక్కన పెట్టి ఫార్మాసిటీని అడ్డుకోవాలి

- ఫార్మాసిటీ ఏర్పాటుతో జిల్లాకు భవిష్యత్తులో పెను ప్రమాదం
- పచ్చని పంటపొలాల్లో ఫార్మాబాంబు వద్దు
- టీఆర్ఎస్ ప్రభుత్వం ఒంటెద్దు పోకడను అరికట్టడానికి ప్రజలు చైతన్యం కావాలి
- అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశంలో నేతలు

- వివరాలు 3లో..



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సబితారెడ్డి

ధాన్యం నిల్వల కోసం లక్ష మెట్రిక్ టన్నుల గోదాంలు

- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామెల్
- చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎమ్మెల్యేతో కలిసి మొక్కలు నాటిన చైర్మన్

20లో



వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కలు నాటుతున్న మందుల సామెల్, ఎమ్మెల్యే

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

సీపీఎస్ రద్దుకు..

ఉద్యమం ఉధృతం

- రేపు జిల్లా కలెక్టరేట్ ముట్టడి
- పెన్షన్ విద్రోహ దినం, నల్లబ్యాడ్జీలతో నిరసన
- ధర్నాను విజయవంతం చేయాలి
- టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్



(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : సీపీఎస్ రద్దు కోసం అన్ని ఉద్యోగ సంఘాలను కూడగట్టుకుని ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్నాం. ఎన్నో ఏళ్ల నుంచి సీపీఎస్ విధానం ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారింది. కంట్రిబ్యూటరీ (సీపీఎస్) పెన్షన్ పథకం రద్దు చేసి పాత పెన్షన్ (ఓపీఎస్) పథకాన్ని అమలు చేయాలి. ఇందుకోసం సెప్టెంబర్ 1న జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తున్నాం. అదే రోజున పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి జిల్లా కలెక్టరేట్ వద్ద సామూహిక ధర్నాలు చేస్తున్నాం. ఒకటో తేదీనా నిర్వహించే ఆందోళన కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయులంతా సెలవు పెట్టుకుని పెద్ద సంఖ్యలో హాజరు కావాలి. అందరం ఒక్కటై పిడికిలి బిగించి ఉద్యమంలోకి దిగాల్సిన అవసరసరం ఉంది. మూడు దశాబ్దాల పాటు రెక్కలు ముక్కలు చేసుకున్న ప్రభుత్వ ఉద్యోగి పదవీరణ చేస్తే. గ్రాట్యుటీ, పీఎఫ్ వచ్చేది. అలాగే ఇతర ప్రయోజనాలు దక్కేవి. దాంతో ఉద్యోగ, ఉపాధ్యాయ శేష జీవితం చీకూ చింత లేకుండా గడిచిపోయేది. పిల్లల చదువులు, పెళ్లిళ్లకు ఆందోళన చెందాల్సిన పడాల్సినపని ఉండేది కాదు. దురదృష్టవశాత్తు ఉద్యోగి ఒక వేళ మధ్యలోనే చనిపోయినా డెత గ్రాట్యుటీ/రిటైర్మెంట్ గ్రాట్యుటీ రూపంలో డబ్బులు అందేవి. దాంతో ఆ కుటుంబాలకు గతంలో ఓ భరోసా ఉండేది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఆ భద్రత కరువైంది. అందుకే వారు కొత్త పింఛన్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రాట్యుటీని మళ్లీ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. 2004 సెప్టెంబర్ 1నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలోకి వచ్చిన సీపీఎస్ (కంట్రిబ్యూటరీ పింఛను విధానం) ప్రకారం.. సర్వీసు మొత్తం ఉద్యోగుల నుంచి మినహాయించుకున్న దానికి, ప్రభుత్వ వాటాను జతకలిపి, ఆ మొత్తం నుంచి కేవలం 60 శాతం మాత్రమే ఉద్యోగులకు తిరిగి ఇస్తారు. అందులోనూ మళ్లీ 30 శాతం మేరకు పన్ను కింద మినహాయించుకుంటారు. మిగిలిన 40 శాతాన్ని షేర్ మార్కెట్‌లో ప్రభుత్వమే పెట్టుబడులుగా పెడుతుంది. సదరు ఉద్యోగికి 70 సంవత్సరాల వయస్సు వచ్చిన తర్వాతే చెల్లిస్తారు. ఆలోగా మరణిస్తే... ఉద్యోగి కుటుంబానికి అందుతుంది. సీపీఎస్ పథకం ప్రకారం.. రిటైరయ్యే/మృతి చెందిన నాటికి జమ కూడిన మొత్తంలో 40 శాతం ఆయా కుటుంబాలకు అందాల్సి ఉంటుంది. కానీ పథకం ప్రారంభమై 13 ఏళ్లు గడిచినా, మార్గదర్శకాలు ఇప్పటి వరకూ రూపుదిద్దుకోలేదు. తెలంగాణలో 1.20 లక్షల మంది ఉద్యోగులు సీపీఎస్‌లో ఉన్నారు. గత పదేళ్లలో వీరిలో వెయ్యి మంది వరకు పదవీరణ (పర్మనెంట్ అయిన కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు) చేశారు. మరో 200 మంది మృతి చెందారు. వీరిలో ఏ ఒక్కరి కుటుంబానికి ఇంత వరకూ కనీసం ఒక్క రూపాయి కూడా అందలేదు. దీని కోసం తెలంగాణ కాంట్రిబ్యూటరీ పింఛను పథకం ఉద్యోగుల సంఘం గత ఏడాది ఆగస్టు 26న వినతి పత్రం అందజేసింది. దాంతో ఎట్టకేలకు ఫైలు కదిలినా.. ఇప్పటి వరకు అడుగు ముందుకు పడలేదు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయకుంటే... దేశ వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేయాల్సి ఉంటుంది.

పడకేసిన పారిశుధ్యం

- ఎక్కడ చూసినా చెత్త, కుంటలను తలపిస్తున్న మురుగు
- ప్రజా ఆరోగ్యం గాలికి..

ఫోకస్



గాంధీనగర్‌లో పేరుకుపోయిన చెత్త

ఘట్‌కేసర్: అసలే వర్షాకాలం వర్షాలు పడటం వల్ల తాగునీటితో పాటు చెత్త చెదారంతో పరిసరాలు కలుషితమై జనాలు అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉన్నందున నిత్యం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేస్తున్న మేజర్ పంచాయతీ అయిన ఘట్‌కేసర్‌లో మాత్రం పారిశుధ్యం పడకేసింది. ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి సరైన మురుగు కాలువలు లేక జనాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఘట్ కేసర్ పంచాయతీలోని గాంధీనగర్‌లో పరిశుభ్రత కొరవడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు తు న్నారు. సరైన మురుగు కాలువలు లేక ఎక్కడ పడితే అక్కడ మురుగు నీరు ప్రవహించడంతో దుర్వావాసన వ్యాపిస్తూ ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. ముఖ్యంగా ఘట్‌కేసర్ పంచాయతీలో స్వచ్ఛభారత్ పేరుతో నిత్యం పారిశుద్ధ సిబ్బంది పరిసరాలను శుభ్రం చేస్తూ సోషల్ మీడియాలో విస్తృత్త ప్రచారం సాగిస్తున్నారు. ఒక వార్డులో పరిసరాలను శుభ్రం చేస్తే తిరిగి అ వార్డును శుభ్రం చేయడానికి ఎన్ని రోజుల సమయం పడుతుందో అయోమయ పరిస్థితి నెలకొన్నది. గాంధీనగర్ కాలని అపరిశుభ్రతకు నిలయంగా మారిందని నెలల తరబడి చెత్తగురించి పట్టించుకోకపోగ మురుగు కాలువల నిర్మాణంను మరిచి పోయారని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాకపోకలకు ఇబ్బందులు

ఇళ్ల ముందు నుంచే మురుగునీటి కాలువలు ప్రవహిస్తుండటంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతుండటం వల్ల తమ సొంత ఖర్చులతో పైపు లు వేసుకోని రాకపోకలు సాగిస్తున్నామని పలువురు బాధితులు వాపోయారు. గాంధీనగర్, బాలాజీనగర్ లలోని కొంత భాగం మురుగునీరు గాంధీ నగర్‌కు చేరి అక్కడ ఓ కుంటగా మారింది. ఇక్కడే ఓ వ్యక్తి ఇళ్లు నిర్మించుకోని నగరంలో నివాసం ఉంటున్నాడు. ప్రస్తుతం అ ఇళ్ల వద్దకు వెళ్ళడానికి కనీసం దారి అయిన లేదు. దీపం మాదిరిగా చుట్టు మురుగునీరు చేరి భయంకర పరిస్థితి నెలకొన్నది. గాంధీనగర్ నుంచి ఎరిమల్లే వాగు వరకు మురుగు నీరు కాలువను ఏర్పాటు చేసినప్పటికి కాలువలో పెద్ద ఎత్తున గడ్డి పెరిగి మురుగునీరు ముందుకు వెళ్ళకుండా పరిసరాలలోనే కుంటగా మారింది. కుంటగా మారిన ప్రాంతం ప్రైవేటు లేఅవుట్ కావడం విశేషం. ముఖ్యంగా చెత్తను గాంధీనగర్ ప్రధాన రోడ్డులో ఉన్న రైల్వే ప్రహారి గోడ పక్కన వెస్తున్నారు. వేసిన చెత్త వర్షానికి చెల్లాచెదరై పందులు స్వైరవిహారం చేస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తు న్నారు. తమ కాలనీలో పారిశుధ్య సమస్యలు రాజ్యమేలుతున్న ప్రజాప్రతినిధులు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే కాలనీలోని వర్షం పడితే చాలు అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ వర్షపు నీరు, మురుగు నీరు చేరి చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని వివరించారు. ఎక్కడ చూసిన నిర్మాణం లేని మురుగునీటి కాలువలు, పందుల స్వైర విహారం, అపరిశుభ్రతతో సతమతమౌతున్నామని వాపోయారు. ఈ విషయమై ప్రజా ప్రతినిధులకు వివరిస్తే ఇదిగో చేస్తే అదిగో చేస్తాం అంటూ నాలుగు సంవత్సరాలు కాలం వెల్లదీశారు. చివరి సంవత్సరంలోనైనా గాంధీనగర్‌లో అభివృద్ధి చెందుతుందో లేదో వేచి చూడాల్సిందేనని ప్రజలు నిట్టుర్పూతున్నారు.



ఇళ్ల మధ్య నిల్వ ఉన్న మురుగునీరు

ఎక్కడ చూసిన చెత్తే



ఘట్‌కేసర్ గాంధీనగర్ కాలనిలో ఎక్కడ చూసిన చెత్తే కనిపిస్తుంది. పేరుకుపోయిన చెత్తకుప్పలలో పందులు స్వైర విహారం చేస్తూ పరిసరాలను కలుషితం చేస్తున్నాయి. దీంతో జనాలు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారు.

- తన్నీరు హరీష్, గాంధీనగర్

రోజు స్వచ్ఛభారతే..



ఘట్‌కేసర్ సర్పంచ్ స్వచ్‌భారత్ పేరుతో పంచాయతీ సిబ్బందిని ఉపయోగించి పనులు చేయిస్తూ వ్యక్తి గత ప్రచారం పొందుతున్నారు తప్ప ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. గాంధీనగర్ అపరిశుభ్రతకు నిలయంగా మారింది.

- మీసాల సుధాకర్‌రావు, పంచాయతీ సభ్యుడు ఘట్‌కేసర్

పంచాయతీలో అన్ని సమస్యలే..



మేజర్ పంచాయతీ అయిన ఘట్‌కేసర్‌లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ముఖ్యంగా చెత్త, మురుగునీటి సమస్యలతో జనాలు సతమతమవుతున్నారు. సమస్యలను పరిష్కారంకు అధికారులు చర్యలు చేపట్టాలి.

-పల్లే సంజయ్‌గౌడ్, స్థానికుడు

ప్రజల ఇలవేల్పుగా పోలెపల్లి ఎల్లమ్మ దేవత

భక్తి

కొడంగల్: కొలిచిన వారికి కొంగు బంగారంగా వెలు గొందు తున్న పోలెపల్లి ఎల్లమ్మ దేవత నిత్య పూజలు అందుకుంటుంది. నియోజకవర్గంలోని కోస్గి మండల పరిధిలో గల పోలెపల్లి శివారులో స్వయంభూగా వెలిసిన ఎల్లమ్మ దేవత రోజు రోజుకు ప్రత్యేకతను చాటుకుంటుంది. రైతు పొలంలో చదును చేస్తున్న సమయంలో గుంటుకపై రాయిని ఉంచి సాయంత్రం వేళలో పొలం గట్టుపై వేయగా ఉదయం వెళ్లి చూసే సరికి పొలం మధ్యలోకి వచ్చి చేరడంతో ఆలయ నిర్మాణ పనులను చేపట్టినట్లు పూర్వీకులు చెబుతున్నారు. హిందువులు ఆరాధ్యదైవంగా భావించే ఎల్లమ్మ దేవతకు పూజా కార్యక్రమాలను ప్రతి శుక్ర, మంగళ, ఆదివారాల్లో చేపట్టడం చోటు చేసుకుంటుంది. జిల్లాలోనే అతి పెద్ద జాతరగా భక్త జన సందోహం మధ్య వారం రోజుల పాటు ప్రత్యేక పూజలతో పోలెపల్లి ప్రాంతం కిటకిటలాడుతోంది. పంటల సాగుతో ధాన్యం చేతికి వచ్చాక రైతులు ఎల్లమ్మ దేవతకు మేక పోతులు, కోడి పుంజులతో తమ మొక్కులను తీర్చుకుంటారు.



పోలెపల్లి ఎల్లమ్మ దేవత మూలవిరాట్

సామూహిక సెలువు పెట్టి

రేపటి దీక్షను విజయవంతం చేయాలి

ఉద్యోగపర్వం



బషీరాబాద్ : సెప్టెంబర్ 1న సీపీఎస్ విధానం రద్దు కోసం వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే దీక్షకు సీపీఎస్ ఉపాధ్యాయులు, ఓపీఎస్ ఉద్యోలందరూ సామూహిక సెలవులు పెట్టి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయలని టీఎస్‌సీపీఎస్‌ఈఏ బషీరాబాద్ మండల అధ్యక్షుడు ముసవ్వీర్ పిలుపునిచ్చారు. సీపీఎస్ విధానం ఉపాధ్యాయులు, ఉద్యోగుల్లో గుదిబండగా మారిందని ఈ విధానాన్ని రద్దుకు ముకుమ్మడిగా చేపట్టిన దీక్షకు అందరూ పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ సిస్టం అమలు పరిచేవరకు కలిసికట్టుగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. పాత విధానం అమలు పరుస్తేనే పదవి విరమణ పొందిన ఉపాధ్యాయ, ఉద్యోగుల కుటుంబాల్లో భద్రత, భరోసా ఉంటుందన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

షాద్‌నగర్‌రూరల్‌: షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని విర్యాల గ్రామ శివారు శ్యామలబండ తండాలో విద్యుద్ఘాతానికి గురై జర్పుల మోహన్(35) అనే వ్యక్తి మృతి చెందినట్లు ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు తెలిపారు. సోమవారం రాత్రి గణేష్ మండపం వద్ద డెకరేషన్ లైట్లు తగిలి విద్యుద్ఘాతానికి గురైనట్లు తెలిపారు. మృతుడి భార్య భాగ్యమ్మ మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వ్యభిచార గృహం సీజ్

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని వెంకటేశ్వరకాలని షాద్‌నగర్‌రోడ్డులో బ్రిడ్జివద్ద నివాసగృహాల మధ్య నిర్వహిస్తున్న వ్యభిచారగృహాన్ని బుధవారం పోలీసులు సీజ్ చేశారు. కాలనీలో చాలకాలంగా గడిగె చంద్రకళ నివాసంలో వ్యభిచారం సాగిస్తున్నారని పోలీసులకు సమాచారమందింది. దీంతో ఈనెల 28న ఆమనగల్లు రెండో ఎస్ఐ సురేష్‌యాదవ్ సిబ్బందితో కలిసి గృహాన్ని తనిఖీ చేయగా ఒక విటుడు, ఒక మహిళ పట్టుబడ్డారు. దీంతో సదరు మహిళను మహిళా పునరావాస కేంద్రానికి అదే రోజు తరలించారు. విటుడు తలకొండపల్లి మండలం చంద్రధనకు చెందిన శ్రీను, వ్యభిచార గృహం నిర్వాహకులు చంద్రకళను మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇదిలా వుండగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఎస్ఐలు రామలింగారెడ్డి, సురేష్‌యాదవ్ బుధవారం ఆర్ఐ భారతీనాయక్‌తో కలిసి వ్యభిచార గృహాన్ని సీజ్ చేశారు. కోర్టు ఉత్తర్వులు అందేవరకు ఎవరు ఆ గృహాన్ని తెరువరాదని, ఎవరైనా తెరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. వ్యభిచార గృహం సీజ్‌లో వీఆర్వోలు ప్రదీప్, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

టిప్పర్ బోల్తా..ఒకరికి గాయాలు

తలకొండపల్లి: తలకొండపల్లి మండలం పెద్దూరుతాండ వద్ద బుధవారం టిప్పర్ బోల్తాపడి ఒకరు గాయపడ్డారు. కడ్తాల్ నుంచి పడకల్ వెళ్తున్న టిప్పర్ అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో టిప్పర్ డ్రైవర్ శంకర్ తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

పేకాట రాయుళ్ల రిమాండ్

శంకర్‌పల్లి: పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. శంకర్‌పల్లికి చెందిన శేఖర్, మహేష్, వెంకటేష్, సిద్దు, జాఫర్ దొంతాన్‌పల్లి పికాక్ దాబాలోని పర్మిట్ గదిలో మంగళవారం ఉదయం గం.9లకు పేకాట ఆడుతుండగా పోలీసులకు సమాచారం అందడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి సెల్‌ఫోన్‌లు రూ. 3720 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి బుధవారం రిమాండుకు తరలించారు.

బాధితురాలికి రికవరీ సొత్తు

చేవెళ్ల రూరల్ : బంగారు పుస్తెల తాడును ఎత్తు కెళ్లిన దొంగలను నుంచి రికవారి చేసి బాధితురాలికి అందించిన్నట్లు చేవెళ్ల సీఐ గురువయ్య తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్‌లో చేవెళ్ల మండల పరిధిలోని అల్లావాడ గ్రామానికి చెందిన అత్తేల్లి విజయమ్మ ఇంటి ఆవరుణలో నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును దొంగిలిచినట్లు ఫిర్యాదు రావడంతో అప్పట్లోనే దొంగతనంకు పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని చెప్పారు. అయితే నేరస్తుల వద్ద 3 తులాల 2 గ్రాముల రెండు వరుసల బంగారు పుస్తెల తాడును రికవారి చేసి కోర్టు యందు డిపాజిట్ చేయగా, అట్టి బంగారు పుస్తేల తాడును బాధితురాలుకు అప్పగించాలని ఈనెల 30వ తేదిన చేవెళ్ల కోర్టు ఆదేశంతో బాధితురాలకి పుస్తెలతాడును అప్పగించడం జరిగిందని తెలిపారు.

రేపు కలెక్టరేట్ ముట్టడిని

విజయవంతం చేయాలి

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) :

సీపీఎస్ రద్దుకై సెప్టెంబర్ 1న నిర్వహిస్తున్న జిల్లా కలెక్టరేట్ ముట్టడికి ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు ఆంజనేయులు, ఈగాలయ్య, సత్యనారాయణగౌడ్, సుధాకర్, రామలింగం, ప్రతాప్, బిక్షపతి పిలుపునిచ్చారు.

జాతీయ గుర్తింపు కోసం ఉద్యమించండి

- మాట నిలుపుకుంటున్న కేసీఆర్
- లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్ట్ సర్వే పూర్తి
- త్వరలో టెండర్ ప్రక్రియ
- అప్పుడు చేతకాక, ఇప్పుడు ఆందోళనలా?
- ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్: బీజేపీ నాయకులకు ఏమాత్రం చేతనైనా... పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ గుర్తింపు తీసుకురావడానికి ఉద్యమించాలని ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కొందుర్గు మండలంలో నిర్మించతలపెట్టిన లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నదని బీజేపీ నాయకులు ప్రాజెక్టు స్థలాన్ని పరిశీలించడం, అఖిలపక్షం నాయకులు షాద్‌నగర్‌లో మహాధర్నాను నిర్వహించి, ప్రభుత్వంపై విమర్శలు చేయడంపై ఎమ్మెల్యే స్పందించారు. బుధవారం టీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును త్వరగా నిర్మించాలని బీజేపీతో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు ఉద్యమించడాన్ని తాను స్వాగతిస్తున్నానని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సీఎం కేసీఆర్ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వేను పూర్తి చేయించారని, త్వరలో టెండర్ ప్రక్రియ కూడ పూర్తి అవుతుందని తెలిపారు. ఒక వైపు అనుమతులు లేవంటూ అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న బీజేపీ నాయకులు మరో వైపు ప్రాజెక్టులను నిర్మించడం లేదని పర్యటనలు చేయడం వింతంగా ఉందన్నారు. బీజేపీ నాయకులు వెల్లాల్సింది లక్ష్మీదేవిపల్లి కాదని, ఢిల్లీకి వెళ్లి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదాను కల్పించడానికి బీజేపీ నేతలను ఒప్పించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు బాబయ్య, కందివనం సూర్యప్రకాష్, మల్లేష్, నటరాజ్, యాదగిరిరావు, నారాయణ, రామకృష్ణ, సుధాకర్, శ్రీధర్ పాల్గొన్నారు.

'ఫార్మాసిటీని అడ్డుకోవడానికి సిద్ధం కావాలి'

కందుకూరు: పార్టీల జెండాలను పక్కన పెట్టి ప్రజల జీవనానికి విగాధం కలిగించే ఫార్మాసిటీని అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని, మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి తెలిపారు. బుధవారం ఫార్మాసిటీ ఏర్పాటుకు వ్యతిరేకంగా మండల కేంద్రంలోని సామ నర్సింహరెడ్డి ఫంక్షన్‌హాల్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఎస్.కృష్ణానాయక్ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష పార్టీల రౌండ్‌టెబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, సీపీఎం పార్టీల నాయకులతో పాటు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం చట్టాలకు వ్యతిరేకంగా ప్రజలను విడదీసి పాలిస్తుందన్నారు. పూర్వం నుండి నగర శివారులో ఉన్న రంగారెడ్డి జిల్లాలో వ్యవసాయ రంగంపై ఆధారపడుతూ జీవనం సాగిస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాంతంలో ఫార్మబాంబును ఏర్పాటు చేయడానికి కుట్రలు పన్నారన్నారు. ఈ ప్రాంత ప్రజలను చైతన్యం చేస్తు వచ్చె నెల 18న రానున్న పార్లమెంట్ కమిటీ సభ్యులకు నివేదికలను ఇవ్వనున్నట్లు తెలిపారు.

రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షుడు కోదండరెడ్డి మాట్లాడారు.. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఫార్మసిటీకి ప్రజలు, రైతుల నుంచి వ్యతిరేఖతలు వస్తున్నా వాటిని నొక్కిపట్టి కుట్రపూరితంగా ముందుకు సాగుతుందన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అగ్రికల్చర్ యూనివర్సిటీతో పాటు ఉద్యనవన శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, ఆరోగ్యశాఖలకు సంబంధించిన యూనివర్సిటీలను తరలించి రంగారెడ్డి జిల్లాను ఎడారిగా మార్చడానికి ఫార్మాబాంబును ఎందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో ఎంపీపీ అశోక్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్‌రెడ్డి, రాణాప్రతాప్‌రెడ్డి, పాండుగౌడ్, రాములు, సామయ్య, ఢిల్లీ శ్రీధర్, మేగ నాథ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ధామోధర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, బీజేపీ నాయకులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ ప్రభుత్వ ఒంటెద్దు పోకడను అరికట్టాలి



రైతులు, ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంతలో ఒంటెద్దు పోకడతో విషపూరితమైన ఫార్మసిటీని ఏర్పాటు చేయడం సరికాదు. ప్రజాభిప్రాయం లేకుండా పరిశ్రమలను ఏర్పాటు చేయడాన్ని వెంటనే విరమించుకోవాలి.

- జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి

అడ్డుకుంటాం



ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఫార్మసిటితో ఈప్రాంత ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుంది. దానిని ఏర్పాటు చేయకుండా అడ్డుకోవడానికి తమ పార్టీ ముందునుండి వ్యతిరేఖిస్తుంది.గ్రీన్ ఫార్మసిటి పేరుతో ఏర్పాటు చేస్తున్న కంపెనీల ప్రతినిధులను ప్రజలు తరిమికొట్టాలి

- టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ రాంచంద్రారెడ్డి

'కొత్తనోట్లు వచ్చేశాయ్'

ఆమనగల్లు : పాతనోట్ల రద్దు అనంతరం రిజర్వ్ బ్యాంక్ రెండో విడత విడుదల చేసిన రూ. 200, రూ. 50 నోట్లు ఆమనగల్లు పట్టణానికి వచ్చేశాయ్. కొందరు వ్యాపారులు, యువకులు హైద్రాబాద్‌లోని పలు బ్యాంకుల నుండి వాటిని సొంతం చేసుకొన్నారు. స్థానిక లక్ష్మిఫైనాన్స్ మేనేజర్ జూలూరి జయప్రకాశ్, పలువురు యువకులు కొత్తనోట్లు అందడంతో ఆనందం వ్యక్తం చేశారు.

గుట్కా తయారీ కేంద్రంపై పోలీసుల దాడి

రూ. 15 లక్షల విలువైన గుట్కాల స్వాధీనం..

పోలీసుల అదుపులో నిర్వాహకులు

నందిగామ: రంగారెడ్డి జిల్లా నందిగామ శివారులోని అయ్యప్ప దేవాలయం సమీపంలో నిర్వహిస్తున్న గుట్కా తయారీ కేంద్రంపై బుధవారం రాత్రి 8.00 గంటలకు పోలీసులు దాడి చేశారు. నందిగామ ఎస్ఐ హరిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. పక్కా సమాచారం మేరకు దాడి చేసి దాదాపు 15 లక్షల రూపాయల విలువైన గుట్కాను, రెండు యంత్రాలను స్వాధీన పర్చుకున్నారు. నిర్వాహకులను అదుపులోకి తీసుకుని, కేసు దర్యాప్తును ప్రారంభించారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన నాగేశ్వర్‌రావు అనే వ్యక్తి ఇక్కడికి వలస వచ్చి చిన్న గోడౌన్‌ను తీసుకుని అక్రమ గుట్కా తయారీ దందాను కొనసాగిస్తున్నట్టు తెలిసింది. తయారు చేస్తున్న గుట్కాను గుట్టుచప్పుడు కాకుండా పాన్‌షాపులకు, కిరాణ దుకాణాలకు సరఫరా చేస్తున్నట్టు తెలిసింది. అక్రమ గుట్కా వ్యాపారంపై పోలీసులు సమగ్ర విచారణ చేస్తున్నారు. సంఘటనా స్థలాన్ని షాద్‌నగర్ రూరల్ సీఐ మధుసూదన్ సందర్శించారు.

మదర్ డెయిరీ పాలకు సబ్సిడీ ఇవ్వాలి

పశుసంవర్ధక శాఖ మంత్రిని కోరిన డెయిరీ చైర్మన్ గుత్తా జితేందర్‌రెడ్డి

హయత్‌నగర్ : లీటర్ పాల మీద విజయ డెయిరీ రైతులకు ఇస్తున్న రూ. 4 సబ్సిడీని మదర్ డెయిరీ రైతులకు వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం మదర్ డెయిరీ చైర్మన్ గుత్త జితేందర్‌రెడ్డి, పలువురు డైరక్టర్లతో కలసి రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలో పాల సేకరణలో విజయ డెయిరీతో పోటీ లేకుండా చేయాలని చైర్మన్ జితేందర్‌రెడ్డి కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఉమ్మడి జిల్లాల పరిధిలో మదర్‌డెయిరీ ద్వారా వర్థింపచేయాలని కోరారు. నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల పరిధిలో సుమారు 55వేల మంది పాడి రైతులు, 600 మంది ఉద్యోగుల సమిష్టి కృషితో డెయిరీ నడుస్తుందని అన్నారు. ప్రభుత్వం విజయ డెయిరీకి రూ. 4 సబ్సీడీ ఇవ్వడంతో తమ రైతులు అటు వైపుకు మళ్లె అవకాశం ఉందన్నారు. రైతులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మదర్‌డెయిరీకి లీటర్ పాలకు రూ. 4 సబ్సీడి ఇవ్వాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఎండీ రమేష్, డైరక్టర్లు కృష్ణారెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీశైలం, శ్రీకర్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డిలు ఉన్నారు.

'బోరు బావులు వేసుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలి'

శంకర్‌పల్లి: ఎస్సీ కులాల వారికి ప్రభుత్వం అందించే బోరు బావుల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎండీవో రాధ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆమె బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ కులాల వారికి బోరుబావులు వేసుకునేందుకు ఎస్సీ కులాల సేవా సహకార సంస్థ అవకాశం కల్పిస్తున్నదని అన్నారు. 2017-18 సంవత్సరానికి గాను అర్హు లైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎస్సీ కుల సర్టిఫికెట్‌తో పాటుగా 2 ఎక రాల భూమి, దానికి సంబంధించిన పహనీ ఇవ్వాలన్నారు. అదే విధంగా ఆదాయ సర్టిఫికెట్, ఆధార్, రేషన్ కార్డు, కరెంటు బిల్లు, భూగర్భ శాస్త్రవేత్త సర్టిఫికెట్, బ్యాంకు అనుమతి పత్రాలను జతచేయవలసి ఉంటుందని పేర్కొన్నారు.

యమపాశాలుగా విద్యుత్ తీగలు

- పట్టించుకోని ట్రాన్స్‌కో అధికారులు
- భయాందోళనలో గ్రామస్థులు

షాబాద్: మండలంలోని చాలా గ్రామాల్లో విద్యుత్ తీగలు ఇళ్లపై వేలాడుతూ చేతికందేంత ఎత్తులో ఉండటంతో ప్రజలు భయాందోళన చెందు తున్నారు. ఇండ్లకు విద్యుత్ సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన వైర్లు వీచే గాలులకు గోడలకు తగ లడంతో ఇళ్లకు విద్యుత్ ప్రవహిస్తోందని పేర్కొం టున్నారు. ఇక వ్యవసాయ కనెక్షన్ల కోసం వేసిన తీగలు కూడా పొలాల్లో కిందకి జారి యమపాశా లను తలపిస్తున్నాయని రైతులు ఆందోళన చెందు తున్నారు. మండల కేంద్రంతో పాటు కుమ్మరిగూడ, ముద్దెంగూడ, హైతాబాద్, కక్కుల్లూర్, మన్‌మర్రి, సర్దార్‌నగర్, కేసారం, సోలీపేట్ తదితర గ్రామాల్లో విద్యుత్ తీగలు ఇండ్లపై వేలాడుతున్నాయి. గ్రామా ల్లో ఎప్పుడెలాంటి ప్రమాదం జరుగుతోందో తెలి యని పరిస్థితి ఏర్పడింది. విద్యుత్ తీగల సమస్యల పరిష్కారం కోసం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో లైన్ మెన్, ఆపరేటర్లను నియమించినా మార్పు లేదని అంటున్నారు. విద్యుత్ తీగలు సరి చేయాలని లైన్ మెన్‌లకు వివరించినా ఇప్పుడు అప్పుడంటూ కాలం వెళ్లదీస్తున్నారని పేర్కొంటున్నారు. గతంలో విద్యుత్ వైర్లు తగిలి మూగ జీవాల ప్రాణాలు పోయాయని గుర్తు చేస్తున్నారు. మనుషుల ప్రాణాలు పోతే కానీ విద్యుత్ శాఖ అధికారులు స్పందించరా..? అని మండల ప్రజలు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా విద్యు ద్‌శాఖ అధికారులు స్పందించి విద్యుత్ వైర్లను సరి చేయాలని ప్రజలు కోరుతున్నారు.


ముద్దెంగూడలో వేలాడుతున్న విద్యుత్ తీగలు


ఇళ్ల మధ్య ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

తీగలను సరి చేయాలి



విద్యుత్ తీగలు ఇండ్ల మధ్యన వేలాడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరగు తుందో తెలియని పరిస్థితి. వానా కాలంలో ఇండ్లకు విద్యుత్ షాక్ వచ్చే ప్రమాదం ఉంది. అదే విధంగా వ్యవసాయ పొలాల్లో కూడా విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. అధికారులు తీగ లను సరిచేసి ప్రజల ప్రాణాలను కాపాడాలి.

\- పెద్దెటి రవీందర్, కుమ్మరిగూడ

చర్యలు తీసుకుంటాం



విద్యుత్ తీగలను సరిచేసేం దుకు సిబ్బందితో ప్రత్యేక చర్య లు తీసుకుంటాం. గ్రామాల్లో అక్కడక్కడా విద్యుత్ వైర్లు ఉండటంతో ఈదురు గాలులకు తెగిపోతున్నాయి. బోరు బావుల కింద ఉన్న విద్యుత్ తీగలను కూడా సరిచేస్తాం. విద్యుత్ తీగలతో ఇబ్బందులుంటే మా దృష్టికి తెస్తే వెంటనే పరిష్కారం కోసం కృషి చేస్తాం.

\- ప్రశాంత్‌రెడ్డి విద్యుత్ ఏఈ, షాబాద్

సమన్వయ కమిటీలతో రైతు సమస్యలకు చెక్

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల రూరల్: రైతుల సంక్షేమం కోసమే ప్రభు త్వం రైతు సమన్వయ కమిటీలను నియమిస్తుం దని ఎమ్మెల్యే కాలెయాదయ్య తెలిపారు. బుధ వారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్య లయంలో చేవెళ్ల, షాబాద్, శంకర్‌పల్లి, మొయినా బాద్, నవాబ్‌పేట్ తదితర మండలాల పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో సమా వేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ... భవిష్యత్‌లో రైతులు భూసమస్య లతో ఇబ్బందులు పడకుండా సీఎం కేసీఆర్ రెవెన్యూ శాఖలో మార్పులకు శ్రీకారం చుట్టారని చెప్పారు. రైతు సమన్వయ కమి టీల ఏర్పాటుతో రైతులకు లాభం చేకురుతుందన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 9 వరకు నియోజకవర్గం లోని అన్ని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రైతుసమ న్వయ కమిటీల ప్రక్రియా పూర్తవు తుందన్నారు. సమావేశంలో ఎంపీపీలు బాల్‌రాజ్, నర్సింలు, మార్కెట్ వైస్ చైర్మెన్ వెంకట్‌రెడ్డి, డైరెక్టర్ యాదగిరి, రమేశ్వర్‌రెడ్డి, నర్సింగ్‌రావు, వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ పోలీస్‌రాంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మాణిక్యరెడ్డి, ప్రభాకర్, నాయకులు నర్సిం హులు, శర్వలింగం, పాండ్‌యాదవ్, నాగర్జున్‌రెడ్డి, బల్రల రాంరెడ్డి, శ్రీనివాస్, గవ్వల శేఖర్ ఉన్నారు.

ప్రజలను కార్యాలయాల చుట్టు తిప్పుకోవద్దు

పేద ప్రజలను ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిప్పుకోకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వ హించిన రెవెన్యూ సమావేశంలో పేదలకు విరా సాత్ సర్టిఫికేట్లను పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో 950 మందికి విరాసాత్ సర్టిఫికెట్లను అందించడం జరుగుతుంద న్నారు. భూ యాజమాని చనిపోతే వారి కుటుంబ సభ్యులకు విరాసాత్ ద్వారా రికార్డులో పేర్లు నమో దు చెప్పారు. సమావేశంలో తహసీల్దార్ గోపీరామ్, ఎంపీడీవో రత్నమ్మ, ఎంపీటీసీలు పద్మవసంతం, సత్యానారాయణగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు రమే శ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, నాయకులు దేవునిశర్వలింగం, వనం మహేందర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

చిన్నారులకు వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి

శంకర్‌పల్లి: విద్యార్థులు తప్పనిసరిగా మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ వేయించుకోవాలని వైస్ ఎంపీపీ శశిధర్‌రెడ్డి పేర్కొన్నారు. మోకిల ప్రాథమికోన్నత పాఠశాలల్లో బుధవారం విద్యార్థులకు వ్యాక్సిన్ వేశా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండా లని సూచించారు. వ్యక్తిగత శుభ్రత పాటించాలని తెలిపారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేం దుకు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కష్టపడి చదువుకుని ఉన్నత స్థితిలోకి రావాలని ఆకాంక్షించా రు. కార్యక్రమంలో ఎంఈవో అక్బర్, సర్పంచ్ ఆనంద్, ప్రధానోపాధ్యాయులు రఘునందన్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు ఖాదర్‌పాష, ఉపాధ్యాయులు తాహేర్‌ఆలీ, మునీర్‌పాష, వార్డుసభ్యులు శ్రీను, వైద్య సిబ్బంది ధనలక్ష్మి, ఆశా వర్కర్లు ఉన్నారు.


విద్యార్థులతో వైస్ ఎంపీపీ శశిధర్‌రెడ్డి

సీపీఎస్‌కు వ్యతిరేకంగా సామూహిక సెలవు


ఎంఈవో సెలవు పత్రాన్ని అందజేస్తున్న ఉపాధ్యాయులు

శంకర్‌పల్లి: ప్రభుత్వం సీపీఎస్ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేయా లని సీపీఎస్ జిల్లా అధ్యక్షుడు తాహేర్‌ఆలీ, టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి డిమాండు చేశారు. కొండకల్ సీఆర్‌సీ సమావేశంలో బుధ వారం ఉపాధ్యాయ సంఘ నాయకులు సీపీఎస్ రద్దు కోరుతూ సామూహిక సెలవు పత్రాన్ని ఎంఈవో అక్బర్‌కు అందజేశారు. అనంతరం వారు మాట్లా డుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న శంకర్ పల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని తలపెట్టినట్లు వివ రించారు. పెన్షన్ ఉద్యోగుల హక్కు అని దాన్ని సాధించే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. సెప్టెంబర్‌1న ఖిలాఫత్ డే పాటించి మండలంలోని ఉపాధ్యాయులు సామూహిక సెలవులు పెట్టి ధర్నా కార్యక్రమంలో పాల్గొనా లని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు మునీర్ పాష, సుదర్శన్, దేవేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

షాబాద్‌లో..

షాబాద్: సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని పంచాయతీ కార్యదర్శులు షాబాద్ ఎంపీడీవో పద్మావతికి బుధ వారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సెప్టెంబర్ 1న ముకుమ్మడిగా సెలవు తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న సీపీఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను అమలు చేయిలని ఆమెను కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు. అలాగే మండల పీఆర్‌టీయూ ఉపాధ్యాయులు కూడా సామూహిక సెలవు కోరుతూ ఎంఈవో గోపాల్‌కు వినతి పత్రం అందజేశారు.

'ప్రతి ఇంటిలో మరుగుదొడ్లను నిర్మించుకోవాలి'

షాబాద్: ప్రతి ఇంటిలో వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని ఎంపీడీవో పద్మావతి అన్నారు. బుధవారం మండల పరిధిలోని సీతారాం పూర్ గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ మాధవితో కలిసి గ్రామంలో తిరిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 100శాతం మరుగుదొడ్లు ఉండే విధంగా ప్రతి ఒక్కరు చూడాల న్నారు. స్థానిక పాఠశాలలో మధ్యాహ్నభోజనం అమలు తీరును పరిశీలించా రు. కార్యక్రమంలో గ్రామస్తులు రాజు, సుధాకర్ తదితరులు ఉన్నారు.

గణనాథుడికి ఘనంగా పూజలు


పూజలు నిర్వహిస్తున్న ఎంపీపీ

షాబాద్: వినాయక నవరా త్రోత్సవాల్లో భాగంగా మండలం లోని అన్ని గ్రామాల్లో భక్తులు నెలకొల్పిన గణనాథుడు ఘనంగా పూజలు అందుకుం టున్నాడు. ప్రతి రోజు వినాయక విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు భజనలు, కీర్తనలు చేస్తు న్నారు. దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. బుధవారం మండల పరిధిలోని కక్కుల్లూ ర్‌లో ఎంపీపీ జ్యోతి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శంకర్‌పల్లిలో..

శంకర్‌పల్లి: మండలంలోని వినాయక మండపాల వద్ద వినాయకుడు ప్రత్యేక పూజలందుకుంటున్నాడు. గీతా మందిర్ వరసిద్ది వినాయకుడి విగ్ర హం వద్ద రాజు దంపతులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: వినాయక నవరాత్రుల సందర్భంగా ప్రతిష్ఠించిన వినా యకుడికి భక్తులు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద గణపతి పాటలు, భజనలతో మండపాలు మార్మోగుతున్నాయి. మండలం లోని పలు గ్రామాల్లో వినాయకులను నిమజ్జనానికి తరలిస్తున్నారు.

వాటర్‌ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ

మిషన్ భగీరథలో భాగంగా తలకొండపల్లిలో రూ.14 లక్షలతో నూతనంగా నిర్మించే 60 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్‌ట్యాంక్ నిర్మాణానికి బుధవారం ఎంపిపి లక్ష్మిదేవి రఘు రాములు, జడ్పీటీసీ నర్సింహులు భూమిపూజ చేశారు. పనులు నాణ్యతగా, త్వరితగతిన చేపట్టాలని వారు అధికారులకు సూచించారు. వైస్ ఎంపీపీ సువర్ణ, సర్పంచ్ నిర్మల, ఎంపిటిసిలు జంగయ్య, రవి, ఉపసర్పంచ్ యాదయ్య పాల్గొన్నారు.



వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు


ఆమనగల్లులో..


కడ్తాల్‌లో..


పులిగోనిపల్లి తండాలో..


భక్తులకు అన్నదానం

ఆమనగల్లు : ఆమనగల్లు పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో వినాయక నవరాత్రి ఉత్సవాలు కన్నులపండువగా కొనసాగుతున్నాయి. గ్రామాలలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మండపాలలో వైవిధ్య రూపాలలో కొలువైన గణనాధులను భక్తులు దర్శించుకొని పూజలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా శంకర్‌కొండ తాండలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కల్వకుర్తి ఎంఎల్‌ఎ చల్లా వంశీచంద్‌రెడ్డి పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు ఆయనకు సన్మానం చేశారు. ఆమనగల్లు, ఆకుతోటపల్లి, ముర్తుజాపల్లి, రాంనుంతల గ్రామాలలో వినాయక ఉత్సవాలలో వంశీచంద్‌రెడ్డి పాల్గొన్నారు. పులిగోనిపల్లి తాండ, శంకర్‌కొండ తాండలలో వినాయక పూజల్లో టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఆమనగల్లు పట్టణం లోని లైఫ్‌స్టైల్ వస్త్ర దుకాణం ఎదుట ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎస్.ఐలు రామలింగారెడ్డి, సురేష్‌యాదవ్, జేఏసి మండల నాయకులు పాపిశెట్టి రాము, ఎంపిటిసిలు పత్యానా యక్, ఝాన్సీశేఖర్‌లు పాల్గొన్నారు. ఆయా కార్యక్రమా లలో నాయకులు కృష్ణానాయక్, రాములు, సురేష్ యాదవ్, రవీందర్, రామలింగం, కృష్ణ, సతీష్‌గౌడ్, ఎంగలి శ్రీధర్, సందీప్, తరుణ్, రామకృష్ణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్ : మండల కేంద్రంతో పాటు గ్రామాలలో గణనాధుడు ఘనంగా పూజలందుకుంటున్నాడు. బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలోని రేవంత్‌మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద టిడిపి రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి జలేందర్‌రెడ్డి, ఎస్.ఐ శ్రీకాంత్‌గౌడ్, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా నాయకుడు రాజేందర్‌గౌడ్, రాజేశ్, రవి, లక్ష్మణ్, వెంకటేష్, భానుకిరణ్, అరుణ్, కృష్ణలు, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధున్ని కాంగ్రెస్ నాయకులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్, లక్ష్మయ్య, లక్ష్మినర్సింహ్మారెడ్డి, రాహుల్, యాదగిరి, శివశంకర్, మహేష్‌లు దర్శించుకొని పూజలు నిర్వహించారు. మైసిగండిలో జరిగిన వేడుకల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు.

రహదారి పైనే మార్కెట్.!

కడ్తాల్ : కడ్తాలలో కూరగాయల మార్కెట్, పండ్ల విక్రయానికి నిర్ధిష్ట స్థలం లేక చిరు వ్యాపారులు రోడ్డుపైనే విక్రయాలు సాగిస్తున్నారు. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రతి గురువారం జరిగే వారాంతపు సంతకు చుట్టు పక్కల గ్రామా ల నుంచి కూడా అధిక సంఖ్యలో ప్రజలు వస్తుంటారు. అంగడి బజార్‌లో రోడ్డుకిరువైపులా కూరగాయల, నిత్యావసర సరుకులువిక్రయిస్తుంటారు. సంతకు వచ్చిన కొనుగోలు దారులతో అంగడి బజార్ కిక్కిరిసి ఉంటుంది. అక్కడి నుంచి మండల కేంద్రంలోని కాలనీలకు వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారిపై కెనరాబ్యాంక్ నుంచి బాలికల ఉన్నత పాఠశాల వరకు చిరు వ్యాపారులు పండ్ల విక్రయంతో పాటు టీ,టిపిన్ సెంటర్లు రోడ్డుపైనే కొనసాగిస్తున్నారు. తైబజార్ రూపంలో పంచాయితీకి సాలీన లక్షల రుపాయల అదాయం వస్తున్న సంతకు, ఆయా మార్కెట్లకు నిర్దిష్ట స్థలాలు, వసతులు కల్పించకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా సంత, పండ్ల, కూరగాయల విక్రయాలకు నిర్దిష్ట స్థలాలు చూపాలని స్థానికులు కోరుతున్నారు.


రోడ్డుపైనే విక్రయిస్తున్న పండ్ల వ్యాపారులు

సీలింగ్ భూములు కొన్నవారు తిరిగి ఇవ్వాలి

● తహసీల్దార్ రవికుమార్



కడ్తాల్: మండలంలోని గ్రామాలలో ప్రభుత్వ సీలింగ్ భూములు కొన్నవారు వెంటనే ఆ భూములను తిరిగి ప్రభుత్వానికి స్వాధీనపర్చాలని, లేని పక్షంలో కఠినచర్యలు తప్పవని తహసీల్ధార్ రవికుమార్ అన్నారు. కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలో ఇటీవల నిర్వహించిన భూసర్వేలో 300 ఎకరాల ప్రభుత్వ భూమిని రైతుల వద్ద రియాల్టర్లు కొన్నట్లు గుర్తించామన్నారు. రైతులకు ఇచ్చిన లావణి భూమిని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు పట్టాభూమి అని హైదరాబాద్‌కు చెందిన వ్యాపారులకు మధ్య దళా రులు విక్రయించినట్లు తమదృష్టికి వచ్చిందని, సీలింగ్ భూములు కొన్నవారు స్వచ్చందం గా వచ్చి భూమిని ప్రభుత్వానికి అప్పగించక పోతే పీడియాక్ట్ ప్రకారం చీటింగ్ కేసులు నమోదు చేస్తామన్నారు. మండలంలో ఎవరైనా భూములు కొనేటప్పుడు రికార్డులు చూసుకొని కొనుగోలు చేయాలన్నారు.

యువజన కాంగ్రెస్ కార్యవర్గం

మాడ్గుల: మండలంలోని ఆర్కపల్లి గ్రామంలో యువజన కాంగ్రెస్ నూతన కమిటీని బుధవారం కల్వకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొప్పుల శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అధ్యక్షుడిగా ఏర్పుల నరేష్, ఉపాధ్య క్షుడిగా శ్రీనివాస్‌గౌడ్ లను ఎన్నుకున్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు తిరుపతిరెడ్డి, నాగేష్, ఈశ్వర్‌గౌడ్, జంగయ్య పాల్గొన్నారు.

పనితీరును బట్టే ప్రజల్లో కీర్తి


అహ్మద్ దంపతులను సన్మానిస్తున్న అజీమ్, వైద్యులు, సిబ్బంది

ఆమనగల్లు : పనితీరును బట్టే ప్రభుత్వ ఉద్యోగులకు ప్రజల్లో కీర్తి లభిస్తుందని డిప్యూటి డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ అజీమ్ అన్నారు. పదవికాలంలో వృత్తిధర్మాన్ని అంకితభావం, నీతి, నిజాయితీతో నిర్వర్తించే ఉద్యోగులు, సిబ్బంది పదవి విరమణ అనంతరం కూడ ప్రజల్లో కీర్తించబడతారని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులుగా పనిచేస్తూ బుధవారం పదవి విరమణ పొందిన డాక్టర్ జునైద్ అహ్మద్‌కు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో పదవి విరమణ సన్మాన సభ నిర్వహించారు. కార్యక్రమానికి డిప్యూటి డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ అజీమ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బందితో కలిసి అజీమ్ ఈ సందర్భంగా జునైద్ అహ్మద్ దంపతులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. డాక్టర్లు కవిత, అనుపమ, జయశ్రీ, రాములు, జంప్లానాయక్, సిబ్బంది శ్రీను, వెంకటేష్, రాకేష్‌సింగ్, సావిత్రి, జ్ఞానేశ్వర్, భావనాఋషి, వెంకటస్వామి, శేఖర్, స్థానిక నాయకులు పాపిశెట్టి రాము, మెకానిక్ బాబ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పిస్తాం : కృష్ణారావు


వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

ఆమనగల్లు : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల సంఖ్య పెంపుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవతీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ అధనపు సంచాలకులు కృష్ణారావు కోరారు. పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పన, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలోని కస్తుర్బాగాంధీ గిరిజన బాలికల విద్యాలయాన్ని, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను బుధవారం కృష్ణారావు ఆకస్మికంగా సందర్శించారు. ఆయా పాఠశాలల రికార్డులను , పరిసరాలను పరిశీలించారు. ఎంపిపి తల్లోజు లలిత వెంకటయ్య ఈ సందర్భంగా ఆమనగల్లు, కడ్తాల్, ముద్విన్, ఆకుతోటపల్లి ఉన్నత పాఠశాలల్లో అధనపు గధుల నిర్మాణం, ప్రహారిగోడల నిర్మాణం, మరుగుదొడ్లు, మూత్రశాలల ఏర్పాటు గురించి కృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు. ఆయనవెంట ఎంపిఓ రామేశ్వర్‌రెడ్డి, ఎంపిపి లలితవెంకటయ్య, సర్పంచ్ గుర్రం కరుణశ్రీకేశవులు, ఎంపిటిసిలు సుండూరు ఝాన్సీశేఖర్, పత్యానాయక్, ఉపాధ్యాయ సంఘం నాయకులు కసిరెడ్డి పురుషోత్తంరెడ్డి, పాపిరెడ్డి తదితరులు ఉన్నారు.

మండల సమావేశం రసాభాస


మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మిదేవి రఘురాములు

తలకొండపల్లి: ప్రభుత్వం నుండి మంజూరైన నిధులు సభ్యులకు తెలుపకుండానే, సభలో ఆమోదం లేకుండానే ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తే ఎలా అని మండల సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులకే పనులు, నిధులు కేటాయించడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. ఒకదశలో ఎంపిపి, సభ్యుల మధ్య వాగ్వీవాదంతో సభలో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. తలకొండపల్లి మండల సర్వసభ్య సమావేశం బుధవారం మండల పరిషత్ సమావేశమందిరంలో ఎంపిపి లక్ష్మిదేవిరఘు రాములు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జడ్‌పిటిసి నర్సింహ్మా, వైస్ ఎంపిపి సువర్ణ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం ప్రారంభం కాగానే శాఖలవారీగా సమీక్షించారు. ఈజిఎస్ పనుల నిర్వాహణ, ప్రభుత్వం నుండి మంజూరైన నిధులు సభ్యులకు తెలుపకుండ ఖర్చుచేయడంపై కాంగ్రెస్ పక్ష సభ్యులు భగవాన్‌రెడ్డి, రాములు, వెంకటయ్యలు ధ్వజమెత్తారు. ఎంపిపి లక్ష్మిదేవి, జడ్‌పిటిసి నర్సింహ్మలు మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. ఎంపిడిఓ శ్రీనివాసాచార్య, తహసీల్ధార్ ఆర్.పి జ్యోతి, ఏఈ రవీందర్, ఏఓ రాజు, ఏపిఓ నర్సయ్యగౌడ్, ఏపిఎమ్ శ్రీదేవి పాల్గొన్నారు.

పెన్షన్ బిక్ష కాదు.. ఉద్యోగుల హక్కు



ఆమనగల్లు : పెన్షన్ బిక్ష కాదు ఉద్యోగుల హక్కు అని యూటిఎఫ్ మండల అధ్యక్షుడు మల్లయ్య అన్నారు. ద్రిదోహ దినం కార్యక్రమానికి సంబంధించి రూపొందించిన ప్రచార కరపత్రాలు, వాల్‌పోస్టర్లను బుధవారం పట్టణంలో ఎంఇఓ రామేశ్వర్‌రెడ్డితో కలిసి మల్లయ్య ఆవిష్కరించారు. యూటీఎఫ్ నాయకులు వెంకటేశ్వర్లు, పాండునాయక్, అంజ్య, లక్ష్మినారాయణ, రవికుమార్, శివలింగం, రవీందర్‌నాయక్, శ్రీను పాల్గొన్నారు.

రైతులకు స్ప్రేయర్ల పంపిణీ



వ్యవసాయశాఖ కార్యాలయంలో బుధవారం రైతులకు సబ్సిడీపై మంజూరైన పవర్ స్ప్రేయర్లను ఎంపిపి లక్ష్మిదే వి, జడ్‌పిటిసి నర్సింహులు పంపిణి చేశారు. వైస్ ఎంపిపి సువర్ణ, ఏఓ రాజు, ఎంపిటిసిలు జంగయ్య, రవి, సర్పంచ్ నిర్మల, ఉప సర్పంచ్ యాదయ్య పాల్గొన్నారు. **(తలకొండపల్లి)**

'సీపీఎస్ రద్దు ఉద్యమానికి మద్దతు కొనసాగిస్తాం'

యాచారం: సీపీఎస్ రద్దు కోసం చేస్తున్న ఉద్యమానికి తమ మద్దతు ఉంటుందని రంగా రెడ్డి జిల్లా టీఎస్‌పీఆర్టీయూ అధ్యక్షుడు బి.జగన్‌మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం ఆక్టోబర్ 2004 నుంచి అమలవుతుందని ఆయన చెప్పారు. పాత పెన్షన్ విధానం అమలు కోసం వచ్చే నెల 1న సామూహిక సెలవుకు మద్దతు ఉంటుందని ఆయన చెప్పారు. ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు గ్రాట్యూటీ, ఫ్యామిలీ పెన్షన్, ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు.

కరుణించని వరుణుడు

- ఆశించిన మేర కురవని వర్షాలు
- నాలుగేళ్లుగా నిండని చెరువులు
- తగ్గుతున్న భూగర్భజలం
- ఆందోళన చెందుతున్న అన్నదాతలు



నీరు లేక వెలవెల బోతున్న లక్ష్మణ్ చెరువు

యాచారం: ఈ ఏడాది ఆశించిన మేర వర్షాలు కురవకపోవడంతో యాచారం మండలంలోని చెరువులు, కుంటలు చుక్కనీరు లేక వెలవెల బోతున్నాయి. భూగర్భజలం తగి తాగు నీటి ఎద్దడి రాను రాను ఉధృతమవుతోంది. యాచారం మండలాన్ని కరువు ఈ ఏడాది కూడా పట్టి పీడిస్తుండడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని 20 పంచాయతీలు, 22 అనుబంధ గ్రామాలలో మొత్తం 120 వరకు చెరువులు, కుంటలున్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకూ ఏ ఒక్క చెరువులోకి చుక్క నీరు చేరలేదు. తరచూ చెదురుముదురు వానలు కురవడంతో రైతులు జొన్న, కంది, మొక్కజొన్న, పత్తి, వరి తదితర పంటలు సాగు చేశారు. బోరుబావుల కింద వరి సాగు చేస్తున్నా అవి చేతికందే పరిస్థితి లేదని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో చెరువులు, కుంటలు నిండకపోతే భూగర్భజలం తగ్గిపోయి బోర్లు ఎండిపోతాయని పలువురు రైతులు, ప్రజాప్రతినిధులు గగ్గోలు చెందుతున్నారు. మండలంలో వరుసగా 4 ఏళ్లుగా చెరువులు, కుంటలలో చుక్క నీరు చేరలేదు. ఈసారి కూడా నిండకపోతే బతుకు సాగేదెట్ల అని రైతులు కుమిలిపోతున్నారు. గతేడాది మిషన్ కాకతీయ కింద పూడిక తీసిన చెరువుల్లో ముళ్లకంప చెట్లు మొలిచాయి. ఆయకట్టుపై ఆధారపడిన రైతులు నేడు కూలీలుగా బతుకులీడుస్తున్నారు. మండలంలో ఇప్పటి వరకు 6032 హెక్టార్లలో వివిధ రకాల పంటలు సాగు చేశారు. మొక్కజొన్న 1374 హెక్టార్లు, పత్తి 1462 హెక్టార్లు, వరి 386 హెక్టార్లు, జొన్న 380హెక్టార్లు, కంది 455 హెక్టార్లు, సాగు చేశారు. ఇంకా చాలా చోట్ల వరి నాట్లు సాగుతున్నాయి. చెరువులు కుంటలు నిండకపోతే వేసిన పంటలన్నీ ఎండిపోవడం ఖాయమని రైతులు ఆందోళన చెందుతున్నారు.

అప్పుల కుప్ప మిగలనుంది



చెరువులు, కుంటలు నిండకపోతే పంటలెండిపోతాయి. దాంతో రైతులకు అప్పుల కుప్ప మిగలక తప్పదు. వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టిన అన్నదాతల పరిస్థితి దుర్భరంగా మారింది. ప్రభుత్వాలు ఆదుకోవాలి.

-కలకొండ శ్రీశైలం, రైతు మేడిపల్లి

రైతులను ఆదుకోండి



ఈ ఏడాది కూడా ఆశించిన మేర వానలు కురిసే పరిస్థితి కనిపించడం లేదు. చాలా చోట్ల మెట్టపంటలు ఎండిపోతున్నాయి. ఉన్న పంటలెండిపోతే రైతులు వీధిన పడక తప్పదు. పంటల భీమా పథకం వర్తింప చేసి ఆదుకోవాలి.

-మస్కు నర్సింహ, మాజీ ఎమ్మెల్యే

కృత్రిమ వర్షాలు కురిపించాలి



చెరువులు, కుంటలు నిండకపోతే భూగర్భజలం తగ్గి వరి, కూరగాయ పంటలు పండడం గగనమే. ఎండాకాలంలో తాగు నీరు దొరకని పరిస్థితి రానుంది. కృత్రిమ వర్షాలు కురిపించడం కోసం పాలకులు చర్యలు తీసుకోవాలి.

-మల్లేష్, మండల కిసాన్‌సెల్ ఛైర్మెన్

'నేడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో అఖిలపక్ష నాయకుల సమావేశం'

యాచారం: యాచారం మండలంలోని మేడిపల్లి, నక్కర్త, నానక్‌నగర్, తాడిపర్తి, కుర్మిద్ద గ్రామాల రైతుల సమస్యలపై చర్చించడానికి ఈరోజు ఉదయం 12 గంటలకు ఇబ్రహీంపట్నంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం జరుగుతుందని జెడ్పీటీసీ రమేష్‌గౌడ్ చెప్పారు. సమావేశంలో ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, టీఎస్‌ఐఐసీ అధికారులు పాల్గొంటారన్నారు.

నందివనపర్తిలో ఉచిత అక్షరాభ్యాసం

యాచారం: యాచారం మండలం నందివనపర్తిలోని శ్రీజ్ఞాన సరస్వతీ ఆలయంలో నేడు విద్యార్థులకు ఉచిత అక్షరాభ్యాసం, సరస్వతీ హోమం జరుపుతున్నట్లు చేయనున్నట్లు జ్ఞాన సరస్వతీ సేవాసమితి ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 9గంటలకు సరస్వతీహోమం, 10:30గంటలకు అక్షరాభ్యాసం ఉంటుందన్నారు.

'సీఎం సహాయనిధి పథకం పేదలకు వరం'

ఆదిభట్ల: ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిరుపేదల పాలిట వరం లాంటిదని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని శేరిగూడ గ్రామానికి చెందిన రామక్రిష్ణ అనారోగ్యంతో ఆస్పత్రి పాలవగా ఆయనకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 48 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే బుధవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పరిధిలోకి రాని అనేక వైద్య సేవలకు గాను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చేయూత నివ్వడం జరుగుతుందని అన్నారు. ప్రయివేటు ఆస్పత్రిలో వైద్యం పొందిన వారికి సైతం సహాయం అందించడం ద్వారా పేదలకు ఎంతో మేలు జురుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సత్తు వెంకట రమణారెడ్డి,సింగిల్ విండో డైరక్టర్ అల్వాల వెంకట్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు మొద్దు అంజిరెడ్డి, మోహన్ రెడ్డి, నర్సింహ్మారెడ్డి, మహీపాల్, మధూకర్‌రెడ్డి, శ్రీకాంత్, జెర్కోని రాజు, ఆబేద్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

'పేదలను ఆదుకునేందుకే పథకాలు'

యాచారం: నిరుపేదలను ఆదుకునేందుకే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయమందిస్తుందని యాచారం ఎంపీపీ రమావత్‌జ్యోతి, జెడ్పీటీసీ కె.రమేష్‌గౌడ్‌లు చెప్పారు. బుధవారం తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తక్కళ్లపల్లి సర్పంచ్ భవాని, ఎంపీటీసీ గడల మాధవి ఉన్నారు.

చేపట్టని కనీస జాగ్రత్తలు..

- ప్రమాదకరంగా డబుల్ విస్తరణ గోతులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



హెచ్చరిక బోర్డులు లేకుండా ప్రమాదకరంగా ఉన్న రోడ్డు, ధ్వంసమయిన రైతులకు చెందిన ఫెన్సింగ్ కడీలు

మంచాల: మంచాల-రంగాపూర్ డబుల్ రోడ్డు విస్తరణ పనుల్లో కనీస జాగ్రత్తలు పాటించడం లేదని స్థానికులు వాపోతున్నారు. రోడ్డు విస్తరణ కోసం చేసిన తవ్వకాలతో రహదారి వెంట కనీస హెచ్చరిక బోర్డులు పెట్టడం లేదు. దీంతో రాత్రి వేళల్లో ఈ రూట్లో వెళ్లాలంటే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. యంత్రాంగం తక్షణమే స్పందించి తవ్వకాల వెంట రహదారి పొడవునా సైన్‌స్టిక్కర్స్‌తో కూడిన సూచికబోర్డులు ఏర్పాటుచేయాలని విజ్ఞప్తిచేస్తున్నారు. అంతేగాక విస్తరణ పనుల్లో రోడ్లకు ఇరువైపులా ఉన్న వ్యవసాయ పొలాలకు చెందిన ఫెన్సింగ్ కడీలను ఇష్టారాజ్యంగా ధ్వంసం చేస్తున్నారని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా రహదారి విస్తరణ పనులు కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు.

'రైతలకు దన్నుగా సమన్వయ సమితుల ఏర్పాటు'

ఇబ్రహీంపట్నం: అన్నదాతకు అండగా నిలబడేందుకు రైతు సమన్వయ సమితిల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నుంచి గ్రామ స్థాయి రైతు కమిటీల ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుందని ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. రెవెన్యూ గ్రామాల వారీగా ఈ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. రోజుకు రెండు గ్రామాల చొప్పున 9 రోజులపాటు రైతులతో సమావేశాలు నిర్వహించే విధంగా వ్యవసాయ అధికారులతో ప్రణాళిక రూపొందించినట్లు ఆయన చెప్పారు. వచ్చే ఏడాది నుండి పంటల పెట్టుబడి పథకం, రెవెన్యూ రికార్డుల ఆధునీకరణ, వ్యవసాయ పొలాల సమగ్ర సర్వే, పలు ప్రభుత్వ రాయితీ పథకాలు అందజేయడంలో ఈ కమిటీలు రైతలు పక్షాల నిలబడే విదంగా కృషి చేయనున్నట్లు ఆయన చెప్పారు. సమావేశంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సత్తువెంకటరమణారెడ్డి ఉన్నారు.

'సస్యరక్షణ చర్యలు చేపట్టండి'

మంచాల: సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి చీడపీడల నుంచి పంటలను సంరక్షించుకోవాలని మండల వ్యవసాయాధికారిణి జ్యోతిశ్రీ చెప్పారు. మండల పరిధి లోయపల్లి సెక్టార్‌లో బుధవారం పర్యటించి పంటచేలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తిలో రసం పీల్చుపురుగు నివారణకు ఇమిడాగ్లోప్రిడ్ మందును పిచికారి చేయాలని సూచించారు. అలాగే వరిలో కాండంతొలుచు పురుగు నివారణకు కార్బాన్ హైడ్రోక్లోరైడ్ మందును పిచికారి చేయాంటూ రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు సరిత, లోయపల్లి సత్యం తండా గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీస్తున్న 'పల్లె ఆణిముత్యాలు'

ప్రధానోపాధ్యాయులు జి.విశ్వనాథ్‌గుప్తా

ఇబ్రహీంపట్నం: జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి యేటా నిర్వహిస్తున్న 'పల్లె ఆణిముత్యాలు' కార్యక్రమం విద్యార్థుల్లో దాగి ఉన్న నిగూడమైన నైపుణ్యాలను వెలికితీసే విధంగా ఉన్నాయని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.విశ్వనాథ్‌గుప్త అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాలతో పాటు ఇబ్రహీంపట్నం, పెద్దఅంబర్‌పేట్ నగర పంచాయతీల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 6, 7, 8 తరగతుల విద్యార్థులకు ఉపన్యాసం, వ్యాసరచన, యోగా, పాటలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఒక్కో విభాగం నుంచి 50 మంది చొప్పున ఎంపిక చేసిన విద్యార్థులకు సెలవు రోజుల్లో నిష్ణాతులైన సుశిక్షుతులతో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వనాథ్‌గుప్త మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందుతుందని చక్కగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సలహా చేశారు. కార్యక్రమంలో జ్ఞాన సరస్వతీ ఫౌండేషన్‌నుండి ముద్దం వెంకటేష్, యాలాల నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డును అందుకున్న విశ్వనాథ్‌గుప్తను ఫౌండేషన్ తరపున ఘనంగా సన్మాణించారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న విశ్వనాథ్ గుప్తా

జిల్లా ప్రజలను మభ్యపెడుతున్న సర్కార్

● డిండి నుంచి మహేశ్వరం, ఇబ్రహీంపట్నంలకు నీరు ఎలా ఇస్తారో స్పష్టం చేయాలి
● నల్గొండ, మల్లన్నసాగర్‌కు నీరు తరలించే కుట్ర
● మాజీ హోంమంత్రి పి. సబితాఇంద్రారెడ్డి


మాట్లాడుతున్న మాజీ హోంమంత్రి పి.సబితాఇంద్రారెడ్డి

మహేశ్వరం: డిండి ప్రాజెక్టు నుంచి మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలకు సాగునీరు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని మాజీ హోంమంత్రి పి.సబితాఇంద్రారెడ్డి అన్నారు. కృష్ణా నదిలో నీళ్లు లేనప్పుడు డిండికి నీరు ఎలా వస్తుందని మహేశ్వరం, ఇబ్రహీంపట్నంలకు ఏ విధంగా ఇస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం మహేశ్వరం మండల పరిధిలోని ఉప్పుగడ్డ తండాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పాలమూర్, రంగారెడ్డి ప్రాజెక్టు ప్రణాళికను ప్రజల ముందు పెట్టాలన్నారు. 40 వేల కోట్ల టెండర్లను పిలిచినా రంగారెడ్డి జిల్లాలో ఒక్క ఎకరానికైనా నీరు ఇస్తారా? ఇస్తే అదెలా సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జిల్లాకు వచ్చే నీరును మల్లన్నసాగర్ నింపుకోవడానికి నల్లగొండకు తరలించడానికి కుట్ర జరిగిందని ఆరోపించారు. డిండి నుంచి మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లోని ఏయే గ్రామాలకు సాగునీరు అందిస్తారు? ఎక్కడెక్కడా రిజర్వాయర్లు నిర్మిస్తారో ఏయే చెరువులు నింపుతారో ఇక్కడి ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత రంగారెడ్డి జిల్లా తీవ్రంగా నష్ట పోయిందని మాటల గారడితో ప్రజలను మభ్యపెడుతున్న కేసీఆర్ పాలనను ప్రజలు క్షమించే పరిస్థితి లేదన్నారు. ఇంటింటికి తాగునీరందిస్తామని చెప్పి 3 సంవత్సరాలు గడిచిపోతున్నా మహేశ్వరం నియోజకవర్గంలో ఓ ఒక్క గ్రామానికి కూడా కృష్ణానీరు అందించిన పాపాన పోలేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపర్చలేని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు మళ్లీ ఎన్నికలకు సిద్ధమై ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారన్న విషయాన్ని టీఆర్ఎస్ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ పి.స్నేహసురేష్, వైస్‌ఎంపీపీ మునగపాటి స్వప్ననవీన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎం. శివమూర్తి, పార్టీ నాయకులు ఎం.నవీన్, ఎస్. శ్రీశైలం, మంత్రి రాజేష్, పి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే
కఠిన చర్యలు : పీడీ ప్రశాంత్‌కుమార్

యాచారం: హరితహారం కార్యక్రమంతో పాటు నాణ్యమైన పనులు చేయించని పక్షంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని రంగారెడ్డి జిల్లా డ్వామా పీడీ ప్రశాంత్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం యాచారం మండల పరిషత్ కార్యాలయంలో హరితహారంపై ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షసమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు కింద మొక్కలు నాటడంలో, గుంతలు తవ్వడంలో పూర్తిగా విఫలమయ్యారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. పద్ధతి మార్చుకోని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంత దారుణంగా జిల్లాలో ఎక్కడ లేదని సిబ్బందిని మందలించారు. ప్రతి గ్రామంలో విధిగా 40వేల మొక్కలు నాటించాల్సిందేనన్నారు. ఏ ఒక్క గ్రామంలో 10 వేల మొక్కలు నాటలేకపోతే ఎలా అని మందలించారు. రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటే మీరెందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించగా ఏ ఒక్కరు కూడా సమాధానం చెప్పలేకపోయారు. సమావేశంలో ఏపీవో కె.నాగభూషణం, ఇంజినీరింగ్ కన్సల్టెంట్ శివశంకర్ రెడ్డి, ఇందిరా క్రాంతి పథం ఏపీఎం రాంరెడ్డి తదితరులున్నారు.

చేతికందని రుణం

● అన్నదాతకు బ్యాంకులు మొండిచేయి
● ఇప్పటికీ 53శాతమే రుణం
● వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్న రైతులు
● ఫసల్ బీమా చేసుకోని రైతులు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి): వ్యవసాయరంగానికి ఊతమిచ్చేందుకు భారీగా రైతులకు రుణాలు ఇస్తున్నామంటూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్భాటంగా ప్రచారం చేస్తున్నా ఆచరణలో మాత్రం జరగడం లేదు. నోట్ల రద్దు తరువాత రుణాలు ఇచ్చే విషయంలో బ్యాంకులు రైతులను నానా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఈ ఏడాది కనీస స్థాయిలో కూడా రైతులకు రుణాలు అందలేదు. ఖరీఫ్ సీజన్ చివరిదశకు చేరుకున్నా రైతులకు మాత్రం ఇంకా పంట రుణాలు అందలేదు. జిల్లాలో ఈ ఏడాది రైతులకు రూ. 684 కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో ఖరీఫ్‌లో రూ. 460 కోట్లు, రబీలో రూ. 224 కోట్ల రుణం ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించారు. అయితే ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడిచినా ఇంత వరకు రైతులకు కేవలం రూ. 245 కోట్ల రుణాలు మాత్రమే ఇచ్చారు. ఇందులో చాల వరకు రీషెడ్యూల్ చేసిన రుణాలే ఉన్నాయి. కొత్తగా రుణాలు ఇచ్చింది చాల తక్కువే. కొత్త రుణాలు, కౌలు రైతులకు రుణాలు కొన్ని మండలాల్లో అసలు ఇంత వరకు ఇవ్వలేదు. ఖరీఫ్ ముగుస్తున్నా ఇంత వరకు రుణాలు అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చిన్న, సన్నకారు రైతులు రుణాల కోసం బ్యాంకులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. బ్యాంకులు కూడా బడా రైతులకే రుణాలు అందచేస్తున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. గ్రామంలో పరపతి కలిగిన రైతులకు మాత్రమే రుణాలు ఇస్తున్నాయి. చిన్న రైతులు, కౌలు రైతులకు ఏదో ఒక సాకు చెప్పి రుణాలు ఇవ్వకుండా తిప్పి పంపుతున్నారు. రైతు రుణాలపై జిల్లా యంత్రాంగం అనేక సమావేశాలు నిర్వహించినా బ్యాంకుల్లో చలనం లేదు. కొన్ని బ్యాంకులు కనీసం 25శాతం కూడా రుణాలు ఇవ్వడం లేదు. అధికారుల ఆదేశాలను ఖాతరు చేయడం లేదు. ఈ విషయంపై కలెక్టర్ ఇప్పటికే బ్యాంకర్లతో పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. జిల్లాలో రైతులకు రుణాలు తక్కువగా ఇవ్వడంపై బ్యాంకర్లను మందలించారు. అయినా కూడా బ్యాంకులు దారికి రావడం లేదు. డిపాజిట్ల తగ్గడంతో రుణాలు ఇవ్వలేకపోతున్నామని బ్యాంకర్లు కొందరు అనధికారికంగా చెబుతున్నారు. నోట్ల రద్దు తరువాత కేంద్రం విధించిన ఆంక్షలు కూడా రుణాల విషయంలో ప్రతిబంధకాలుగా మారాయి. రుణాలు చెల్లించిన రైతులకు కూడా సకాలంలో రుణాలు ఇవ్వలేదు. బ్యాంకుల్లో నగదు నిల్వలేక ఒకే సారి కాకుండా విడతలా వారీగా రుణాలు అందచేశారు. దీని వల్ల రైతులు కూడా ఇబ్బందులు పడ్డారు. ఇదిలా ఉంటే రబీలో కూడా రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు సరిగా అందే అవకాశాలు కనిపించడం లేదు. రబీలో రూ.224 కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా ఇందులో సగం కూడా ఇస్తారో లేదోనన్న అనుమానాలు కలుగుతున్నాయి.

వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్న వైనం

ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురవడంతో రైతులంతా సంతోషపడుతున్నారు. జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్‌లో 20శాతం అధికంగా వర్షాలు కురిసాయి. కరువు ప్రాంతాల్లో కూడా ఈ సారి వర్షాలు బాగా కురిసాయి. యచారం, కొందుర్గు, ఇబ్రహీంపట్నం, మాడుగుల, శంషాబాద్ మండలాల్లో 40 నుంచి 50శాతం అధికంగా వర్షాలు కురిశాయి. దీంతో వ్యవసాయ విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. ఎన్నడూ లేని విధంగా పత్తి సాగు 70వేల హెక్టార్లుదాటింది. పంటలు సాగు పెరిగినా రైతులు మాత్రం ఆందోళనతో ఉన్నారు. దీనికి కారణం బ్యాంకుల నుంచి రుణాలు అందకపోవడమే. జీ ఎస్టీ కారణంగా ఎరువుల ధరలు పెరిగాయి. తమ పంటలను కాపాడుకునేందుకు చేతిలో డబ్బులేక చిన్న, సన్నకారు రైతులు ఆందోళన చెందుతున్నారు. బ్యాంకుల నుంచి రుణాలు రాకపోవడంతో గత్యంతరం లేక పంటలు వేసేందుకు, వేసిన పంటలు కాపాడుకునేందుకు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు.

దేశ వ్యాప్తంగా ఆందోళన తప్పదు

● 'సీపీఎస్'ను రద్దు చేయాలని కలెక్టరేట్ ఎదుట నిరసన
● జిల్లా జేఏసీ చైర్మన్ లక్ష్మణ్


కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఉద్యోగ సంఘ నేతలు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): సీపీఎస్‌పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకుంటే.. దేశ వ్యాప్తంగా ఆందోళన తప్పదని టీఎన్‌జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ హెచ్చరించారు కంట్రిబ్యూటరీ (సీపీఎస్) పెన్షన్ పథకం రద్దు చేసి పాత పెన్షన్ (ఓపీఎస్) పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. బుధవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఆందోళన చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరుపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2017న మార్చి డిల్లీలో నిరసన తెలిపటం జరిగిందని తెలిపారు. జంతర్ మంతర్ వద్ద పది రోజులు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు నిరసన తెలిపినా కేంద్రం పట్టించుకోలేదని తెలిపారు. ఇప్పటికే 5 వేల మంది ఉద్యోగులు చనిపోయారని, వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. ఎంతో మంది ఉపాధ్యాయ, ఉద్యోగులు పదవీ విరమణ పొందినట్లు తెలిపారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ సెప్టెంబర్ 1న జిల్లా కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అదే రోజున పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తున్నట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి జిల్లా కలెక్టరేట్ వద్ద సామూహిక ధర్నాలు చేపడుతున్నట్లు తెలిపారు. వచ్చేనెల ఒకటో తేదీనా నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉద్యోగ, ఉపాధ్యాయులంతా సెలవు పెట్టుకుని పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు విక్టర్, కార్యదర్శి పరమేశ్వర్‌రెడ్డి, నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నర్సింగ్, కార్యదర్శి శ్రీనివాస్, రెవెన్యూ సర్వీసెస్ జిల్లా అధ్యక్షుడు శుక్లకుమార్, ఇతర ఉద్యోగ సంఘాల నేతలు జ్యోతి, విజయకుమార్, శంకర్, రాజశేఖర్, ఉపాధ్యాయ సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు.

'మార్కెట్ ధర ప్రకారం పరిహారమివ్వాలి'


జేసీకి వినతి పత్రమిస్తున్న నాయకులు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): ఫార్మసిటీ భూసేకరణ పూర్తిగా రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారిందని ఫార్మసిటీ 'భూబాధితుల సంఘం' నాయకుడు కిషన్ నాయక్ ఆరోపించారు. బుధవారం ఆ సంఘం నాయకుల ఆధ్వర్యంలో రైతులు జేసీ సుందర్ అబ్నార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వాధికారులు పట్టాదారు రైతులను బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. బలవంతంగా భూములు తీసుకునే అధికారం ప్రభుత్వానికి లేదని చెప్పారు. ఫార్మాసిటీలో భూములు కోల్పోతున్న గ్రామాల్లో గ్రామానికి ఒక కిలోమీటరు దూరం నుంచి భూములు తీసుకుంటామని మొదట చెప్పిన ప్రభుత్వం ప్రస్తుతం గ్రామ సరిహద్దు నుంచే భూములను తీసుకుంటుందని ఆరోపించారు. బాధిత రైతులకు మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూ సేకరణతో నిరుద్యోగులు, కుల వృత్తుల వారు ఉపాధిని కోల్పోతున్నారని తెలిపారు. వ్యవసాయ కూలీలకు పని లేకుండా పోతుందని చెప్పారు. ఈ సందర్భంగా రైతులు నిరసన తెలిపారు. జేసీకి వినతి పత్రం సమర్పించిన వారిలో.. జిల్లా జేఏసీ చైర్మెన్ చెల్మారెడ్డి, జిల్లా నాయకులు రవి, భాష, యాదిరెడ్డి, గణేష్, అచ్చిరెడ్డి, దేవేలరెడ్డి, బుచ్చయ్య, సత్యయ్య, కొండల్‌రెడ్డి ఉన్నారు.

'మండల సమాఖ్య ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి'

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): మండల సమాఖ్య ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సెర్ప్‌బార్స్ ఎంప్లాయిస్ రోస్టర్ యూనియన్ అధ్యక్షుడు నర్సింహులు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహిళా సమాఖ్య ఉద్యోగులు నిర్వహిస్తున్న సమ్మె కొనసాగుతుంది. బుధవారం ఈ సమ్మెకు సెర్ప్‌బార్స్ ఎంప్లాయిస్ రోస్టర్ యూనియన్ ఎంఎంఎస్‌కు మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ, ఎంఎంఎస్ సిబ్బంది డిమాడ్లను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. 15 సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారని, ప్రభుత్వం స్పందించి మహిళా సమాఖ్య ఉద్యోగులకు కనీస వేతనాలు అంజేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో జిల్లా రోస్టర్ యూనియన్ కార్యదర్శి ఎం. నాగేష్, ఎంఎస్‌సీసీఎస్ యూనియన్ అధ్యక్షుడు ఎండీ ఖలీల్, మండల మహిళా సమాఖ్య సిబ్బంది యూనియన్ అధ్యక్షుడుసుమలత, కార్యదర్శి మల్లేష్, కోశాధికారి ప్రభావతి, ఉపాధ్యక్షుడు అనురాధ, సహాయ కార్యదర్శి బుగ్గరాములు పాల్గొన్నారు.


సమ్మెలో పాల్గొన్న మండల సమాఖ్య ఉద్యోగులు

ప్రభుత్వ భూమిని
పరిరక్షించాలని జేసీకి వినతి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): సరూర్‌నగర్ మండలం బహదూర్‌గూడ, సరూర్‌నగర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 49/13లో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు గోర శ్యామ్‌సుందర్‌గౌడ్ ఆరోపించారు. బుధవారం ఆయన జేసీ సుందర్ అబ్నార్‌కు వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ భూమిని రక్షించాలని ఆయన కోరారు.

నేడు ముచ్చింతల్‌కు మంత్రి లక్ష్మారెడ్డి రాక

శంషాబాద్‌రూరల్: నేడు మండల పరిధిలోని ముచ్చింతల్‌కు ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి రానున్నట్లు దివ్య సాకేతం ప్రతినిధులు బుధ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీరామనగరం దివ్య సాకేతంలో నూతనంగా నిర్మించిన జిమ్స్ ఆయుర్వేద ఆస్పత్రిని ఉదయం పది గంటలకు ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన జీయర్‌స్వామితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన నున్నట్లు చెప్పారు.

కష్టాల్లో ఉపాధి కూలీలు

- మూడు నెలలుగా అందని డబ్బు
- వ్యవసాయ కూలీలకే పరితం
- పనులపై ఆసక్తి చూపని కూలీలు

కందుకూరు : ఉపాధి కూలీలకు మూడు నెలలుగా చేసిన పనికి కూలీ డబ్బు మంజూరుకాక ఇబ్బందులు పడుతున్నారు. నాలుగు నెలల క్రితం భగభగ మండుతున్న ఎండలను కూడా లెక్క చేయకుండా ఉపాధికూలీ పని నిర్వహించిన కూలీలకు డబ్బు మంజూరు కాకపోవడంతో కూలీ పనికి రాకుండా మొండికేస్తున్నారు. మండల పరిధిలోని 23 గ్రామపంచాయతీలలో గల ప్రజలకు ఇప్పటివరకు 10,850 మందికి ప్రభుత్వం జాబ్‌కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ ప్రాంతంలోని రైతులు వ్యవసాయరంగంపై ఆధారపడటం వలన కూలీలు సైతం వారివారి పంట పొలాల్లో పనులు చేపట్టడానికి చొరవ చూపేవారు. కాని వర్షాభావ పరిస్థితుల భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోవడంతో వ్యవసాయ భూముల్లో పనులు దొరకక రైతు కూలీలతో పాటు రైతులు కూడా ఉపాధి కూలీ చేయడానికి ముందుకు వచ్చారు. జూన్ చివరి తేది వరకు మండలపరిధిలో 5,500 మంది కూలీలు ఉపాధి పనులు చేపట్టేవారు. ప్రభుత్వం చేసిన పనికి కూలీ డబ్బు మంజూరు చేయకపోవడంతో ప్రస్తుతం 500మంది కూలీలు పనిచేయడం లేదు. ఎన్‌ఆర్‌జీఎస్ నిబంధనల ప్రకారం కూలీలకు 15రోజులకు ఒక్కసారి కూలీ డబ్బు చెల్లిస్తే కూలీల సంఖ్య రెండింతలు పెరిగే అవకాశాలున్నాయి. ఇప్పటివరకు పనిచేసిన కూలీలకు మూడు నెలలుగా కూలీ డబ్బులు పెండింగ్ ఉండడం వలన కూలీలు మరిన్ని సమస్యలు ఎదుర్కొంటున్న పనులకు హాజరు కాకుండా కొంతమంది సొంత పనుల్లో నిమగ్నం కాగా మరికొందరు జీవనోపాధికి నరగరానికి వలసలు వెళ్తున్నారు. కూలీ చేస్తున్న సమయంలో కొంతసేపు సేద తీసుకోవాలనుకునే కూలీలకు అధికారులు టెంట్‌లను ఏర్పాటు చేయడం లేదని కొన్ని గ్రామాల కూలీలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉపాధి పనులు మండల పరిధిలో సత్ఫలితాలు ఇస్తున్నా, అధికారుల అలసత్వం కారణంగా కూలీల సంఖ్య నానాటికి తగ్గిపోతుంది.


కొత్తూరులో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు(ఫైల్)

కూలీలు హాజరుకాక హరితహారం లక్ష్యం నెరవేరడం లేదు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారం పనులు నామమాత్రంగా కొనసాగుతున్నాయి. జాతీయ ఉపాధి పనులకు కూలీలు హాజరుకాకపోవడంతో మొక్కలు నాటడంలో లక్ష్యం నెరవేరడం లేదు. ప్రభుత్వం ఈ పథకం ద్వారా మండలపరిధిలో 9లక్షల 20వేల మొక్కలను పెట్టాలనే లక్ష్యం ఇవ్వగా, అధికారులు 7లక్షల 53వేల మొక్కలను పెట్టడానికి ప్రణాళికలను తయారు చేశారు. ఇప్పటివరకు కేవలం రెండు లక్షల 55వేల మొక్కలను మాత్రమే నాటారు.

పెండింగ్‌లో ఉన్న కూలీ డబ్బును మంజూరు చేయాలి



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు మండల పరిధిలో మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న డబ్బును మంజూరు చేయాలి. ప్రభుత్వం చేసిన పనికి కూలీ డబ్బు ఇవ్వకపోతే కూలీలు ఎవరితో మొరపెట్టుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కలిసి చేపట్టిన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రెండు ప్రభుత్వాలు పొంతన లేకుండా నిర్వహిస్తుండటంతో కూలీలు సతమతమౌతున్నారు.

- డిల్లీ గణేష్, యువజన కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు

ఉన్నతాధికారులకు నివేదికలు పంపాం..



మండలపరిధిలో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీకు డబ్బు మంజూరుకు ఉన్నతాధికారులకు నివేదికలను పంపడం జరిగింది. నిధులు మంజూరైన వెంటనే కూలీల బ్యాంకు ఖాతాల్లో జమచేయడం జరుగుతుంది.

- ఎన్ను రవీందర్‌రెడ్డి, మండల ఏపీఎం

ఉచిత విద్యనందించినప్పుడే సమసమాజం ఏర్పడుతుంది

కందుకూరు : ప్రతిఒక్కరికీ ఉచిత విద్యనందించినప్పుడే సమసమాజం ఏర్పడుతుందని, దానికోసం ఉపాధ్యాయులందరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీఎస్‌టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.నర్సిరెడ్డి అన్నారు. బుధవారం కందుకూరు బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ముద్దన విజయలక్ష్మి పదవి విరమణ సందర్భంగా మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో పాల్గొని మాట్లాడారు. కొన్నిసంవత్సరాలుగా విజయలక్ష్మి ఉపాధ్యాయరంగంలో చేసిన సేవలు మరువురానివన్నారు. విద్యారంగ అభివృద్ధితోపాటు టీఎస్‌టీయూఎఫ్ సంఘానికి ఎనలేని సేవలు అందించినట్లు తెలిపారు. ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్‌రెడ్డి మాట్లాడిన అనంతరం విజయలక్ష్మిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ అశోక్‌గౌడ్, ఎంఈవో మద్దుల వేణుగోపాల్‌రెడ్డి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి గోవర్ధన్‌యాదవ్, ఎస్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు పి.ప్రవీణ్‌కుమార్, పరమేశ్వర్, ఎన్.దామోదర్, కల్లేష్, నర్సింహ, బి.అనిల్‌కుమార్, కె.రాంభూపాల్‌రెడ్డి, తిరుమలేష్. వై.శ్రీశైలం, కె.సురేందర్ పాల్గొన్నారు.



సభలో పాల్గొన్న ఎ.నర్సిరెడ్డి

'అత్యాచారానికి గురైన చిన్నారిని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం'

మహేశ్వరం : అత్యాచారానికి గురైన రెండేళ్ల చిన్నారిని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బి. దత్తునాయక్ అన్నారు. బుధవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ.. తుక్కుగూడలో చిన్నారిపై అత్యాచారం జరిగి 15 రోజులు కావొస్తున్నా నిందితునికి సహకరించిన శ్రీ ప్రేమ సినిమా థియేటర్ యజమానిని అరెస్టు చేయలేదన్నారు. అదేవిధంగా ప్రభుత్వం తరఫున చిన్నారిని ఆదుకోవడానికి సంబంధిత అధికారులతోపాటు సీడీపీవో షబానాబేగం కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి చిన్నారిని ఆదుకోకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నాలు చేయకతప్పదని ఆయన హెచ్చరించారు.

'రియల్ మోసాలకు పాల్పడేవారికి విమర్శించే హక్కులేదు'

మహేశ్వరం : ప్రజాసేవకు మారుపేరైన మాజీహోంమంత్రి పి.సబితాఇంద్రారెడ్డిని విమర్శించే హక్కు టీఆర్ఎస్ నాయకుడు కొత్త మనోహర్ రెడ్డికి లేదని ఎంపీపీ పి.స్నేహ, వైస్ ఎంపీపీ ఎం.స్వప్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎం.శివమూర్తిలు అన్నారు. బుధవారం మహేశ్వరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఇళ్లు నిర్మించి ఇస్తానని డబ్బులు వసూలు చేస్తున్న కొత్త మనోహర్‌రెడ్డిపై పేదలు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ప్రజలు ఎక్కడ ప్రశ్నిస్తారోనని గ్రామాల్లో తమ ట్రస్టు ద్వారా తాళిబొట్టు పేరుతో తిరుగుతున్నాడని విమర్శించారు. తన సొంతఊరిలో వార్డు మెంబర్‌గా గెలవలేని ఆయన సబితారెడ్డిని వలస వచ్చిందనడం ఆయన స్థాయికి తగదన్నారు. 2019 ఎన్నికల్లో పార్టీ టికెట్ వచ్చి పోటీ చేస్తే ఆయనకు డిపాజిట్ గల్లంతుకావడం ఖాయమన్నారు. ఇకనుంచి నియోజకవర్గంలో ఆయన ఆటలు సాగనివ్వమని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఎం.నవీన్, మంత్రి రాజేష్, ఎస్. శ్రీశైలం, రాజమోనిరాజు, శంకర్‌నాయక్, చంద్రయ్య, ఎ.కుమార్, బిక్షపతి, శశికాంత్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ స్నేహ


మహేశ్వరం ప్రగతి యువజనసంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న ఆ సంఘం నాయకులు ఎం.నవీన్, పి.సుదర్శన్‌యాదవ్, రాఘవేందర్ తదితరులు.
- మహేశ్వరం


ఉప్పుగడ్డ తండాలో నెలకొల్పిన వినాయకుడిని మాజీ హోంమంత్రి పి. సబితారెడ్డి మంగళవారం దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ స్నేహసురేష్, వైస్‌ఎంపీపీ మునగపాటిస్వప్ననవీన్, ఎం. శివమూర్తి, ఎం.నవీన్, మంత్రి రాజేష్, శ్రీశైలం, పి.సురేష్ పాల్గొన్నారు. - మహేశ్వరం


కొత్తగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాల వద్ద మాజీ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జంగారెడ్డి, కృష్ణానాయక్, సురేందర్ రెడ్డి, బాబురావు, సామ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.
- కందుకూరు


కందుకూరు గ్రామస్థులు సమిష్టిగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గ్రామస్తులు ప్రత్యేక పూజాకార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. - కందుకూరు

మృతుడి కుటుంబానికి పరామర్శ

కేశంపేట: మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు యాదయ్య(55) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతిచెందాడు. మృతుని కుటుంబాన్ని టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు నర్సింహ్మాయాదవ్, పల్లె ఆనంద్ కుమార్ పరామర్శించారు. బాధిత కుటుంబానికి ఆనంద్‌కుమార్ 4 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. టీడీపీ నాయకులకు అండగా ఉంటామని తెలిపారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న నాయకులు

ఇంటర్వ్యూ



గ్రామస్థుల సహకారంతో అభివృద్ధి

ఎ.సుజాత, సర్పంచ్, మల్లాపూర్

కొత్తూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా పథకాల కింద నిధులు మంజూరు చేస్తుండడంతో గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు ఏవిధంగా అందుతున్నాయి, మల్లాపూర్ గ్రామాభివృద్ధిపై సర్పంచ్ అంగోతు సుజాతతో ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ.

ప్ర: నాలుగు సంవత్సరాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టారు?

జ: లక్షాలాది రూపాయలతో సీసీ రోడ్లు, మురుగునీటి కాల్వల నిర్మాణం, సచ్ఛభారత్ వంటి కార్యక్రమాలు చేపట్టాం.

ప్ర: గ్రామాభివృద్ధిని ప్రజల సహకారం ఏవిధంగా ఉంది?

జ: ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సహకారంతో మురుగునీటి కాలువల నిర్మాణాలను పూర్తి చేశాం. మంచినీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. గ్రామాభివృద్ధికి గ్రామస్థులు సహకారం అందిస్తున్నాం.

ప్ర: గ్రామంలో విద్యుత్ సమస్య ఉందా?

జ: ఇటీవల మంత్రి, ఎమ్మెల్యేలు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11కేవీ సబ్‌స్టేషన్ ప్రారంభించారు. నాటి నుంచి మల్లాపూర్ గ్రామంతో పాటు పరిసర గ్రామాలకు లోవోల్టేజీ సమస్య తీరిపోయి నాణ్యమైన విద్యుత్ అందుతుంది.

పీఆర్‌టీయూ కమిటీకి సన్మానం

నందిగామ: ఇటీవల నూతనంగా ఎన్నుకోబడ్డ పీఆర్‌టీయూ మండల కమిటీని బుధవారం నందిగామ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రత్నయ్య ఆధ్వర్యంలో అధ్యక్షుడు పెద్దమాగు రాఘవేందర్, ప్రధాన కార్యదర్శి రాఘవర్ధన్‌రెడ్డిలను సన్మానించారు. కార్యక్రమంలో విద్యాధికారి కృష్ణయ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దినేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'అవగాహన సదస్సుకు తరలిరావాలి'

షాద్‌నగర్ అర్బన్: ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంపై అవగాహన సదస్సును గురువారం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర తెలిపారు. ఈ పథకంలో భాగంగా లబ్దిదారుల ఎంపిక, పథకం తీరుతెన్నుల గురించి వివరించనున్నట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో ఉదయం 11:30గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని వివరించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హాజరవుతున్నారని, మున్సిపాలిటీ పరిధిలోని ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

చెట్లను నరికితే.. చర్యలు తీసుకోండి

● ఆర్డీవోతో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



చెత్త రిక్షాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్: పర్యావరణానికి విఘాతం కలిగిస్తూ చెట్లను నరికే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆర్డీవో కృష్ణకు సూచించారు. బుధవారం ఎమ్మెల్యే ఆర్డీవోకు ఫోన్ చేసి, షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో అక్రమంగా చెట్లను నరికివేస్తున్న విషయాన్ని వివరించారు. కాలుష్యకారక పరిశ్రమల ఏర్పాటుతో ఒక వైపు పర్యావరణం దెబ్బతింటుంటే.. మరో వైపు కలప వ్యాపారులు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా పెద్ద వృక్షాలను నరికేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెట్టును నరకాల్సి వస్తే వాల్టా చట్టం ప్రకారం అనుమతులు తీసుకోవాలని, నియోజకవర్గంలో ఏ ఒక్కరూ కూడ నేటి వరకు అనుమతులు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. ప్రతి రోజు ట్రాక్టర్లు, లారీల్లో కలప రవాణా జరుగుతోందన్నారు. ప్రభుత్వం హరితహారాన్ని నిర్వహిస్తూ, పచ్చదనాన్ని పెంచుతుంటే.. మరోవైపు పెరిగిన వృక్షాలను విచ్చల విడిగా నరికివేస్తుంటే రెవెన్యూ, అటవీశాఖ సిబ్బంది ఏమి చేస్తున్నట్టని ప్రశ్నించారు. ఇప్పటికే పండ్లతోటలను ధ్వంసం చేస్తూ ప్లాట్లుగా మార్చిన వ్యవహారంపై విచారణ చేసి చర్య తీసుకోవాలని అంజయ్యయాదవ్ కోరారు.

మౌలిక వసతులు కల్పిస్తున్నాం..

కొందుర్గు: గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అయోధ్యపూర్ తండా, పుల్లప్పగూడ, చిన్న ఎల్కిచర్ల, శ్రీరంగాపూర్, సోమారంపహాడ్ గ్రామాల్లో మిషన్ భగీరథలో భాగంగా నిర్మాణం చేస్తున్న ఓహెచ్ఆర్ ట్యాంకులకు భూమిపూజ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో 50 చెత్త రిక్షాలను ఆయా గ్రామ పంచాయతీలకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గాయత్రి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీలు గోపాల్, చంద్రశేఖర్, సర్పంచ్‌లు కృష్ణయ్య, గోవర్ధన్‌గౌడ్, బాలమణి, యూసూఫ్, గోపాల్, శివకుమార్, నాయకులు రాజేష్‌పటేల్, శ్రీధర్‌రెడ్డి, మంగులాల్‌నాయక్, బంధులాల్, రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రత్యేక బస్సులు నడపాలి

డిపో మేనేజర్‌కు కాంగ్రెస్ నాయకుల వినతిపత్రం



డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నందిగామ: మండల పరిధిలోని అయ్యప్ప టెంపుల్ వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలని కోరుతూ బుధవారం కొత్తూరు, నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నర్సింహ్మ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు షాద్‌నగర్ డిపో మేనేజర్ సత్తయ్యకు వినతిపత్రం అందజేశారు. అయ్యప్ప టెంపుల్ వద్ద పారిశ్రామిక వాడ ఉండడంతో నివాసాల సముదాయం ఏర్పడిందని, నిత్యం కార్మికులు, విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. కానీ అక్కడ బస్సులు ఆపకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. స్పందించిన మేనేజర్ అక్కడ బస్సులు ఆపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో మేనేజర్ సత్తయ్యకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ విశ్వం, నాయకులు కట్టా వెంకటేష్‌గౌడ్, బాబర్‌ఖాన్, నవీన్‌గౌడ్, గణేష్‌గౌడ్, మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక బస్సులు నడపాలి..

కొత్తూరు: షాద్‌నగర్ డిపో నుంచి శంషాబాద్ వరకు విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక బస్సులు నడపాలని సీఐటీయూ మండల శాఖ అధ్యక్షుడు బీస సాయిబాబ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బుధవారం షాద్‌నగర్ డిపో మేనేజర్ సత్తయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. సాయంత్రం వేళల్లో రెండు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కోరడంతో డీఎం సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్, చందు, ఇమ్రాన్, జగదీష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

4 నుంచి రాష్ట్రస్థాయి బాలల నాటకోత్సవాలు

షాద్‌నగర్ రూరల్: తెలంగాణ రాష్ట్రం భాష సాంస్కృతిక శాఖ, సజ్జల సేవాసమితి సహకారంతో సంస్కార భారతి షాద్‌నగర్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4, 5, 6 తేదీల్లో రాష్ట్రస్థాయి బాలల నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం డైరెక్టర్ టీవీ రంగయ్య పేర్కొన్నారు. పట్టణంలోని ఈడెన్ ప్లాజా ఫంక్షన్‌హాల్‌లో ప్రతిరోజు సాయంత్రం నుంచి నాటకోత్సవాలు జరుగుతాయన్నారు.

'మధ్యాహ్న భోజనాన్ని స్థానికులతోనే కొనసాగించాలి'

కొందుర్గు: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని స్వచ్ఛందసేవా సంస్థలకు అప్పగించకుండా ప్రస్తుతం నిర్వహిస్తున్న స్థానికులతోనే కొనసాగించాలని కోరుతూ బుధవారం కొందుర్గు మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనంలో ఎంఈవో కిష్టారెడ్డికి మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు రాజు, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు సుభాష్, చోటే మియా, రాణెమ్మ, శివకళ తదితరులు పాల్గొన్నారు.

'పోకిరీల పనిపడతాం'



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ డొబేరా

కొందుర్గు: ఆడపిల్లలను వేధించే పోకిరీల పనిపడతామని షీటీమ్ ఎస్ఐ డొబేరా అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో షీటీమ్స్‌పై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆడపిల్లలను ఎవరైనా వేధిస్తే టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. పోకిరీలపై కేసులు నమోదు చేస్తామని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఎంఈవో కిష్టారెడ్డి, ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి

● తాపస్ జిల్లా అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జనార్థన్‌రెడ్డి

షాద్‌నగర్: ప్రభుత్వ ఉద్యోగులకు అమలుపరుస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలులోకి తేవాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.జనార్దన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. షాద్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనంలో బుధవారం నిర్వహించిన తాపస్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. 2004 సెప్టెంబర్ నుంచి నియమించబడుతున్న ఉద్యోగులకు అమలు చేస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పదవీ విరమణ గ్రాట్యుటీ, మరణానంతర గ్రాట్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు పెట్టి చేపట్టే ధర్మ దీక్షకు ఉద్యోగ, ఉపాధ్యాయులు తరలిరావాలని జనార్థన్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో నాయకులు కోట శశిధర్, కిరణ్‌కుమార్, రత్నారెడ్డి, రత్నశేఖర్ పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

షాద్‌నగర్ టౌన్: విద్యార్థుల ఆత్మహత్యలపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో బుధవారం ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శరత్‌కుమార్ మాట్లాడుతూ నారాయణ కళాశాలల్లో 15 రోజుల్లో ముగ్గురు విద్యార్థినులు ఆత్మహత్యలు చేసుకున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సాయి, ప్రవీణ్, రాము, విజయ్, సురేష్, మాణిక్యం పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకు టీఎస్‌పీఆర్‌టీయూ మద్దతు

షాద్‌నగర్ టౌన్: సీపీఎస్ రద్దు ఉద్యమంలో భాగంగా సెప్టెంబర్ 1న చేపట్టబోయే సామూహిక సెలవు కార్యక్రమానికి టీఎస్‌పీఆర్‌టీయూ సంపూర్ణ మద్దతునిస్తోందని టీఎస్‌పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఈ విధానం వల్ల ఉద్యోగి పదవీ విరమణ తరువాత, దురదృష్టవశాత్తు మరణిస్తే అన్యాయానికి గురవుతున్నారని వారు తెలిపారు. సామూహిక సెలవు కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయియాలని కోరారు.



శ్రీరామ్‌నగర్ కాలనీ వినాయక సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో తహసీల్దార్ శకుంతల, కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్, ఉపసర్పంచ్ శ్రీను, వీరమోని శ్రీనివాస్, రాజయ్యగౌడ్ పాల్గొన్నారు. - కొత్తూరు

ప్రమాదకరంగా విద్యుత్ లైన్లు

● ఇళ్లపైన వేలాడుతున్న తీగలు
● ఆందోళనలో ఇంటి యజమానులు



ఇళ్లపై నుంచి వెళ్తున్న 11కేవీ విద్యుత్ లైన్



ఇంటి మధ్యలో ఉన్న స్తంభం

షాద్‌నగర్ అర్బన్ : మండల పరిధిలోని బుచ్చిగూడ గ్రామంలో ఇళ్లపై ఉన్న 11కేవీ విద్యుత్ లైన్ ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు ఏవిధంగా ప్రమాదం సంభవిస్తుందోనని ఇంటి యజమానులు భయంగా కాలం వెల్లదీస్తున్నారు. గ్రామంలోని కారాటి బాబయ్య నుంచి హనుమాన్ దేవాలయం వరకు ఉన్న స్తంభాలన్నీ కొన్ని ఇంటి పరిసరాల్లో మరికొన్ని ఇళ్లమధ్యలో ఉంటడంతో ప్రమాదకరంగా మారాయని గ్రామస్థులు తెలిపారు. గతంలో బుచ్చిగూడ గ్రామ శివారులో వెలసిన సోలార్ పవర్‌ప్లాంటు నుంచి వెంకటేశ్వర హేచరీస్ వద్ద గల సబ్‌స్టేషన్ వరకు స్తంభాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇళ్లమధ్యలో స్తంభాల వద్ద గ్రామస్థులు అడ్డుకున్నట్లు వివరించారు. అప్పటి రూరల్ విద్యుత్ ఏఈ ఇళ్లమధ్యలోని స్తంభాలను తొలగించి పవర్‌ప్లాంటుకు వెళ్లే స్తంభాలకు వైర్లను అమర్చుతామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు స్తంభాలను పాతేందుకు ఒప్పుకున్నట్లు పేర్కొన్నారు. కాని దాదాపు రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా... నేటికి విద్యుత్ లైన్ మార్పిడి చేయలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఒకసారి విద్యుత్ వైర్లు తెగిపడి స్కూల్ పరిసరాల్లో పడ్డాయని, ఆరోజు స్కూల్ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పిందని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాల పైభాగం నుంచి కూడా విద్యుత్ లైన్ వెళ్తుందని స్కూల్లో పాతిన స్తంభం శిథిలావస్థకు చేరుకుందని తెలిపారు. ఇలా గ్రామంలోని వివిధ కాలనీలకు వెళ్లే రోడ్డు వెంబడి కూడా వైర్లు వేలాడుతున్నాయని, భారీ వర్షం, ఈదురుగాలులు వీచినప్పుడు పలు రకాల సమస్యలు వస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన ప్రమాదకరంగా ఉన్న లైన్లను తొలగించాలని గ్రామంలోని వైర్లను సరిచేయాలని కోరుతున్నారు.

ఇంటి మధ్యలోని స్తంభం తొలగించాలి



ఇంటి మధ్యలో స్తంభం తొలగించాలి. గాలులు వీచినప్పుడు భయంగా ఉంటుంది. చాలా రోజుల నుంచి అడుగుతున్నాం. ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. వైర్లను తొలగించి పెద్ద స్తంభాల పైకి మార్చాలి.

-కారాటి మాణమ్మ, బుచ్చిగూడ

ఇంటిపైకి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది



మా ఇంటి పైనుంచి వెళ్లే విద్యుత్ లైన్ సంవత్సరాలుగా అలాగే కొనసాగుతుంది. ఇంట్లో ఏదైనా కార్యక్రమం నిర్వహించినప్పుడు ఇబ్బందిగా ఉంది. మా పిల్లలు ఇంటి పైకి వెళ్లాలంటే భయపడుతున్నారు. ప్రమాదాలు జరగకముందే విద్యుత్ లైన్ తొలగించాలి.


- పోచయ్య, రైతు, బుచ్చిగూడ

పాఠశాలపై ఉన్న వైర్లను తొలగించాలి



స్కూల్ పైభాగాన ఉండే వైర్లు అత్యంత ప్రమాదకరంగా మారాయి. స్కూల్ వెనకాల స్తంభం, పైనుంచి వైర్లు, గేట్ ముందర నుంచి వైర్లు ఇలా పాఠశాల చుట్టు విద్యుత్ వైర్లే, అనవసరంగా చెట్లను నరకాల్సి వస్తుంది. గతంలో ఒకసారి వైర్లు తెగిపడ్డాయి. విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని వైర్లను తొలగించాలి.

- యాదయ్య, ప్రధానోపాధ్యాయుడు, బుచ్చిగూడ



● త్వరలో రానున్న మీటర్లు
● ముందు డబ్బు చెల్లిస్తేనే విద్యుత్
● మొండి బకాయిలకు చెక్ పెట్టేందుకు చర్యలు
● ఈ విధానం అమలుకు ప్రభుత్వం కసరత్తు
● సిబ్బందికి తప్పనున్న అవస్థలు
● పెరగనున్న ఆదాయం

కరెంట్.. ప్రీపెయిడ్

బషీరాబాద్ : విద్యుత్ సరఫరాకు ప్రీపెయిడ్ మీటర్ల విధానం అమలుచేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో గత ఏడాదిగా ప్రక్రియ అమలుకు ఆ శాఖ అధికారులు ప్రీపెయిడ్ మీటర్లపై అధ్యయనం జరిపి సాధ్య అసాధ్యలను పరిశీలించి ఓ కొలిక్కి తెచ్చినట్లు తెలుస్తోంది. ఈ విధానం అమలుతో త్వరలోనే ప్రస్తుతం ఉన్న మీటర్లన్నీ ప్రీపెయిడ్ మీటర్లుగా మారిపోనున్నాయి. ఈ విధానం అమల్లోకివస్తే సెల్ ఫోన్, టీవీ డిష్‌ల మాదిరిగా ముందే డబ్బు చెల్లించి ఎలా రీచార్జ్ చేసుకుంటామో ఆ విధంగా విద్యుత్‌ను కూడా వినియోగదారుడు అవసరం మేరకు డబ్బులు చెల్లించి రీచార్జి చేసుకోవాల్సి ఉంటుంది. అయితే ప్రీపెయిడ్ మీటర్లను ముందుగా ప్రభుత్వ కార్యాలయల్లో అమలుపర్చేందుకు విద్యుత్ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. ఈ ప్రీపెయిడ్ విధానాన్ని త్వరలో విద్యుత్ శాఖ అమలుపర్చే యోచనలో ఉన్నట్లు ఆ శాఖ అధికారి ఒకరు వెల్లడించారు.

ప్రీపెయిడ్ విధానం అమల్లోకి వస్తే..

ప్రీపెయిడ్ విధానం అమల్లోకివస్తే విద్యుత్ మొండిబకాయిలకు చెక్ పడనుంది. విద్యుత్ శాఖలో ప్రతియేటా విద్యుత్ బకాయిలు పేరుకుపోతున్నాయి. నెలనెల ఆ శాఖ సిబ్బంది బిల్లుల వసూళ్లకు తిరుగుతున్నా బకాయిలు రూ. కోట్లల్లోకి పెరుగుతూనే ఉన్నాయి. విద్యుత్ సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ, స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ, కరెంట్ సరఫరా నిలిపివేసి వసూళ్లను చేపడుతున్నా పరిస్థితిలో ఎలాంటి మార్పు కానరావడం లేదు. దీంతో విద్యుత్‌శాఖ అధికారులు వసూళ్ల లక్ష్యం పూర్తికాక నెలనెల అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా విద్యుత్ సరఫరా కూడా టార్గెట్‌కు మించి వినియోగంతోపాటు భారీగా దుర్వినియోగమవుతోంది. ఇలాంటివన్నీ అరికట్టడానికి విద్యుత్‌శాఖ ప్రీపెయిడ్ మీటర్ల ఏర్పాటుకు యోచిస్తుంది. ఈ విధానం అమలుతో మొండి బకాయిల వసూళ్ల లక్ష్యం నెరవేరడంతోపాటు నెలనెల బిల్లులు కూడా వందశాతం వస్తాయని అధికారులు భావిస్తున్నారు.

డబ్బులుంటేనే విద్యుత్ సరఫరా..

విద్యుత్ శాఖ అధికారులు ప్రస్తుతం ఉన్నా మీటర్ల స్థానంలో ప్రీపెయిడ్ మీటర్లను అమర్చనున్నారు. వినియోగదారుడు నెలవారీగా ఎంత విద్యుత్ అవసరమవుతుందో యూనిట్లకు తగ్గ డబ్బులు ముందుగా చెల్లించి రీచార్జి చేసుకోవాలి. దీంతో చెల్లించిన డబ్బుల ఆధారంగా యూనిట్ల మేరకు కరెంట్ అందుతుంది. ఆ తర్వాత విద్యుత్ సరఫరా ఆటోమెటిక్‌గా నిలిచిపోతుంది. వెంటనే మళ్లీ వినియోగదారుడు డబ్బులు చెల్లించి రీచార్జి చేసుకోవాల్సి ఉంటుంది. ఈ విధానం వల్ల విద్యుత్ నివారణతోపాటు వినియోగదారులు కూడా అనవసరంగా కరెంట్ వినియెగించకుండా పొదుపు విధానం అవలంభిస్తారని ఆ శాఖ అధికారులు ఆలోచిస్తున్నారు. ఏదేమైనా బిల్లుల వసూళ్లకు సిబ్బంది ఇళ్లచుట్టూ, విద్యుత్ కార్యాలయల చుట్టూ వినియోగదారులు తిరిగే ఇబ్బందులు తొలగిపోనున్నాయి.

గులాబీ కోటలో కలకలం

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్)

తెలంగాణ ఉద్యమంలో ఎంతో కష్టపడ్డా ఏ పదవి దక్కలేదని ఆవేదనతో తాండూరు పట్టణ మాజీ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం టీఆర్ఎస్ వర్గాల్లో కలకలం రేపింది. తాండూరులో జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో చోటుచేసుకున్న ఈ ఉదంతం గులాబీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది. మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలో ఈ సంఘటన చోటుచేసుకోవడం గమనార్హం. తెలంగాణ సాధన ఉద్యమంలో పాల్గొన్న ఎంతో మంది టీఆర్ఎస్ నాయకులు రాష్ట్రంలో టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే తమకు ఏదైనా గుర్తింపు తప్పనిసరిగా లభిస్తుందని ఎంతో ఆశపడ్డారు. అయితే నామినేటెడ్ పదవుల పందేరంలో ఉద్యమకారులకు ఆశించిన స్థానంలో న్యాయం జరగకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచిపోయినా ఇంకా పదవులు దక్కకపోవడంతో ఆశావహుల్లో నిర్వేదం వ్యక్తమవుతోంది. ఏదైనా నామినేటెడ్ పదవి రాకపోతుందా అంటూ ఇంతకాలం గంపెడాశతో ఉన్న ఉద్యమకారులు, పార్టీ నాయకులు క్రమంగా తమ ఆశలు వదులుకుంటున్నారు. వికారాబాద్, తాండూరు, పరిగి ప్రాంతాల్లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పోలీసుల లాఠీ దెబ్బలు తిని.., కేసుల పాలై... జైలు ఊచలు లెక్కపెట్టిన ఉద్యమ నాయకులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలనే డిమాండ్ సీఎం వరకు వెళ్లేలా చేశారు. నామినేటెడ్ పదవుల భర్తీలో ఉద్యమ నాయకులకు అవకాశం కల్పించాలని పలుమార్లు సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, ఎంపీ కవిత, మంత్రి మహేందర్‌రెడ్డి దృష్టికి కూడా తీసుకు వచ్చిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పోరాటం చేసిన పార్టీ నేతలు పలువురు నామినేటెడ్ పదవుల కోసం గంపెడాశతో ఎదురు చూస్తున్నారు.. ఈ పదవుల భర్తీ విషయంలో టీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, మహేందర్‌రెడ్డిలపైనే జిల్లా నేతలు ఆశలు పెట్టుకున్నారు. రాష్ట్రం ఆవిర్భవించి మూడేళ్లు దాటినా ఇంకా నామినేటెడ్ పదవుల పందేరం పూర్తి కాలేదు. పదవులు భర్తీ చేసే సమయంలో ఉద్యమకారులకు తప్పకుండా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ... ఆచరణలో మాత్రం అమలుకాక పోవడం పార్టీ వర్గాలను ఆవేదనకు గురిచేస్తోంది. స్వరాష్ట్రంలో నామినేటెడ్ పదవుల్లో కొనసాగాన్న ఆకాంక్షను సాకారం చేసుకునేందుకు ఆశావాహులు తమ ప్రయత్నాలు తీవ్రంగా చేసినా ఫలితం లేకపోవడంతో క్రమంగా పదవులపై తమ ఆశలు వదిలేసుకుంటున్నారు.



నామినేటెడ్ పదవులు దక్కక నిర్వేదం

ఆవిర్భావం నుంచి కష్టపడి ఉద్యమంలో పాల్గొన్న నేతలకు నామినేటెడ్ పదవుల్లో ఆశించిన స్థాయిలో ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. నామినేటెడ్ పదవుల్లో ఉద్యమ జెండాలను మోసిన వారికి ప్రాధాన్యత ఇవ్వలేదనే ఆవేదన పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండళ్ల పూర్తి స్థాయిలో నియామకం పూర్తి చేసిన పాలకులు జిల్లాలో కొన్ని దేవాలయాల పాలకమండళ్ల నియామకం చేపట్టారు. జిల్లా గ్రంథాలయ సంస్థ పాలక మండలిని ప్రకటించి నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఇందుకు సంబంధించిన నియామక ఉత్తర్వులు జారీ చేయలేదు. నియామకమైన గ్రంథాలయ సంస్థ పాలక మండలి సభ్యులు ప్రభుత్వం నుంచి అందాల్సిన ఉత్తర్వుల కోసం ఎదురు చూస్తున్నారు. భర్తీ కాకుండా మిగిలిన నామినేటెడ్ పదవులపైన ఎటూ తేల్చకపోవడం పట్ల కూడా పార్టీ వర్గాల్లో ఆవేదన వ్యక్తమవుతోంది. ఉద్యమంలో పోలీసు లాఠీ దెబ్బలు తిని కేసులతో జైళ్లకు వెళ్లిన వారికి నామినేటెడ్ పదవులు వరించకపోవడం పార్టీ కార్యకర్తల్లో చర్చనీయాంశంగా మారింది. నామినేటెడ్ పదవుల పందేరంలో పార్టీకి చెందిన ఉద్యమ నాయకులకు ఇప్పటికైనా న్యాయం జరగకపోతే మాత్రం ఆ అసంతృప్తి పార్టీపైన తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. బుధవారం తాండూరులో చోటుచేసుకున్న అయూబ్‌ఖాన్ ఉదంతమే ఇందుకు తాజా ఉదాహరణ.



టైర్లు కాల్చి నిరసన వ్యక్తం చేస్తున్న ఆందోళనకారులు

అయ్యూబ్‌ఖాన్ ఆత్మహత్యాయత్నానికి నిరసనగా రాస్తారోకో

ధారూరు : తాండూరు పట్టణ టీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు అయ్యూబ్‌ఖాన్ బుధవారం సాయంత్రం మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంపై నిరసన వ్యక్తంచేస్తూ బుధవారం రాత్రి ధారూరు మండల కేంద్రంలో రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ధారూరు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు, మాజీ మంత్రి ఏ.చంద్రశేఖర్ అనుచరుడు ఎస్‌కే ఆశమ్ ఆధ్వర్యంలో కొంతమంది తాండూర్-వికారాబాద్ రోడ్డుపై అంబేద్కర్ చౌరస్తా వద్ద టైర్లను కాల్చి రాస్తారోకో నిర్వహించారు. ఎస్‌కే ఆశమ్‌తోపాటు మరికొంతమంది ఆయన మద్దతుదారులు కేసీఆర్ డౌన్ డౌన్ టీఆర్ఎస్ పార్టీ డౌన్ డౌన్ అంటూ నినాదాలుచేస్తూ రోడ్డుపై వాహనాలను నిలిపివేసారు. టీఆర్ఎస్ పార్టీలో 2004లో అయ్యూబ్‌ఖాన్‌తో కలిసి పనిచేసామని టీఆర్ఎస్ పార్టీలో పనిచేసిన నాయకులకు ముఖ్యమంత్రి కేసీఆర్ పదవులు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని ఎస్‌కే ఆశమ్ ఆరోపించారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతం

- రేపటి నుంచి పోషకాహార వారోత్సవాలు
- ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి
- పౌష్టికాహార లోపంతో ఏటా వేలాది మంది చిన్నారుల మృత్యువాత

దేశంలో పోషకాహార లోపంతో ఏటా 50 శాతం మంది పిల్లలు, రక్త హీనతతో 85 వేల మంది గర్భిణులు, బాలింతలు మృతి చెందుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అయోడిన్ లోపంతో 90 శాతం మంది శిశువులు జన్మిస్తున్నారు. ఈ సమస్యలన్నింటికీ ప్రధాన కారణం పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోకపోవడమే. పౌష్టికాహారం తీసుకోవాల్సిన ఆవశ్యకతను ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సెప్టెంబరు 1నుంచి 7 వరకు పోషకాహార వారోత్సవాలను నిర్వహిస్తోంది. పౌష్టికాహారం విలువలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం. - వికారాబాద్ (ఫీచర్స్)

లోపాన్ని గుర్తించడం..

సాధారణంగా ఎత్తు, బరువే పిల్లల ఆరోగ్య సూచికగా చెప్పవచ్చు. ఎందుకంటే ఎత్తు, బరువుల ఆధారంగా పిల్లలు ఆరోగ్యంగా ఉన్నారా, లేదా సులభంగా తెలుసుకోవచ్చు. 4 నుంచి ఆరేళ్ల లోపు వయసు గల ఆరోగ్యవంతమైన పిల్లలు 20కిలోల బరువుండాలి. ఆరేళ్ల బాలిక 118 సెం.మీ, బాలుడు 119 సెం.మీ పొడవును కలిగి ఉండాలి.

ఇలా చేయడం ఆరోగ్యకరం

పిల్లలకు మాంసకృత్తుల కోసం మాంసానికి బదులుగా కాయగూరలు ఎక్కువగా తినిపించడం మంచిది. స్థానికంగా దొరికే అన్ని రకాల ఆకుకూరలు, కాయగూరలు, సీజనల్ పండ్లను తప్పనిసరిగా తినాలి. సులభంగా జీర్ణమయ్యే పధార్థాలను తినడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.

బాల్యదశలో పౌష్టికాహారం తప్పనిసరి

ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యదశ అత్యంత కీలకమైనది. ముఖ్యంగా మానవ మెదడు ఐదేళ్ల వయసు లోపే వృద్ధి చెందుతుంది. సమాజానికి ఆరోగ్యవంతమైన పిల్లలను అందించడంపైనే భావిభారత నిర్మాణం ఆధారపడి ఉంటుంది. ఇందుకోసం చిన్నతనం లోనే పిల్లలకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించడం ఎంతో అవసరం. సమపాళ్లలో సంతులిత ఆహారం అందించడంతో ఆరోగ్యవంతంగా తయారవుతారు.





తలెత్తే సమస్యలు

పౌష్టికాహార లోపం వల్ల పిల్లల్లో అనేక ఆరోగ్యసమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా ఏ-విటమిన్ లోపం వల్ల కంటిచూపు మందగిస్తుంది. మాంసకృత్తులు, కొవ్వు పదార్థాల లోపం వల్ల సన్నబడడం, పొడవు పెరగకపోవడం, బుద్ధి మాంద్యం, మానసిక పరిపక్వత లేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఐరన్ లోపం వల్ల రక్త హీనతతో పాటు జ్ఞాపక శక్తి నశిస్తుంది. క్యాల్షియం లోపం వల్ల ఎముకల పటుత్వం తగ్గి అవి బలహీనంగా తయారవుతాయి.

యవ్వన దశలో సంతులిత ఆహారం అత్యంత ఆవశ్యకం

11 నుంచి 19 సంవత్సరాల మధ్య వయసు గల బాల, బాలికలకు(యవ్వన దశ) సంతులిత ఆహారం ఎంతో అవసరం. ఈ వయసులో హార్మోన్ల మార్పులు, లైంగిక పరిపక్వత, భావోద్వేగాలు ఎక్కువగా ఉంటాయి. ఈ సమయంలోనే పిల్లలు బరువు ఎక్కువగా పెరుగుతారు. కాబట్టి వారికి పౌష్టికాహారం అత్యావశ్యకం. ఎముకల గట్టితనానికి, పెరుగుదలకు అవసరమైన క్యాల్షియం వారికి చాలా అవసరం.

అందువల్ల క్యాల్షియంతో పాటు ఐరన్, మాంసకృత్తులు ఎక్కువగా ఉండే చిక్కుళ్లు, పాలు, గ్రుడ్లు, పప్పులు, ఆకుకూరలు, కాయగూరలు, బెల్లం, రాగులు, కందులు, సీజనల్ పండ్లు రోజూవారీ ఆహారంతో పాటుగా అందివ్వాలి.

4నుంచి ఆరేళ్ల లోపు పిల్లలకు ఇవ్వాల్సిన పౌష్టికాహారం

పోషక విలువలు	లభించే పదార్థం
కాలరీలు	చిరు ధాన్యాలు, పప్పులు
మాంసకృత్తులు	పాలు, గ్రుడ్లు, మాంసం, చేపలు
కొవ్వు పధార్థాలు	నూనెలు, వెన్న, నెయ్యి
క్యాల్షియం	పాలు, గింజలు, రాగులు, ఆకుకూరలు
ఐరన్	మునగ, పాలకూర, మెంతి, కొత్తిమీర
విటమిన్-ఏ	క్యారెట్, పసుపు, గుమ్మడి, మామిడి, బొప్పాయి



ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాల ర్యాలీ (ఫైల్)

యవ్వన దశలో తీసుకోవాల్సిన ఆహార పరిమాణం (గ్రాముల్లో)

పదార్థం	బాలురు	బాలికలు
బియ్యం, గోధుమలు, సజ్జలు, రాగులు	420	300
పెసర, కంది, శనగ, మినప పప్పు	60	60
పాలు, పాల ఉత్పత్తులు	500	500
ఆలు, చామ, క్యారెట్, కంద, చిలగడ దుంప	100	100
ఆకుకూరలు	100	100
కూరగాయలు	100	100
పండ్లు	100	100
చక్కెర, బెల్లం	35	30
నూనెలు	25	25

ఆరోగ్యానికి పౌష్టికాహారం తప్పనిసరి



పిల్లల సంపూర్ణ శారీరక, మానసిక వికాసానికి పోషకాహారం అత్యంత ఆవశ్యకం. దేశంలో ఏటా వేలాది మంది చిన్నారులు పౌష్టికాహార లోపంతో మృతి చెందుతున్నారు. దీనిని అరికట్టాలంటే పిల్లలకు పోషకవిలువలు కలిగిన ఆహారాన్ని అందించడం ఒక్కటే మార్గం. అందుకే ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తోంది. స్థానికంగా దొరికే ఆకుకూరలు, కాయగూరలు. పండ్లను ఎక్కువగా తినడం వల్ల పౌష్టికాహార సమస్య తలెత్తకుండా చూడవచ్చు.

-జ్యోత్స్న, స్త్రీ, శిశు సంక్షేమ అధికారి

దత్తత ఇక చట్టబద్ధత

- చిన్నారుల దత్తత ఇక నుంచి చట్టం ప్రకారం
- దత్తత తీసుకునే వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

యాచారం: అమ్మ పొత్తిళ్లలో నిద్రిస్తూ తల్లిస్పర్శతో తలదాచుకునే ప్రాయంలో పసికందులు ఆ ప్రేమకు దంపతులు పేగు తెంచుకొని పుట్టకున్నా పాలుగారే ఆ ప్రాయాన్ని తమ సర్వస్వంగా భావించారు. ఆవాత్సల్యంలో తామూ అంతులేని ఆప్యాయతాను సొంతం చేసుకుం టున్నారు. వారసులు లేని దంపతులకు తల్లిదండ్రులనే గౌరవాన్ని అనాథలైన పిల్లలకు అందరిని అందించే ఏకైక మార్గం దత్తత. ఎంత ప్రేమను పంచినా లాభం లేదంటుంది. రహస్యంగా పిల్లలను విక్రయించిన ఉదంతాల్లో బాధ్యులను గుర్తించి కఠినంగా వ్యవహంరించింది.

మంథన్‌గౌరెల్లిలో దంపతులకు నలుగురు ఆడపిల్లలుండడంతో ఓ కూతురును దేవరకొండకు చెందిన ఓ యువకుడు కొన్నారు. నల్లవెల్లి తండాకు చెందిన మహిళకు ఇరువురు కుమార్తెలుండడంతో మూడో బిడ్డ పుట్టడంతో శిషువిహార్ అందించారు.



ఆడబిడ్డను అంగన్‌వాడీ అధికారులకు అప్పగిస్తున్న నల్లవెల్లి తండాకు చెందిన ఓ యువతి (ఫైల్)

నిబంధనలు ఇలా..

చట్టం ప్రకారంగా దత్తత తీసుకుంటే సమస్యలనేవి ఉండవు. ఈ విషయంలో ప్రభుత్వ నిబంధనలు కఠినంగా ఉండడం, సమాజంలో విషయం తెలియకూడదనే భావనతో కొందరు సమస్య కొని తెచ్చుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం 2017 జనవరి 16న దత్తత స్వీకరణ విషయంలో నూతన మార్గదర్శకాలు వెలువరించింది. మహిళాభివృద్ధి శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ పర్య వేక్షణలో నిబంధనలు ప్రవేశ పెట్టింది. దత్తత తీసుకునే దంపతులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ప్రాజెక్టు డైరక్టర్ డీడబ్ల్యూసీ ఎస్, పేరుతో 6000 రూపాయలకు డీడీ తీసి సంబందిత శిశుసంక్షేమ శాఖ కార్యాలయంలో అందించాలి. నెల వ్యవధి లోపు అధికారులు హోమ్‌స్టడీ రిపోర్ట్ తయారు చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. హెచ్ఎస్ఆర్ (హోమ్‌స్టడీ రిపోర్ట్)తయారు చేసిన నాటి నుంచి దరఖా స్తుదారులు జాబితాలో ఉంటారు. మనకు ఇచ్చిన నమోదు క్రమం ఆధారంగా సీనియార్టీ కల్పిస్తారు. ఈ వివరాలు మెసేజ్ ద్వారా ధరఖాస్తుదారుల ఫోన్‌కు మేసేజ్ వస్తుంది. ఆ తరువాత 48 గంటలలోగా శిశువులను ఆన్‌లైన్‌లో రిజర్వ్ చేసుకోవాలి. ఇదే సమయంలో స్పందించస్తే దంపతులు సీనియార్టీ కోల్పోతారు. దంపతులు రిజర్వ్ చేసుకున్నట్లయితే 20 రోజుల లోపు నిర్దేశించిన ఏజెన్సీకి వెళ్లి డాక్యుమెంట్లు అందించాల్సి ఉంటుంది. 40వేల డీడీ అందించాల్సి ఉంటుంది. అనంతరం శిశువును అందిస్తారు. తరువాత ఫ్యామిలీ కోర్టునుంచి లీగలైజేషన్ ఉత్తర్వులు వచ్చేవరకు వేచి ఉండాలి. దత్తత తీసుకున్న రోజు నుంచి ఆరు నెలలకొసారి శిశుసంక్షేమశాఖ అధికారులు విచారణ చేస్తారు. విచారణ చేసిన రిపోర్ట్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి చేరవేస్తారు.

పసికందులను విక్రయిస్తే కఠిన చర్యలుంటాయి



దత్తత రెండో జన్మలాంటిది. ఎవరైతే కనీస సదుపాయలు కల్పించి పెంచుతారో వారికి శిశువిహార్ నుంచి దత్తత ఇస్తారు. సంతానం లేని వారికి కూడా ఇస్తాం. దత్తత తీసుకునే వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న వారు ఏరాష్ట్రం నుంచి కావాలి. ఏజిల్లా నుంచి కావాలో అడిగి ఇస్తారు. ఆన్‌లైన్‌లో ఆప్షన్ పెట్టుకోవాలి.

- శాంతిశ్రీ, ఇబ్రహీంపట్నం డివిజన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి



55 ఏళ్లు నిండిన వారు అనర్హులు

దంపతులు ఇద్దరి వయస్సు సుమారుగ 40 ఏళ్లుండాలి. దంపతులిరువురు ఆరోగ్యంగా ఉండాలి. నయంకాని రోగాలుండరాదు. పిల్లలు పుట్టరని డాక్టర్ చేత ధ్రువీకరణ పత్రం పొంది ఉండాలి.

అప్‌లోడ్ చేయాల్సినవి

దత్తత తీసుకోవాలనుకునే దంపతుల ఫొటోలు, వయస్సు, ధ్రువీకరణ పత్రం, ఇంటి చిరునామా, ఆదాయ ధ్రువపత్రం, ఇద్దరికి కలిపి సుమారుగా ఏడాదికి లక్ష రూపాయలకు తక్కువ ఉండకూడదు. సర్కార్ ఉద్యోగులైతే వేతన ధ్రువీకరణ పత్రం. కులం, ఆదాయ, రిజిస్ట్రేషన్ కార్డు నెంబర్, పాస్‌పోర్టు సైజ్‌ఫొటోలు ఆన్‌లైన్ చేసే అధికారికి అందించాలి.

సంతానం లేని వారికి మొదటి ప్రాధాన్యం

సంతానం కలగలేదని బాదపడుకుండ ఉండాలంటే పిల్లలను దత్తత తీసుకోవాలి. దంపతులు ఇద్దరు ఆరోగ్యంగా ఉండాలి. ఎలాంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి దత్తత ఇవ్వరు. సంతానం కలగరని వైద్యులు ధ్రువీకరణ పత్రం ఉంటేనే పిల్లలను దత్తత ఇస్తారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



- రేపటి నుంచి పోషకాహార వారోత్సవాలు
- ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి
- పౌష్టికాహార లోపంతో ఏటా వేలాది మంది చిన్నారుల మృత్యువాత

దేశంలో పోషకాహార లోపంతో ఏటా 50 శాతం మంది పిల్లలు, రక్త హీనతతో 85 వేల మంది గర్భిణులు, బాలింతలు మృతి చెందుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అయోడిన్ లోపంతో 90 శాతం మంది శిశువులు జన్మిస్తున్నారు. ఈ సమస్యలన్నింటికీ ప్రధాన కారణం పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోకపోవడమే. పౌష్టికాహారం తీసుకోవాల్సిన ఆవశ్యకతను ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సెప్టెంబరు 1నుంచి 7 వరకు పోషకాహార వారోత్సవాలను నిర్వహిస్తోంది. పౌష్టికాహారం విలువలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం. - వికారాబాద్ (ఫీచర్స్)

లోపాన్ని గుర్తించడం..

సాధారణంగా ఎత్తు, బరువే పిల్లల ఆరోగ్య సూచికగా చెప్పవచ్చు. ఎందుకంటే ఎత్తు, బరువుల ఆధారంగా పిల్లలు ఆరోగ్యంగా ఉన్నారా, లేదా సులభంగా తెలుసుకోవచ్చు. 4 నుంచి ఆరేళ్ల లోపు వయసు గల ఆరోగ్యవంతమైన పిల్లలు 20కిలోల బరువుండాలి. ఆరేళ్ల బాలిక 118 సెం.మీ, బాలుడు 119 సెం.మీ పొడవును కలిగి ఉండాలి.

ఇలా చేయడం ఆరోగ్యకరం

పిల్లలకు మాంసకృత్తుల కోసం మాంసానికి బదులుగా కాయగూరలు ఎక్కువగా తినిపించడం మంచిది. స్థానికంగా దొరికే అన్ని రకాల ఆకుకూరలు, కాయగూరలు, సీజనల్ పండ్లను తప్పనిసరిగా తినాలి. సులభంగా జీర్ణమయ్యే పధార్థాలను తినడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.

బాల్యదశలో పౌష్టికాహారం తప్పనిసరి

ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యదశ అత్యంత కీలకమైనది. ముఖ్యంగా మానవ మెదడు ఐదేళ్ల వయసు లోపే వృద్ధి చెందుతుంది. సమాజానికి ఆరోగ్యవంతమైన పిల్లలను అందించడంపైనే భావిభారత నిర్మాణం ఆధారపడి ఉంటుంది. ఇందుకోసం చిన్నతనం లోనే పిల్లలకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించడం ఎంతో అవసరం. సమపాళ్లలో సంతులిత ఆహారం అందించడంతో ఆరోగ్యవంతంగా తయారవుతారు.



తలెత్తే సమస్యలు

పౌష్టికాహార లోపం వల్ల పిల్లల్లో అనేక ఆరోగ్యసమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా ఏ-విటమిన్ లోపం వల్ల కంటిచూపు మందగిస్తుంది. మాంసకృత్తులు, కొవ్వు పదార్థాల లోపం వల్ల సన్నబడడం, పొడవు పెరగకపోవడం, బుద్ధి మాంధ్యం, మానసిక పరిపక్వత లేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఐరన్ లోపం వల్ల రక్త హీనతతో పాటు జ్ఞాపక శక్తి నశిస్తుంది. క్యాల్షియం లోపం వల్ల ఎముకల పటుత్వం తగ్గి అవి బలహీనంగా తయారవుతాయి.

యవ్వన దశలో సంతులిత ఆహారం అత్యంత ఆవశ్యకం

11 నుంచి 19 సంవత్సరాల మధ్య వయసు గల బాల, బాలికలకు(యవ్వన దశ) సంతులిత ఆహారం ఎంతో అవసరం. ఈ వయసులో హార్మోన్ల మార్పులు, లైంగిక పరిపక్వత, భావోద్వేగాలు ఎక్కువగా ఉంటాయి. ఈ సమయంలోనే పిల్లలు బరువు ఎక్కువగా పెరుగుతారు. కాబట్టి వారికి పౌష్టికాహారం అత్యావశ్యకం. ఎముకల గట్టితనానికి, పెరుగుదలకు అవసరమైన క్యాల్షియం వారికి చాలా అవసరం.

అందువల్ల క్యాల్షియంతో పాటు ఐరన్, మాంసకృత్తులు ఎక్కువగా ఉండే చిక్కుళ్లు, పాలు, గ్రుడ్లు, పప్పులు, ఆకుకూరలు, కాయగూరలు, బెల్లం, రాగులు, కందులు, సీజనల్ పండ్లు రోజూవారీ ఆహారంతో పాటుగా అందివ్వాలి.

4నుంచి ఆరేళ్ల లోపు పిల్లలకు ఇవ్వాల్సిన పౌష్టికాహారం

పోషక విలువలు	లభించే పదార్థం
కాలరీలు	చిరు ధాన్యాలు, పప్పులు
మాంసకృత్తులు	పాలు, గ్రుడ్లు, మాంసం, చేపలు
కొవ్వు పధార్థాలు	నూనెలు, వెన్న, నెయ్యి
క్యాల్షియం	పాలు, గింజలు, రాగులు, ఆకుకూరలు
ఐరన్	మునగ, పాలకూర, మెంతి, కొత్తిమీర
విటమిన్-ఏ	క్యారెట్, పసుపు, గుమ్మడి, మామిడి, బొప్పాయి



ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాల ర్యాలీ (ఫైల్)

యవ్వన దశలో తీసుకోవాల్సిన ఆహార పరిమాణం (గ్రాముల్లో)

పదార్థం	బాలురు	బాలికలు
బియ్యం, గోధుమలు, సజ్జలు, రాగులు	420	300
పెసర, కంది, శనగ, మినప పప్పు	60	60
పాలు, పాల ఉత్పత్తులు	500	500
ఆలు, చామ, క్యారెట్, కంద, చిలగడ దుంప	100	100
ఆకుకూరలు	100	100
కూరగాయలు	100	100
పండ్లు	100	100
చక్కెర, బెల్లం	35	30
నూనెలు	25	25

ఆరోగ్యానికి పౌష్టికాహారం తప్పనిసరి



పిల్లల సంపూర్ణ శారీరక, మానసిక వికాసానికి పోషకాహారం అత్యంత ఆవశ్యకం. దేశంలో ఏటా వేలాది మంది చిన్నారులు పౌష్టికాహార లోపంతో మృతి చెందుతున్నారు. దీనిని అరికట్టాలంటే పిల్లలకు పోషకవిలువలు కలిగిన ఆహారాన్ని అందించడం ఒక్కటే మార్గం. అందుకే ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తోంది. స్థానికంగా దొరికే ఆకుకూరలు, కాయగూరలు. పండ్లను ఎక్కువగా తినడం వల్ల పౌష్టికాహార సమస్య తలెత్తకుండా చూడవచ్చు.

-జ్యోత్స్న, స్త్రీ, శిశు సంక్షేమ అధికారి

దత్తత ఇక చట్టబద్ధత

- చిన్నారుల దత్తత ఇక నుంచి చట్టం ప్రకారం
- దత్తత తీసుకునే వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

యాచారం: అమ్మ పొత్తిళ్లలో నిద్రిస్తూ తల్లిస్పర్శతో తలదాచుకునే ప్రాయంలో పసికందులు ఆ ప్రేమకు దంపతులు పేగు తెంచుకొని పుట్టకున్నా పాలుగారే ఆ ప్రాయాన్ని తమ సర్వస్వంగా భావించారు. ఆవాత్సల్యంలో తామూ అంతులేని ఆప్యాయతాను సొంతం చేసుకుం టున్నారు. వారసులు లేని దంపతులకు తల్లిదండ్రులనే గౌరవాన్ని అనాథలైన పిల్లలకు అందరిని అందించే ఏకైక మార్గం దత్తత. ఎంత ప్రేమను పంచినా లాభం లేదంటుంది. రహస్యంగా పిల్లలను విక్రయించిన ఉదంతాల్లో బాధ్యులను గుర్తించి కఠినంగా వ్యవహాంరించింది.

మంథన్‌గౌరెల్లిలో దంపతులకు నలుగురు ఆడపిల్లలుండడంతో ఓ కూతురును దేవరకొండకు చెందిన ఓ యువకుడు కొన్నారు. నల్లవెల్లి తండాకు చెందిన మహిళకు ఇరువురు కుమార్తెలుండడంతో మూడో బిడ్డ పుట్టడంతో శిషువిహార్ అందించారు.


ఆడబిడ్డను అంగన్‌వాడీ అధికారులకు అప్పగిస్తున్న నల్లవెల్లి తండాకు చెందిన ఓ యువతి (ఫైల్)

నిబంధనలు ఇలా..

చట్టం ప్రకారంగా దత్తత తీసుకుంటే సమస్యలనేవి ఉండవు. ఈ విషయంలో ప్రభుత్వ నిబంధనలు కఠినంగా ఉండడం, సమాజంలో విషయం తెలియకూడదనే భావనతో కొందరు సమస్య కొని తెచ్చుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం 2017 జనవరి 16న దత్తత స్వీకరణ విషయంలో నూతన మార్గదర్శకాలు వెలువరించింది. మహిళాభివృద్ధి శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ పర్య వేక్షణలో నిబంధనలు ప్రవేశ పెట్టింది. దత్తత తీసుకునే దంపతులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ప్రాజెక్టు డైరక్టర్ డీడబ్ల్యూసీ ఎస్, పేరుతో 6000 రూపాయలకు డీడీ తీసి సంబందిత శిశుసంక్షేమ శాఖ కార్యాలయంలో అందించాలి. నెల వ్యవధి లోపు అధికారులు హోమ్‌స్టడీ రిపోర్ట్ తయారు చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. హెచ్ఎస్ఆర్ (హోమ్‌స్టడీ రిపోర్ట్)తయారు చేసిన నాటి నుంచి దరఖా స్తుదారులు జాబితాలో ఉంటారు. మనకు ఇచ్చిన నమోదు క్రమం ఆధారంగా సీనియార్టీ కల్పిస్తారు. ఈ వివరాలు మెసేజ్ ద్వారా ధరఖాస్తుదారుల ఫోన్‌కు మేసేజ్ వస్తుంది. ఆ తరువాత 48 గంటలలోగా శిశువులను ఆన్‌లైన్‌లో రిజర్వ్ చేసుకోవాలి. ఇదే సమయంలో స్పందింస్తే దంపతులు సీనియార్టీ కోల్పోతారు. దంపతులు రిజర్వ్ చేసుకున్నట్లయితే 20 రోజుల లోపు నిర్దేశించిన ఏజెన్సీకి వెళ్లి డాక్యుమెంట్లు అందించాల్సి ఉంటుంది. 40వేల డీడీ అందించాల్సి ఉంటుంది. అనంతరం శిశువును అందిస్తారు. తరువాత ఫ్యామిలీ కోర్టునుంచి లీగలైజేషన్ ఉత్తర్వులు వచ్చేవరకు వేచి ఉండాలి. దత్తత తీసుకున్న రోజు నుంచి ఆరు నెలలకొసారి శిశుసంక్షేమశాఖ అధికారులు విచారణ చేస్తారు. విచారణ చేసిన రిపోర్ట్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి చేరవేస్తారు.

పసికందులను విక్రయిస్తే కఠిన చర్యలుంటాయి



దత్తత రెండో జన్మలాంటిది. ఎవరైతే కనీస సదుపాయలు కల్పించి పెంచుతారో వారికి శిశువిహార్ నుంచి దత్తత ఇస్తారు. సంతానం లేని వారికి కూడా ఇస్తాం. దత్తత తీసుకునే వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న వారు ఏరాష్ట్రం నుంచి కావాలి. ఏజిల్లా నుంచి కావాలో అడిగి ఇస్తారు. ఆన్‌లైన్‌లో ఆప్షన్ పెట్టుకోవాలి.

- శాంతిశ్రీ, ఇబ్రహీంపట్నం డివిజన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి



55 ఏళ్లు నిండిన వారు అనర్హులు

దంపతులు ఇద్దరి వయస్సు సుమారుగ 40 ఏళ్లుండాలి. దంపతులిరువురు ఆరోగ్యంగా ఉండాలి. నయంకాని రోగాలుండరాదు. పిల్లలు పుట్టరని డాక్టర్ చేత ధ్రువీకరణ పత్రం పొంది ఉండాలి.

అప్‌లోడ్ చేయాల్సినవి

దత్తత తీసుకోవాలనుకునే దంపతుల ఫొటోలు, వయస్సు, ధ్రువీకరణ పత్రం, ఇంటి చిరునామా, ఆదాయ ధ్రువపత్రం, ఇద్దరికి కలిపి సుమారుగా ఏడాదికి లక్ష రూపాయలకు తక్కువ ఉండకూడదు. సర్కార్ ఉద్యోగులైతే వేతన ధ్రువీకరణ పత్రం. కులం, ఆదాయ, రిజిస్ట్రేషన్ కార్డు నెంబర్, పాస్‌పోర్టు సైజ్‌ఫొటోలు ఆన్‌లైన్ చేసే అధికారికి అందించాలి.

సంతానం లేని వారికి మొదటి ప్రాధాన్యం

సంతానం కలగలేదని బాదపడుకుండ ఉండాలంటే పిల్లలను దత్తత తీసుకోవాలి. దంపతులు ఇద్దరు ఆరోగ్యంగా ఉండాలి. ఎలాంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి దత్తత ఇవ్వరు. సంతానం కలగరని వైద్యులు ధ్రువీకరణ పత్రం ఉంటేనే పిల్లలను దత్తత ఇస్తారు.

‘మిస్ ట్రాన్స్‌క్వీన్-2017’ విజేత ఎవరు?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. **‘ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017’కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) మాడ్రిడ్(స్పెయిన్)
బి) కౌలాలంపూర్(మలేషియా)
సి) గ్లాస్గో(బ్రిటన్) డి) రోమ్(ఇటలీ)

2. **చైనా ఆటగాడు లిన్‌డాన్‌ను ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 పురుషుల సింగిల్స్ విజేతగా నిలిచింది?**
ఎ) చెన్‌లాంగ్(చైనా) బి) లీ చోంగ్ వి(మలేషియా)
సి) కిదాంబి శ్రీకాంత్(ఇండియా)
డి) విక్టర్ అక్సెల్‌సన్(డెన్మార్క్)

3. **పి.వి.సింధుని ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది?**
ఎ) సైనా నెహ్వాల్(ఇండియా)
బి) నోజోమి ఒకుహర(జపాన్)
సి) ఇంతియాన్ రచనోక్(థాయ్‌లాండ్)
డి) కరోలినా మారిన్(స్పెయిన్)

4. **ప్రపంచ బాక్సింగ్ చరిత్రలోనే 50 మ్యాచ్‌లను అజేయంగా గెలిచిన ఏకైక ఆటగాడు?**
ఎ) ఫ్లాయిడ్ మెవెదర్(అమెరికా)
బి) ఏకియోవ్(ఫిలిప్పీన్స్)
సి) కానర్ మెక్‌గ్రెగర్(ఐర్లాండ్)
డి) రాకీ మార్సియానో(అమెరికా)

5. **ఇటీవల అమెరికాలోని టెక్సాస్, హూస్టన్ నగరాల్లో వరదలకి కారణమైన హరికేన్?**
ఎ) హార్వీ బి) చార్లీ సి) కోర్సస్ డి) కార్లా

6. **భారత సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయ మూర్తిగా ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?**
ఎ) జస్టిస్ అబ్దుల్ నజీర్ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ ఉదయ్ లలిత్ డి) జస్టిస్ నారిమన్

7. **ఈశాన్య రాష్ట్రాల చరిత్రలోనే తొలిసారి 100 శాతం కంప్యూటర్ అక్షరాస్యత సాధించిన ‘నంగ్‌తాంగ్ తంపక్’ గ్రామం ఏ రాష్ట్రంలోనిది?**
ఎ) మేఘాలయ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) అసోం డి) మణిపూర్

8. **తొలి ఎకో పార్కును జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఏ జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది?**
ఎ) కుప్వారా బి) కధువా సి) కార్గిల్ డి) రాజేరి

9. **అండర్-17 దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (SAFF) చాంపియన్‌షిప్-2017 విజేత?**
ఎ) ఇండియా బి) నేపాల్
సి) ఆఫ్ఘనిస్థాన్ డి) బంగ్లాదేశ్

10. **రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ఇటీవల రచించిన పుస్తకం?**



ఎ) మై మెమొరీస్
బి) ఐ డూ వాట్ ఐ డూ
సి) హాఫ్ లయన్ డి) ఎమర్జింగ్ ఇండియా

11. **జాతీయ క్రీడా దినోత్సవం?**
ఎ) ఆగస్టు 28 బి) ఆగస్టు 29
సి) సెప్టెంబరు 1 డి) ఆగస్టు 30

12. **ఇటీవల మరణించిన టోని డెబ్రమ్‌కి సంబంధించి సరైనది?**
ఎ) మార్షల్ ఐలాండ్స్‌కి చెందిన వ్యక్తి
బి) 2015లో రైట్ లైవ్లీ హుడ్ అవార్డు గ్రహీత
సి) పారిస్ పర్యావరణ ఒప్పందానికి మూలపురుషుడు
డి) పైవన్నీ

13. **101 ఏళ్ల వయసులో ఇటీవల మరణించిన రామనందసేన్ గుప్తా ఎవరు?**
ఎ) సాహితీవేత్త బి) సినిమాటోగ్రాఫర్
సి) మాజీ హాకీ క్రీడాకారుడు డి) టీవీ వ్యాఖ్యాత

14. **ఇటీవల భారత్‌లో పర్యటించిన నేపాల్ ప్రధాని?**
ఎ) ఖడ్గప్రసాద్ శర్మ ఓలి బి) పుష్పకుమార్ దహల్
సి) షేర్ బహదూర్ దేవ్‌బా డి) రాంభరణ్ యాదవ్

15. **ఫోర్బ్స్ పత్రిక-2017కి గాను ప్రకటించిన ఆసియాలో అత్యంత ధనవంతుల జాబితాలో తొలిస్థానం పొందింది?**
ఎ) ముకేశ్ అంబానీ బి) జాక్ మా
సి) తదాషి యనాయ్
డి) అల్ వలీద్ బిన్ తూల్

16. **దేశ చరిత్రలోనే తొలిసారి నేషనల్ స్పోర్ట్స్ మ్యూజియాన్ని ఇటీవల ఏ నగరంలో స్థాపించారు?**
ఎ) ముంబై బి) న్యూఢిల్లీ
సి) బెంగళూరు డి) చెన్నై

17. **ఇన్ఫోసిస్ నూతన చైర్మన్?**
ఎ) విశాల్ సిక్కా బి) సంజయ్ భంగర్
సి) నందన్ నీలేకని డి) ఇంద్రానూయి

18. **‘గోప్యత పరిమితులతో కూడిన ప్రాథమిక హక్కు’గా తొమ్మిది మంది న్యాయమూర్తులున్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. ఈ ధర్మాసనంలో లేనివారు?**
ఎ) జగదీష్‌సింగ్ ఖేహర్, ఎస్.ఎ.బాబ్డే, ఆర్.కె.అగర్వాల్
బి) నారిమన్, ఎ.ఎం.సప్రే, డి.వై.చంద్రచూడ్
సి) మదన్.బి.లోకూర్, ఎన్.వి.రమణ, రణబీర్‌సింగ్
డి) ఎస్.కె.కౌల్, అబ్దుల్ నజీర్, చలమేశ్వర్

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

19. **ఇటీవల ఏ ఇండియన్ కోస్ట్‌గార్డ్ నౌకను విధుల నుంచి తొలగించారు?**
ఎ) ఐసిజిఎస్ వరుణ బి) ఐసిజిఎస్ రాజధాని
సి) ఐసిజిఎస్ సామ్రాట్ డి) ఐసిజిఎస్ జిజాబాయి

20. **దేశంలో అంతర్గత రవాణా కోసం భారతీయ ఎయిర్‌లైనర్ ‘విస్తారా’తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొన్న అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్?**
ఎ) ఖతార్ ఎయిర్‌లైన్స్(ఖతార్)
బి) కొరెండన్ డచ్ ఎయిర్‌లైన్స్(నెదర్లాండ్)
సి) బ్లూబర్డ్ ఎయిర్‌వేస్(గ్రీస్)
డి) ఎయిర్ కోర్సికా(ఫ్రాన్స్)

21. **రైల్వే బోర్డు నూతన చైర్మన్?**
ఎ) సుధా మిశ్రా బి) అతులేష్ జిందాల్
సి) స్థుతి నారాయణ్ కాకరే డి) అశ్వని లొహని

22. **ఒడిశా ప్రభుత్వం అందించే ‘బిజూపట్నాయక్ అవార్డు ఫర్ సైంటిఫిక్ ఎక్సలెన్స్’ని 2016కి గాను పొందింది?**
ఎ) ప్రొఫెసర్ సి.ఎన్.ఆర్.రావు
బి) ప్రొఫెసర్ దిగంబర్ బెహెరా
సి) ప్రొఫెసర్ మన్నెల్లి లక్ష్మీకాంతం
డి) డాక్టర్ ఎ.మోహన్‌రావు

23. **తమిళనాడు నూతన ఉపముఖ్యమంత్రి?**
ఎ) టి.వి.దినకరన్ బి) ఒ.పన్నీర్ సెల్వం
సి) జయరామన్ డి) ముత్తుస్వామి

24. **కేంద్రీయ విద్యాలయ సంఘటన్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన ‘స్వస్థ్ బచ్చే స్వస్థ్ భారత్’ని కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ ఎక్కడ ప్రారంభించాడు?**
ఎ) కొచ్చి(కేరళ) బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) పట్నా(బీహార్) డి) మజోలి(అసోం)

25. **ధర్మేంద్ర కుమార్ ఏ సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా ఎంపికయ్యారు?**
ఎ) బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బిఎస్‌ఎఫ్)
బి) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పిఎఫ్)
సి)సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్‌ఎఫ్)
డి) ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్(ఐటిబిపి)

26. **ఇటీవల సైన్యంలో చేరిన LR-SAM క్షిపణి ప్రత్యేకతలు?**
ఎ) భారత్ - ఇజ్రాయెల్ సంయుక్త క్షిపణి
బి) ఉపరితలం నుంచి గగనతలం ప్రయోగిస్తారు
సి) 2017 ఆగస్టులో నేవీలో ప్రవేశపెట్టారు
డి) పైవన్నీ

27. **ఎలక్ట్రానిక్ వ్యర్థాలను(e-waste) పాఠశాలల నుంచి తొలగించడానికి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించిన రాష్ట్రం?**
ఎ) కర్ణాటక బి) కేరళ సి) మధ్యప్రదేశ్ డి) గుజరాత్

28. **జన్యు పరివర్తన పంటలపై ఇటీవల సూచనలు చేసిన పార్లమెంటరీ కమిటీకి నేతృత్వం వహించింది?**
ఎ) రేణుకా చౌదరి బి) శంతను కుమార్
సి) ముకుల్ ముద్గల్
డి) టి.వి.ఎస్.ఎన్ ప్రసాద్

29. **లింగ సమానత్వం కోసం ‘జండర్’ ప్రస్తావన లేకుండా పాస్‌పోర్టులు జారీ చేయాలని నిర్ణయించిన దేశం?**
ఎ) మెక్సికో బి) నెదర్లాండ్స్
సి) పోర్చుగల్ డి) కెనడా

30. **భారత విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మాస్వరాజ్ తొలి ‘విదేశీభవన్’ను ఏ నగరంలో ప్రారంభించారు?**
ఎ) ముంబై బి) అహ్మదాబాద్
సి) చెన్నై డి) బెంగళూరు

31. **ఆర్మీ నియామకాల్లో స్వలింగ సంపర్కులకు నిషేధం విధిస్తూ ఆగస్టు 25న ఉత్తర్వులు జారీ చేసిన దేశం?**
ఎ) ఐర్లాండ్ బి) నైజీరియా సి) ఫ్రాన్స్ డి) అమెరికా

32. **స్వలింగ సంపర్కుల కోసం తొలిసారిగా గురుగ్రాం (హర్యానా)లో నిర్వహించిన ‘మిస్ ట్రాన్స్‌క్వీన్-2017’ విజేత?**



ఎ) నటాషా బి) తొలాయ్
సి) రవీణ డి) లటిసియ

33. **ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ 2016 గణాంకాల ప్రకారం అతి తక్కువ పర్యాటకులు సందర్శించిన దేశం?**
ఎ) ఫిజి బి) నేరు సి) ఆఫ్ఘనిస్థాన్ డి) తువాలు

34. **2017 ఆగస్టు 31న నిర్వహించనున్న హిందూ మహాసముద్ర దేశాల సమావేశానికి ఆతిథ్యం ఇస్తున్న నగరం?**
ఎ) సింగపూర్ సిటీ బి) కొలంబో
సి) బ్యాంకాక్ డి) న్యూఢిల్లీ

35. **నేపాల్ - భారత్ మధ్య ఏ నదిపై వంతెన నిర్మాణానికి భారత్ ఆమోదం తెలిపింది?**
ఎ) మోచి నది బి) తమూర్ నది
సి) అరుణ్ నది డి) కనకయ్ నది

36. **షాంఘై కేంద్రంగా బ్రిక్స్ దేశాలు ఏర్పాటు చేసిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ తన తొలి ప్రాంతీయ కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేసింది?**
ఎ) ఫోర్ట్‌లెజా(బ్రెజిల్) బి) సోచి(రష్యా)
సి) హంగ్జౌ(చైనా)
డి) జొహన్నెస్‌బర్గ్(దక్షిణాఫ్రికా)

37. **2017 ఆగస్టు 26న కేంద్రం ఏ దేశం నుంచి బంగారం, వెండి దిగుమతులను పూర్తిగా నిషేధించింది?**
ఎ) జపాన్ బి) దక్షిణాఫ్రికా
సి) దక్షిణ కొరియా డి) కజకిస్థాన్

38. **బెల్జియం గ్రాండ్‌ప్రి-2017 ఫార్ములావన్ విజేత?**
ఎ) సెబాస్టియన్ వెటెల్ బి) లూయిస్ హామిల్టన్
సి) డేనియల్ రికార్డో డి) నికో రోజ్‌బర్గ్

39. **‘జాఠ్’లను ఒబిసి జాబితాలో చేర్చి ఇటీవల ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం?**
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. **2017 అక్టోబరులో భారత్-అమెరికా సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?**
ఎ) సూర్యకిరణ్ బి) యుద్ధ అభ్యాస్
సి) ఏకువీరన్ డి) వజ్ర

సమాధానాలు

1) సి	7) డి	13) బి	20) ఎ	27) బి	34) బి
2) డి	8) డి	14) సి	21) డి	28) ఎ	35) ఎ
3) బి	9) ఎ	15) బి	22) బి	29) డి	36) డి
4) ఎ	10) బి	16) బి	23) బి	30) ఎ	37) సి
5) ఎ	11) బి	17) సి	24) ఎ	31) డి	38) బి
6) బి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) డి
		19) ఎ	26) డి	33) డి	40) బి

JOBS ఉద్యోగాలు

ఎఎస్ఆర్‌బి

అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఎఎస్ఆర్‌బి)- ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సహకారంతో **స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, లోయర్ డివిజన్ క్లర్క్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టుల వారీ ఖాళీలు: స్టెనోగ్రాఫర్ 95, క్లర్క్ 78
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత + స్టెనోగ్రఫీ పరిజ్ఞానం + టైపింగ్ నాలెడ్జ్ ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. స్టెనో అభ్యర్థులకు ప్రొఫెషనల్ ఎఫిషియెన్సీ టెస్ట్ కింద నిమిషానికి 80 పదాల వేగంతో 10 నిమిషాల డిక్టేషన్ టెస్ట్ ఉంటుంది. అభ్యర్థులు ఇంగ్లీష్ మేటర్‌ను 50 నిమిషాల్లో, హిందీ మేటర్‌ను 65 నిమిషాల్లో కంప్యూటర్‌మీద ట్రాన్‌స్క్రైబ్ చేయాలి. క్లర్క్ పోస్టుకు కంప్యూటర్ మీద నిముషానికి 35 ఇంగ్లీష్ పదాలు/ 30 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
అడ్మిషన్ సర్టిఫికెట్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 14
సిబిటి నిర్వహించే తేదీ: అక్టోబరు 29
దరఖాస్తు ఫీజు: రూ.200(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఎక్స్ సర్వీస్‌మన్/ మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.asrb.org.in, www.icar.org.in

ఐఐఐటి

చిత్తూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఆఫీసర్ - ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + 10 నుంచి 12 ఏళ్ల అనుభవం ఉండాలి. ఎక్స్ సర్వీస్‌మన్‌కు ప్రాధాన్యం ఉంటుంది.
గర్ల్స్ & బోయ్స్ హాస్టల్ - కేర్ టేకర్స్ & సూపర్‌వైజర్స్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం + కనీసం రెండు నుంచి మూడేళ్ల అనుభవం ఉండాలి
ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ ఫర్ గర్ల్స్
అర్హత: ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ + బాలికలకు స్పోర్ట్స్ & ఫిజికల్ యాక్టివిటీస్ నిర్వహించడంలో కనీసం 5 నుంచి 7 ఏళ్ల అనుభవం ఉండాలి.
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి
ఇమెయిల్: recruitment@iiits.in
వెబ్‌సైట్: www.iiits.ac.in

ఎన్‌టిపిసి

ఎన్‌టిపిసి లిమిటెడ్ ఆధ్వర్యంలోని రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్- **మెడికల్ కన్సల్టెంట్స్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 5
పోస్టులు: జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ 2, స్పెషలిస్ట్స్ (సర్జరీ 1, ఇఎన్‌టి 1, ఆరోపెడిక్స్ 1)
కాంట్రాక్ట్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత - వేతనం: సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసినవారికి నెలకు రూ.75,000; ఎంబిబిఎస్ + సంబంధిత విభాగంలో పీజీ డిప్లొమా పూర్తి చేసినవారికి నెలకు రూ.63,000; ఎంబిబిఎస్ (జిడిఎంఒ) ఉత్తీర్ణులైనవారికి నెలకు రూ.53,000 చెల్లిస్తారు.
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 13న
వేదిక: Dhanwantari Hospital, NTPC Ltd, Jyothinagar(PO), Railway Station: Ramagundam, Bus Station: Godavarikhani, Dt. Peddapalli
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి.
ఇ-మెయిల్: adhocrstps@ntpc.co.in

నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?

ద్రవ పదార్థాలు

1. ద్రవ ప్రియ కొల్లాయిడ్‌కు ఉదాహరణ?
ఎ) పాలు బి) బంక సి) పొగమంచు డి) రక్తం
2. జెల్ తయారీలో ఉపయోగించే సూత్రం?
ఎ) సస్పెన్షన్ బి) సినారసిస్
సి) స్టెనోసిస్ డి) అస్మోసిస్
3. కొల్లాయిడ్ సోల్ అంటే?
ఎ) నిజ ద్రావణం బి) అవలంభన ద్రావణం
సి) విజాతి సోల్ డి) సజాతి సోల్
4. పొగమంచు కొల్లాయిడ్ విధానం?
ఎ) గాలిలో విస్తరించిన ద్రావణం
బి) గాలిలో విస్తరించిన గాలి
సి) గాలిలో విస్తరించిన ఘనం
డి) ద్రావణంలో విస్తరించిన ఘనం
5. ఫొటో కెమికల్ స్మాగ్ దేని ఉత్పత్తి?
ఎ) పెరాక్సైడ్ నైట్రేట్ బి) కార్బన్ మోనాక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్ డి) ఓజోన్
6. నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?
ఎ) ఆహార తయారీ
బి) సుగంధలేపన సి) రంగు తయారీలో
డి) ఫార్మాస్యూటికల్
7. వర్షం నీటి కన్నా నదీ జలాలు కఠినంగా ఎందుకుంటాయి?
ఎ) నది ఎల్లప్పుడూ ప్రవహిస్తుంది
బి) నది సోడియం క్లోరైడ్‌ను కలిగి ఉంటుంది
సి) నది కాల్షియం, మెగ్నీషియం లవణాలను కలిగి ఉంటుంది డి) పైవన్నీ
8. పేపర్ మీద వేలిముద్రలను కనుగొనడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) సిల్వర్ నైట్రేట్ బి) నికోహైడ్రిన్
సి) యూనివర్సల్ గ్రేపౌడర్ డి) ఏదీకాదు
9. ఇంజక్షన్‌ను స్టెరిలైజేషన్ చేయడానికి ఉపయోగించే పద్ధతి?
ఎ) ఆల్కహాల్‌లో కొద్దిసేపు నిల్వ ఉంచాలి
బి) నీటిలో వేడి చేయాలి
సి) ప్రెషర్ కుక్కర్‌లో వేడి చేయాలి డి) ఏదీకాదు
10. కింది వాటిలో నీటి శుద్ధ స్థితి ఏది?
ఎ) వర్షం నీరు బి) బావి నీరు
సి) కుళాయి నీరు డి) స్వేదన జలం
11. నీటిలోని ఆక్సిజన్ ఎన్ని Mg/liter కన్నా తక్కువ ఉండరాదు?
ఎ) 4 బి) 2 సి) 5 డి) 2
12. నూనె కలిపిన కాస్టిక్ సోడా ద్రావణాన్ని వేడి చేయగా వచ్చే పదార్థాన్ని దేని తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) ఇంధనం బి) ఎరువులు
సి) సబ్బులు డి) ప్లాస్టిక్
13. ప్రభుత్వం సరఫరా చేసే నీటిని సాధారణంగా శుద్ధి చేసే పద్ధతి?
ఎ) క్లోరినేషన్ బి) అంశిక స్వేదనం
సి) వడపోత డి) డికాంటేషన్
14. చక్కెర కిణ్వన ప్రక్రియలో ఏర్పడే ప్రధాన ద్రవం?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథేన్ డి) బ్యూటేన్
15. రాకెట్ ఇంధనాన్ని మండించడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) లెడ్ పెరాక్సైడ్ బి) మెగ్నీషియం ఆక్సైడ్
సి) అమ్మోనియం పర్‌క్లోరేట్
డి) పొటాషియం క్లోరేట్
16. మంచు ముక్కలు గాలిలో కన్నా నీటిలో త్వరగా కరగడానికి కారణం?
ఎ) నీరు గాలి కన్నా ఎక్కువ బరువైనది
బి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో తక్కువ
సి) నీరు, మంచు సంఘటనం సమానం
డి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో ఎక్కువ
17. ఆర్ద్రతను కొలిచే పరికరం?
ఎ) థర్మామీటర్ బి) హైడ్రోమీటర్
సి) హైగ్రోమీటర్ డి) బారోమీటర్
18. చల్లని నీటిలో పూర్తిగా రూపాంతరం చెందనిది?
ఎ) బెంజోయికామ్లం బి) చక్కెర
సి) వంటసోడా డి) కాస్టిక్‌సోడా
19. పెట్రోల్ వల్ల కలిగే మంటలను ఆర్పేందుకు నీటిని ఉపయోగించరు ఎందుకు?
ఎ) నీటి చల్లదనం కన్నా మంటలు అధికంగా ఉంటాయి
బి) నీరు, పెట్రోల్ రసాయనికంగా చర్య జరుగుతుంది
సి) నీరు, పెట్రోల్ ఒకదానితో ఒకటి కలిసిపోయి పై పొరలోని పెట్రోల్ మండుతుంది
డి) ఏదీకాదు
20. నీరు మరిగే స్థానం?
ఎ) ఎల్లప్పుడూ 100°C
బి) వాతావరణ పీడనంపై ఆధారపడి ఉంటుంది
సి) సాపేక్ష ఆర్ద్రతపై ఆధారపడుతుంది
డి) సాంద్రతపై ఆధారపడుతుంది
21. వాతావరణం కలిగి ఉండే నీటిఆవిరి పరిమాణం కింది వాటిలో దేనిపై ఆధారపడుతుంది?
ఎ) ఉష్ణోగ్రత పెరిగితే నీటి పరిమాణం పెరుగుతూ ఉంటుంది
బి) ఉష్ణోగ్రత తగ్గితే ఆవిరి పరిమాణం తగ్గుతుంది
సి) ఉష్ణోగ్రతపై ఆధారపడదు డి) ఏదీకాదు

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

22. శరీరంపై మరుగుతున్న నీరు పడినప్పుడు కంటే వేడి నీటి ఆవిరి వల్ల ఎక్కువ బొబ్బలు ఎందుకు వస్తాయి?
ఎ) నీటి ఆవిరి శరీరంలోకి తొందరగా చొచ్చుకొని పోతుంది
బి) నీటి ఆవిరి అధిక ఉష్ణోగ్రతలను కలిగి ఉంటుంది
సి) నీటి ఆవిరికి వేడి నీటి కంటే శక్తి అధికం
డి) నీటి ఆవిరి అధిక పీడనాన్ని కలిగి ఉంటుంది
23. అరచేతిలో 'ఈథర్' ద్రావణం పోసినప్పుడు చల్లగా ఉండటానికి కారణం?
ఎ) ఈథర్ చల్లని ద్రావణం కనుక
బి) బాష్పీభవనం చెందుతుంది
సి) స్వేద రంధ్రాలను చేరుతుంది
డి) అరచేతిలో కండెనగా మారడం వల్ల
24. ఒక వ్యక్తి సముద్రపు నీటిలోకి ప్రవేశించగానే చల్లదనం పొందిన భావనకు గురవుతాడు. ఎందుకు?
ఎ) ఉష్ణ సంవహన ప్రవాహాలు
బి) శరీరంలో ఉష్ణ లవణాలు పేరుకుపోవడం
సి) దేహంపై నీరు బాష్పీభవనం వల్ల
డి) భూమికి, సముద్ర నీటికి మధ్య ఉష్ణోగ్రతల భేదం
25. థర్మో ఫ్లాస్క్‌లో చల్లని లేదా వేడి ద్రవాలు చాలాసేపటి వరకు అలాగే ఉండటానికి కారణం?
ఎ) థర్మో ఫ్లాస్క్‌లో రెండుగోడల నిర్మాణాలు అధమ ఉష్ణ వాహకంగా పనిచేస్తాయి
బి) ఈ రెండు గోడల నిర్మాణాలకు లోపలి భాగం సిల్వర్ పూత ఉంటుంది
సి) రెండు గోడల నిర్మాణాల మధ్య శూన్య ప్రదేశం ఉంటుంది డి) బి, సి
26. ఒక నదిలో ప్రయాణిస్తున్న నౌక సముద్రానికి చేరిన వెంటనే...
ఎ) కొద్దిగా పైకి లేస్తుంది
బి) కొద్దిగా మునుగుతుంది
సి) అదేవిధంగా కొనసాగుతుంది డి) ఏదీకాదు
27. సముద్రపు సాంద్రత దేనిలో పెరుగుతుంది?
ఎ) సముద్రపు లోతు, లవణీయత తగ్గుతూ ఉంటే
బి) సముద్రపు లోతు, లవణీయత పెరుగుతూ ఉంటే
సి) సముద్రపు లోతు పెరిగి లవణీయత తగ్గుతూ ఉంటే
డి) లవణీయత, సముద్రపు లోతు పెరుగుతూ ఉంటే
28. కింది ద్రవాల్లో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
ఎ) నీరు బి) పాదరసం సి) ఈథర్ డి) ఆల్కహాల్
29. ఘనీభవించిన సరస్సులో చేపలు జీవించి ఉండటానికి కారణం?
ఎ) చేపల రక్తం వేడిగా ఉంటుంది
బి) మంచు కింద భాగంలోని నీరు ఘనీభవనం చెందదు
సి) మంచు ఒక మంచి ఉష్ణవాహకం
డి) ఏదీకాదు



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

30. రెండు పాదరస బిందువులను కలపగా ఒక పెద్ద బిందువుగా మారడానికి కారణం?
ఎ) కనిష్ఠ ఘనపరిమాణం
బి) గరిష్ఠ తలతన్యత
సి) కనిష్ఠ తలతన్యత వైశాల్యం
డి) గరిష్ఠ ఘనపరిమాణం
31. ఘనీభవించిన సరస్సు పైభాగంలో -15°C ఉష్ణోగ్రత ఉంటే కింది పొరల్లో ఉండే ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 0°C బి) 4°C సి) -15°C డి) -7.5°C
32. శీతల ప్రదేశాల్లో ఉపయోగించే థర్మామీటర్‌లో పాదరసం కన్నా ఆల్కహాల్ ద్రావణాన్ని తీసుకోవడానికి కారణం?
ఎ) ఆల్కహాల్ ఉత్తమ ఉష్ణవాహనం
బి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం తక్కువ
సి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం ఎక్కువ
డి) ఏదీకాదు
33. 97% సముద్రపు నీరు, 3% శుద్ధమైన నీరు ఉండే లవణం?
ఎ) జలావరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) శిలావరణం డి) వాతావరణం
34. నీరు అనేది ఒక?
ఎ) ఒక మూలకం బి) ఒక ద్రవం
సి) ఒక మిశ్రమం డి) ఒక సంయోగ పదార్థం
35. నీటిలో ఆక్సిజన్ ఎంత శాతం ఉంటుంది?
ఎ) 86% బి) 96% సి) 21% డి) 100%
36. చెమట ఎక్కువగా పట్టేస్థితి?
ఎ) వేడి అధికంగా ఉండి, గాలిలో తేమ ఉండటం
బి) వేడి అధికంగా ఉండి గాలి పొడిగా ఉండటం
సి) వేడి తక్కువగా ఉండి గాలిలో తేమ ఉండటం
డి) వేడి తక్కువగా ఉండి గాలి పొడిగా ఉండటం
37. వార్షిక గ్లోబల్ ఇన్నోవేషన్ బారోమీటర్‌లో ఇండియా స్థానం?
ఎ) 3 బి) 4 సి) 5 డి) 6
38. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం?
ఎ) ఏప్రిల్ 7 బి) మే 7
సి) ఆగస్టు 7 డి) సెప్టెంబరు 6
39. ఇండియాలో చమురు శుద్ధి కర్మాగారాల సంఖ్య?
ఎ) 19 బి) 18 సి) 17 డి) 16
40. వాటర్ గ్యాస్ అంటే?
ఎ) కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్
బి) కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్
సి) అల్యూమినియం హైడ్రేట్ డి) ఏదీకాదు
41. అనిమోమీటర్ ద్వారా దేన్ని లెక్కించవచ్చు?
ఎ) సముద్ర స్థాయిపైన ఎత్తుని బి) గాలి తేమను
సి) సముద్రపు లోతు డి) గాలి వేగాన్ని
42. వెంచురీ మీటర్ ద్వారా దేన్ని లెక్కిస్తారు?
ఎ) ప్రవాహిరేటు బి) గాలివేగం
సి) సాంద్రత డి) ఆర్ద్రత
43. మేఘాలు ఏర్పడటానికి కింది వాటిలో ఏది అవసరం లేదు?
ఎ) వాతావరణంలోని దుమ్ము కణాలు
బి) నీరు ఆవిరి కావడం సి) నీరు గడ్డకట్టడం
డి) గాలి
44. ద్రవ నైట్రోజన్‌లో దీర్ఘ అపరిశుద్ధమైనది?
ఎ) ద్రవ హీలియం బి) ద్రవ ఆక్సిజన్
సి) ఘన కార్బన్ డై ఆక్సైడ్ డి) ద్రవ హైడ్రోజన్
45. వేసవి ద్రవంగా పిలిచే పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) గాలియం డి) రేడియం

సమాధానాలు

		15) సి	23) బి	31) ఎ	39) ఎ
		16) డి	24) సి	32) సి	40) ఎ
1) బి	8) బి	17) సి	25) డి	33) ఎ	41) డి
2) బి	9) ఎ	18) ఎ	26) ఎ	34) డి	42) ఎ
3) సి	10) ఎ	19) సి	27) డి	35) ఎ	43) సి
4) ఎ	11) ఎ	20) బి	28) బి	36) ఎ	44) డి
5) డి	12) సి	21) ఎ	29) బి	37) డి	45) సి
6) సి	13) ఎ	22) సి	30) సి	38) ఎ	
7) సి	14) బి				

స్కాలర్‌షిప్

నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపీటీ), హోమీ బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్(హెచ్‌బీసీఎస్‌ఇ) ఉమ్మడిగా నిర్వహిస్తున్న నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్‌కు ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు.
విభాగాలు: ఆస్ట్రానమీ, బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్
అర్హత: నవంబరు 30 నాటికి ఇంటర్ లోపు చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు
వయసు: 1998 జులై 1 నుంచి 2003 జూన్ 30 మధ్య జన్మించి ఉండాలి
విభాగం: జూనియర్ సైన్స్
అర్హత: నవంబరు 30 నాటికి పదోతరగతి లోపు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: 2003 జనవరి 1 నుంచి 2004 డిసెంబరు 31 లోపు జన్మించి ఉండాలి.
ఈ ప్రోగ్రామ్‌లో అయిదు స్టేజీలు ఉంటాయి. మొదటి స్టేజీని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపీటీ) నిర్వహిస్తుంది. మిగిలినవాటిని హోమీ బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బీసీఎస్‌ఇ) నిర్వహిస్తుంది.
స్టేజ్ 1 - ఫస్ట్ స్టెప్ టు ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ 2018 ఎగ్జామ్స్: నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ ఇన్ ఆస్ట్రానమీ (ఎన్ఎస్ఈఏ), బయాలజీ (ఎన్ఎస్ఈబి), కెమిస్ట్రీ(ఎన్ఎస్ఈసి), జూనియర్ సైన్స్ (ఎన్ఎస్ఇజెఎస్), ఫిజిక్స్(ఎన్ఎస్ఈపి)
పరీక్ష తేదీలు: ఎన్ఎస్ఇజెఎస్ ఎగ్జామ్ నవంబరు 19న, మిగతావన్నీ నవంబరు 26న
ఎన్‌రోల్‌మెంట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ప్రతి సబ్జెక్టులో అర్హత పొందిన మొదటి 300 మందిని స్టేజ్ 2కు అనుమతిస్తారు.
స్టేజ్ 2 ఎగ్జామ్స్: ఇండియన్ నేషనల్ ఒలింపియాడ్స్ ఇన్ ఆస్ట్రోనమీ, బయాలజీ, కెమిస్ట్రీ, జూనియర్ సైన్స్, ఫిజిక్స్(ఐఎన్ఏఓ, ఐఎన్‌బీఓ, ఐఎన్‌సిహెచ్ఓ, ఐఎన్‌జెఎస్ఓ, ఐఎన్‌పిహెచ్ఓ)
స్టేజ్ 3: ప్రతి సబ్జెక్టులో ఓరియంటేషన్ కం సెలెక్షన్ క్యాంప్ నిర్వహిస్తారు. ఇందులో అర్హత పొందినవారిని స్టేజ్ 4 కింద ప్రి డిపార్చ్యూర్ ట్రైనింగ్‌కు పంపుతారు. తదుపరి స్టేజ్ 5 ఉంటుంది.
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.iapt.org.in
olympiads.hbcse.tifr.res.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింద పేర్కొన్న కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- **పీజీ డిప్లొమా**

విభాగాలు: క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ
కాలవ్యవధి: 24 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగం: ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్
కోర్సు వ్యవధి: 24 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి

జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు

- **బిగ్ డేటా అనలిటిక్స్**

కోర్సు కాలవ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి

- **ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1, ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్**

కోర్సుల కాల వ్యవధి: 12 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut



మీకు తెలుసా?

వేడి నీటికన్నా చల్లటి నీరు బరువుగా ఉంటుంది.



ఔనా!

మనుషుల్లో లాగానే..పిల్లులు, శునకాల్లోనూ ఎడమ చేతివాటం, కుడి చేతివాటం ఉంటాయి.

సూక్తి

అస్తమించిన సూర్యుడు తిరిగి ఉదయించినట్లే. పోరాడి ఓడినవాడు తిరిగి గెలుస్తాడు.

ప్రపంచం నిదురోయింది ఇలా..

తుంపరలు తుంపరలుగా వర్షం పడుతున్న వేళ.. మెత్తని పరుపుపై... నులివెచ్చని దుప్పటి కప్పుకుని పడుకుంటే... ఆ సుఖమే వేరు కదూ! చరిత్రలోకి తొంగి చూస్తే.. మంచాలు ఉండవు, పరుపులు కానరావు. 'గచ్చు' కూడా కనిపించదు. కటిక నేలపైనే కంటి నిండా నిద్రపోయేవారు. ఆనాటి ఆదిమ మానవుడి నుంచి.. ఈనాటి ఆధునిక మానవుడి వరకు ఎలా నిద్రించారో ఓ సారి చూద్దామా!

ప్రారంభం

క్రీ.పూ. 10000



ఈ కాలంలో ఎక్కువ శాతం గుహల్లో నివసించేవాళ్లు. నేలపైన జంతువుల చర్మం వేసుకుని నిద్రించేవారు

క్రీ.పూ. 3600



ఈజిప్షియన్లు కర్రతో చేసిన మంచాలపై పడుకునేవారు.

క్రీ.పూ. 3400



పర్షియన్లు 'వాటర్ బెడ్స్'ను ఉపయోగించేవారు. వీటిని గొర్రె చర్మంతో తయారు చేసేవారు.

క్రీ.పూ. 27



ఈ కాలంలో ఉన్ని లేదా పక్షుల ఈకలతో రూపొందించిన విలాసవంతమైన బెడ్స్ వచ్చాయి. రోమన్లు వీటిపైనే నిద్రించేవారు.

క్రీ.శ. 1300

మొదటిసారిగా 'మాట్రస్' అనే పదం ఈ కాలంలోనే వాడారు. 'మాత్రహ్' అనే అరబిక్ పదం నుంచి 'మాట్రస్' వచ్చింది.

యూరోపియన్లు గడ్డితో తయారుచేసిన 'ఫ్యాబ్రిక్ పరుపు'లపై కునుకు తీసేవారు.

1500 (పునరుజ్జీవన కాలం)



18వ శతాబ్దం



ఇదే కాలంలో కాటన్ పరుపులు వచ్చాయి. ప్రజలు వాటిని ఉపయోగించడం అలవాటు చేసుకున్నారు. అమెరికాలో కాటన్ ఉత్పత్తి పెరిగింది ఈ సమయంలోనే.

1865



'కాయిల్ స్ప్రింగ్ మాట్రస్' ప్రజలకు అందుబాటులోకి వచ్చింది ఈ కాలంలోనే. 'సామ్యూల్ పీ కిటిల్' ఈమాట్రస్‌పై పేటెంట్ హక్కులు పొందాడు.

1879

థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచానికి 'బల్బు'ను పరిచయం చేసిన సంవత్సరం. ఈ ఆవిష్కరణతో అమెరికా సగటు పౌరుని నిద్ర దాదాపు మూడు గంటలు తగ్గింది.

1950



విలాసవంతమైన పరుపులు వచ్చిన కాలం. కన్స్యూమర్ మార్కెట్‌లోకి ఇవి విరివిగా రావడంతో అందరినీ ఆకట్టుకున్నాయి

1970

స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం తొలిసారిగా 'స్లీప్ రీసెర్చ్ సెంటర్'ను ప్రారంభించింది.

1960



మోడ్రన్ వాటర్ బెడ్స్ వాడటం మొదలైంది.

1990



నాసా 'విస్కో ఎలాస్టిక్ ఫోమ్' పరుపుల స్ఫూర్తితో, 'మెమొరీ ఫోమ్ మాట్రస్'లు రూపొందాయి.

ప్రస్తుతం

2012



ఎక్కువ లేయర్లతో సాఫ్ట్ కుషన్‌తో, ఎంతో సౌకర్యంగా ఉండే విలాసవంతమైన పరుపులు అందుబాటులోకి వచ్చాయి.

పదాలు కనుక్కోండి

L	E	A	F	Y	E	Y	P	N
Y	O	A	Y	E	K	L	E	C
C	R	U	E	K	A	D	N	R
E	A	T	L	R	R	L	W	I
I	N	U	L	U	T	O	O	S
P	G	M	O	T	F	C	R	P
C	E	N	W	R	E	D	B	W
E	L	P	P	A	P	M	A	J
B	C	H	A	N	G	E	Q	K


YELLOW PIE BROWN RAKE ORANGE	COLD CRISP AUTUMN RED	LEAF CHANGE APPLE TURKEY

చెప్పగలరా?

ఉడతలో ఉన్నా కానీ మిడతలో లేను
వాద్యంలో ఉన్నా కానీ వాదంలో లేను
మంచిలో ఉన్నా కానీ కంచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా?: ఉదయం
జంతరమంతర్: 1. ఉమ్మడి 2. శ్రీకారం 3. సారూప్యం 4. మెరుపు



టంగ్ ట్విస్టర్స్

1. Excited executioner exercising his excising powers exces-sively.
2. Pail of ale aiding ailing Al's travails.
3. Double bubble gum, bubbles double.
4. Salty broccoli, salty broccoli, salty broccoli

జంతరమంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. మ్మఉడి ▸ ....
2. శ్రీరంకా ▸ ....
3. రూసాప్యం ▸ ....
4. రుపుమె ▸ ....



సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

కుమార్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.00
సంతోష్ - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 6.00,9.00
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 6.00PM
సెన్సేషన్ ఇన్‌సోమ్నియ - ఖైరతాబాద్ 2.15 PM
నర్తకి - అల్వాల్ 11.15,2.15,6.15,9.15
ఆరాధన ఎ/సి - తార్నాక 6.00,9.00

- 11.15,2.30,6.15,9.30
- ASIAN ఉప్పల్ 10.30,7.30,10.30
- ASIAN కూకట్‌పల్లి 10.00,7.40PM
- ASIAN - అత్తాపూర్ 10.30,7.40
- ASIAN ఎ/సి - కాప్రా 7.35PM
- ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 6.00PM
- ASIAN ఎ/సి - చింతల్ 2.30 PM
- PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.30,8.15
- PVR - మాదాపూర్ 11.00,7.45
- PVR - బంజారాహిల్స్ 1.00,11.00
- PVR - పంజాగుట్ట 12.00,7.45PM
- PVR కూకట్‌పల్లి 10.45,3.50,10.40
- INOX బంజారాహిల్స్ 11.00,7.40PM
- INOX ఎ/సి - కాచిగూడ 11.20,7.15PM
- ఎ/సి - అమీర్‌పేట్ 11.00,7.30
- ఎ/సి - శామీర్‌పేట్ 11.00,7.20
- Cinepolis ఎ/సి - కూకట్‌పల్లి 12.00,5.00
- Cinepolis - మల్కాజ్‌గిరి 11.00,5.05PM
- Cinepolis అత్తాపూర్ 11.00,5.05PM
- TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 2.00PM
- Cine కొంపల్లి 10.30,7.30,10.40
- ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.35 PM
- కాటేదాన్ 11.00,2.00,6.00,9.00
- ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 2.15 PM
- Cinetown ఎ/సి - మియాపూర్ 2.30,6.00
- ఎ/సి - ఎల్.బి.నగర్ 1.30,10.30
- ASIAN హన్మకొండ 10.25,7.40PM
- GEETHA ASIAN నిజామాబాద్ 1030,7.35,10.40
- ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- ఎస్2 సినిమాస్ - వరంగల్

తిరుమల - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
దుర్గ ఎ/సి - జగిత్యాల
శ్రీనివాస - గోదావరిఖని
ఆదిత్య ఎ/సి - ఖమ్మం
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
సాగర్ డీలక్స్ - మెదక్
సంతోష్ - రామాయంపేట
అశోక ఎ/సి - కల్వకుర్తి
అలంకార్ - సూర్యాపేట
వెంకట్రామ - వరంగల్
శాంభవి ఎ/సి - కాజీపేట్
GLOBAL CINEMAS



సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

- PRASADS ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45
- PVR మాదాపూర్ 10.30,1.20,7.10,10.50
- PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35
- PVR ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50
- PVR 10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM
- INOX బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20
- INOX కాచిగూడ - 12.35,5.10,10.00PM
- ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40
- ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55
- Cinepolis 11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM
- Cinepolis 11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM
- Cinepolis 11.10, 8.00 తమిళ్: 4.50,10.30
- TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45
- Cine సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM
- దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30
- **విజయలక్ష్మి** - ఎల్.బి.నగర్ 11.00,7.30
- **మహాలక్ష్మి** - కొత్తపేట 11.15,2.15
- ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
- ASIAN ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
- లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
- ASIAN - కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
- ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
- ASIAN రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
- ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
- Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
- ASIAN షెహన్ షా - చింతల్ 11.30,2.45
- ASIAN - హన్మకొండ 10.30,4.40,7.05
- GEETHA ASIAN - నిజామాబాద్ 10.40, 4.40PM
- ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- ఎస్2 సినిమాస్ - వరంగల్ 12.45,3.30,9.30

సప్న - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న - కాటేదాన్ 11.15,6.00
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శారదా - కాప్రా 11.00,2.00
మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్
కిన్నెరసాని - ఖమ్మం
సాయికృష్ణ ఎ/సి - కోదాడ
శాంతి ఎ/సి - కామారెడ్డి
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల
శాంతి ఎ/సి - మర్రిపెడ
సాయికృష్ణ ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - తిరుమలగిరి
రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల
వెంకటేశ్వర - తొర్రూర్
సినీమ్యాక్స్ - జహీరాబాద్
శ్రీనివాస ఎ/సి - తాండూర్
అశోకా - నిజామాబాద్
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
రాజశ్రీ ఎ/సి - రాయకల్
పద్మనాభ - రాయచూర్
శివే 70 ఎ/సి - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
లక్ష్మి - మహబూబాబాద్
కృష్ణ టాకీస్ - సత్తుపల్లి

కన్నడ కంఠీరవ డా॥ రాజ్‌కుమార్ మేనల్లుడు నటించిన భారీ చిత్రం

రేపే బ్రహ్మాండమైన విడుదల



అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 2.00,6.00,9.00

- PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్
- PVR ఎ/సి - మాదాపూర్
- PVR ఎ/సి - బంజారాహిల్స్
- PVR ఎ/సి - పంజాగుట్ట
- PVR ఎ/సి - కూకట్‌పల్లి
- INOX - బంజారాహిల్స్
- INOX ఎ/సి - కాచిగూడ
- ఎ/సి - అమీర్‌పేట్
- ఎ/సి - శామీర్‌పేట్
- Cinepolis ఎ/సి - కూకట్‌పల్లి
- Cinepolis CCPL - మల్కాజ్‌గిరి
- Cinepolis ఎ/సి - అత్తాపూర్
- TIVOLI - సికింద్రాబాద్
- Cine ఎ/సి - కొంపల్లి
- మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
- ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
- ASIAN సినీస్క్వేర్ఎ/సి - ఉప్పల్
- లక్ష్మీకళ - మూసాపేట్
- ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి
- ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
- ASIAN రాధిక ఎ/సి - కాప్రా
- ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- Cinetown సినీటౌన్ - మియాపూర్
- విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- ASIAN షా షహెన్‌షా - చింతల్
- ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
- GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
- ప్రతిమ - కరీంనగర్
- ఎస్2 ఎ/సి - వరంగల్

కిన్నెరసాని ఎ/సి - ఖమ్మం
మహేశ్వరి - మహబూబ్‌నగర్
పవన్ ఎ/సి - నిజామాబాద్
మహేశ్వరి - నారాయణ్‌పేట్
మయూరి - మంచిర్యాల
శాంతి 70 ఎ/సి - మర్రిపెడ
రంగా 70 ఎ/సి - వనపర్తి
శ్రీమాదవ్ ఎ/సి - ఐజా
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
రాఘవేంద్ర ఎ/సి - మక్తల్

శ్రీ రాజేశ్వరి ఫిలిమ్స్ - 9030161717, 9912233279



లక్ష్మణ్ ఎ/సి - వరంగల్
నర్తకి ఎ/సి - ఖమ్మం
కళాంజలి - ఇల్లందు
మమత - కరీంనగర్
బాలాజీ - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - కోదాడ
svc దేవి - జనగాం
జయశ్రీ - నర్సంపేట్
సుజన ఎ/సి - చిట్యాల
శ్రీనివాస - పెద్దపల్లి
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అచ్చిరెడ్డి - హాలియా
వెంకటేశ్వర - జోగిపేట్
సాయిరాం - రామయంపేట్
శ్రీనివాస - హుజూర్‌నగర్
వెంకట్రామ - నేరేడుచర్ల
శ్రీనివాస - కడ్తాల్
కమల ఎ/సి - భైంసా
బాలాజీ ఎ/సి - చేర్యాల



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

- PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 5.00PM
- PVR - మాదాపూర్ 5.10PM
- PVR - పంజాగుట్ట 10.40PM
- PVR - కూకట్‌పల్లి 12.45,10.30
- Cinepolis - కూకట్‌పల్లి 2.00PM
- Cinepolis - మల్కాజ్‌గిరి 2.05PM
- Cinepolis - అత్తాపూర్ 4.00PM
- Cine - కోంపల్లి 4.00PM
- ASIAN ఎ/సి - ఉప్పల్ 1.40
- ఇసిఐఎల్ - 9.15PM
- INOX - బంజారహిల్స్ 1.50PM
- ASIAN - కూకట్‌పల్లి 1.10PM
- ASIAN - అత్తాపూర్ 10.30
- ASIAN - కాప్రా 1.10
- MULTIPLEX - ఎల్‌బినగర్ 1.30
- Cinetown - మియాపూర్ 2.45PM
- ASIAN శ్రీదేవి - హన్మకొండ
- GEETHA ASIAN గీతా - నిజామాబాద్
- ఎస్2 సినిమాస్ - వరంగల్

లక్ష్మీకళా - మూసాపేట్ 2.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

ప్రతిమ 70 ఎ/సి - కరీంనగర్ | **రామకృష్ణ** - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
భారతీయ - వర్ధన్నపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
వెంకటలక్ష్మి ఎ/సి - చర్ల

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
బాబా - నారాయణ్‌పేట్
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
VRDRతిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

మల్లీశ్వరి ఎ/సి - తిరుమలగిరి

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట

రంగారెడ్డి
లక్ష్మి ఎ/సి - తాండూర్

"ఆనందోబ్రహ్మ" హిట్ తరువాత వస్తున్న మరో "హర్రర్ కామెడీ థ్రిల్లర్"

సెప్టెంబర్ 2న బ్రహ్మాండమైన విడుదల



- లక్ష్మీకళ - మూసాపేట్
- MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- PVR ఫోరం - కూకట్‌పల్లి
- PVR సెంట్రల్ - పంజాగుట్ట
- PVR ఇన్‌ఆర్బిట్ - మాదాపూర్
- Cinemax ఎ/సి - అమీర్‌పేట్
- INOX జి.వి.కె. - బంజారాహిల్స్

రామకృష్ణ ఎ/సి - వరంగల్
శ్రీకృష్ణ 70 ఎ/సి - సత్తుపల్లి
రంగా 70 ఎ/సి - వనపర్తి
భువనేశ్వరి ఎ/సి - ఐజా
మహేశ్వరి - మహబూబ్‌నగర్
లక్ష్మి 70 ఎ/సి - అచ్చంపేట్
తిరుమల ఎ/సి - ఉట్నూరు
రాఘవేంద్ర ఎ/సి - మక్తాల్
బాబా ఎ/సి - నారాయణ్‌పేట్
పవన్ ఎ/సి - నిజామాబాద్
మహేశ్వరి 70 ఎంఎం ఎ/సి - నారాయణ్‌ఖేడ్

SWARNA PRODUCTION - 7075702660, 9154578901

సెప్టెంబర్ 2న బ్రహ్మాండమైన విడుదల

ఈ చిన్న సినిమాని చూసి నేను సపోర్ట్ చేస్తున్నాను.
- మీ దిల్ రాజు



- PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.45PM
- PVR - మాదాపూర్ 8.10PM
- PVR - బంజారాహిల్స్ 7.35PM
- PVR - పంజాగుట్ట 1.30PM
- PVR - కూకట్‌పల్లి 1.45,8.00
- INOX - బంజారాహిల్స్ 2.30PM
- INOX ఐనాక్స్ ఎ/సి - కాచిగూడ
- Cinemax - అమీర్‌పేట్ 8.00PM
- Cinemax - శామీర్‌పేట్ 7.00PM
- Cinepolis - కూకట్‌పల్లి 5.50PM
- Cinepolis - మల్కాజ్‌గిరి 2.50PM
- Cinepolis - అత్తాపూర్ 5.15PM
- TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 12.00PM
- Cine Planet - కోంపల్లి 4.50PM
- - దిల్‌సుఖ్‌నగర్ 10.40PM
- ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
- ASIAN - ఉప్పల్ 1.20PM
- CINEPRIDE లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
- ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
- ASIAN - అత్తాపూర్ 11.00AM
- ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
- ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
- MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
- ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
- GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
- ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- - వరంగల్ 1.00,4.10

ఉమ్మడి జిల్లాలో 27,272 డబుల్ బెడ్‌రూమ్‌లు



భూమి పూజ చేస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

- మల్లాపూర్‌లో 15 ఎకరాల విస్తీర్ణంలో ఇళ్ల నిర్మాణం
- భూమి పూజ, శంకుస్థాపన చేసిన మంత్రి మహేందర్‌రెడ్డి

పహాడిషరీఫ్ : ఇళ్లు లేని పేదలకు అన్ని వసతులతో కూడిన ధన వంతుల ఇళ్లను తలపించేలా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించి ఇస్తుందని రవాణ శాఖ మంత్రి పి.మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం బాలాపూర్ మండల పరిధిలోని మల్లాపూర్‌లో సర్వేనంబర్ 73లో 15 ఎకరాల విస్తీర్ణంలో 2700 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనులకు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డితలో కలిసి భూమి పూజ, శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రూ.1,950 కోట్లతో 2015-2016, 2016-2017గాను 27,272 ఇళ్లు(అర్బన్, రూరల్) నిర్మించనున్నామన్నారు. రూరల్‌లో 185.7 కోట్లతో 3,672 ఇళ్లు, అర్బన్‌లో 23,600 ఇళ్లకు 1,758 కోట్లతో నిర్మించనున్నామన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో 11,900 ఇళ్ల నిర్మాణానికి 1,029 కోట్లు అవసరమన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో రూ.2,474 కోట్లతో లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశానికి ఆదర్శంగా నిలిచే పథకాలను, అభివృద్ధిని చేపట్టి రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ సాధన దిశగా సాగుతున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఇతర రాష్ట్రాలు పరిశీలించి తమ రాష్ట్రాల్లో కూడా ప్రవేశపెట్టాలని చూస్తాయన్నారు. ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ, మల్లాపూర్‌లోని సర్వే నంబర్ 73లో 2700 డబుల్ బెడ్‌రూం ఇళ్లు రూ.233 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. 25 బ్లాక్‌లు, 9 అంతస్తులు నిర్మిస్తున్నామన్నారు. ఒక్కో ఫ్లాట్ నిర్మించడానికి రూ.7.90లక్షలు ఖర్చవుతుందని, 30 ఫీట్ల రోడ్డు అహ్లాదకరమైన పార్కు, ఆస్పత్రి, పాఠశాల, కమ్యూనిటీహాల్, ఒక్కో బ్లాక్‌కు రెండు లిఫ్టులు, కింది ఫ్లోర్‌లో పార్కింగ్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం ముగిసేలోపు మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి కృష్ణా నీరందిస్తామన్నారు. ఈ ప్రాంతానికి గత పది సంవత్సరాలు ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. కుర్మల్‌గూడలో అసంపూర్తిగా ఉన్న పేదల ఇళ్లకు తెలంగాణ ప్రభుత్వం నిధులు మంజూరుచేసి త్వరలో పూర్తిచేసి లబ్దిదారులకు అందజేస్తామన్నారు. బడంగ్‌పేట నగర పంచాయతీ వైస్‌చైర్మన్ చిగురింత నర్సింహారెడ్డి మాట్లాడుతూ, సర్వే నంబర్ 73లో మల్లాపూర్‌కు చెందిన ఐదు కుటుంబాలు వ్యవసాయం చేస్తుండేవారని, మంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని నష్టపరిహారం లేదా ఇతర ప్రాంతంలో భూమి కేటాయించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బడంగ్‌పేట నగర పంచాయతీ చైర్మన్ సామ నర్సింహారెడ్డి, సరూర్‌నగర్ మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు తీగల విక్రంరెడ్డి, ఉమర్‌బామ్, కౌన్సిలర్లు దండు గణేష్, దశరథ్ నాయక్, వేణుగౌడ్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరక్టర్ బొర్ర జగన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం నిల్వలకు లక్ష మెట్రిక్ టన్నుల గోదాంలు

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామెల్

చేవెళ్ల రూరల్ : తెలంగాణ రాష్ట్రంలో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేసేందుకు గోదాంలు నిర్మిస్తున్నట్లు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామెల్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో మొక్కలు నాటారు. అనతరం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గతేడాది 78లక్షల మెట్రిక్ టన్నుల కందులు గోదాముల్లో నిల్వ ఉంచడం జరిగిందని చెప్పారు. వీటితోపాటు 98 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని స్పష్టం చేశారు. రాష్ట్రం ధాన్యాగారంగా విలసిల్లాలని సీఎం కేసీఆర్ లక్ష్యమని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రైతులకు అన్ని విధాల నష్టం జరిగిందని వాపోయారు. రాష్ట్రంలో 27 లక్షల మెట్రిక్ టన్నుల గోదాంలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. రైతుల రుణాలు మాఫి చేసిన ఘన సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. 2018 సంవత్సరంలో రైతులకు ఎకరాకు రూ. 4వేల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహయం అందించబోతుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతుందని తెలిపారు. బడుగు బలహీనవర్గాల సంక్షేమంతోపాటు సామాజిక న్యాయం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, టీడీపీ, కమ్యూనిస్టు పార్టీలకు కాలం చెల్లినట్లేనని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు మతిభ్రమించి టీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దేవుని విజయలక్ష్మీ శర్వలింగం, వైస్ చైర్మన్ మాసన్నగారి మాణిక్యరెడ్డి, పీఆర్ చాంబర్స్ అధ్యక్షుడు సత్యానారాయణరెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరక్టర్ యాదగిరి, చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరక్టర్లు సతీష్, కృష్ణారెడ్డి, ఎంపీటీసీ పద్మ వసంతం, మండల పార్టీ అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, మార్కెట్ శాఖ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామెల్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



పోటీలను ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

అట్టహాసంగా జోనల్‌స్థాయి ఖో-ఖో పోటీలు

ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

పోటీలను ప్రారంభించిన ఎంపీపీ లలిత, జడ్పీటీసీ హరిప్రసాద్

జిల్లా స్థాయి పోటీలకు నాలుగు టీమ్‌ల ఎంపిక

విజేతలకు రాష్ట్ర విద్యాశాఖ అదనపు సంచాలకుడు కృష్ణారావు బహుమతుల ప్రదానం

ఆమనగల్లు : ఆమనగల్లు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జోనల్ స్థాయి అండర్-14, 17 ఖోఖో పోటీలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల నుంచి వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 200మంది విద్యార్థిని, విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఆమనగల్లు ఎంఈవో రామేశ్వర్‌రెడ్డితో కలిసి ఎంపీపీ తల్లోజు లలిత వెంకటయ్య, జడ్పీటీసీ కండె హరిప్రసాద్‌లు పోటీలను ప్రారంభించారు. ఆయా మండలాల విద్యార్థులు ఉత్సాహంగా ఖోఖో పోటీల్లో తలపడ్డారు. పీఈటీలు చంద్రమోహన్, సుశీల, పరమేశ్, రఘుమారెడ్డి, నర్సింహారావు, అమృత, భీముడు, రామకృష్ణారెడ్డి, సైదులు పర్యవేక్షణలో ఉల్లాసంగా పోటీలు జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోటీలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఎంపీపీ లలిత వెంకటయ్య, జడ్పీటీసీ హరిప్రసాద్‌లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు శారీర దారుఢ్యానికి ఉపకరిస్తాయని పేర్కొన్నారు. విద్య, క్రీడల అభివృ ద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేయాలన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులకు ప్రతి ఒక్కరు చేయూతనందించి ప్రోత్సహించాలని కోరారు.

జిల్లా స్థాయి పోటీలకు నాలుగు జట్ల ఎంపిక

జోనల్ స్థాయి ఖోఖో పోటీల్లో భాగంగా జిల్లా స్థాయి జట్లకు నాలుగు టీంలను ఎంపికచేశారు. ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల నుంచి అండర్-14 విభాగంలో రెండు, అండర్-17 విభాగంలో రెండు జట్లను ఎన్నుకున్నారు. బాలికల బాలుర విభాగాలకు క్రీడాకారులను ప్రతి జట్టుకు 12మంది చొప్పున నాలుగు జట్లకు 48 మందిని సెలక్షన్ చేశారు.

జోనల్ స్థాయి విజేతలు

జోనల్ స్థాయి పోటీల్లో అండర్-14 బాలుర విభాగంలో ఆమనగల్లు జట్టు ప్రథమ, మాడ్గుల జట్టు ద్వితీయ, బాలికల విభాగంలో ఆమనగల్లు జట్టు ప్రథమ, కడ్తాల్ జట్టు ద్వితీయ, అండర్-17 బాలుర విభాగంలో ఆమనగల్లు జట్టు ప్రథమ, తలకొండపల్లి జట్టు ద్వితీయ, బాలికల విభాగంలో కడ్తాల్ జట్టు ప్రథమ, ఆమనగల్లు జట్టు ద్వితీయ బహుమతులు గెలుచుకున్నాయి. ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర విద్యాశాఖ అదనపు సంచాలకులు కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐలు రామలింగారెడ్డి, సురేశ్ యాదవ్, ఎంఈవో రామేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీలు నేనావత్ పత్యానాయక్, చుండూరు ఝాన్సీశేఖర్, సర్పంచ్ గుర్రం కరుణశ్రీ కేశవులు, జేఏసీ మండల నాయకులు పాపిశెట్టి రాము, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కండె సత్యం, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి, ప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఖోఖో పోటీలో తలపడుతున్న విద్యార్థులు



బహుమతులు ప్రదానం చేస్తున్న కృష్ణారావు

ఆహ్లాదకరంగా గాంధీ పార్కు

సేద తీరుతున్న విద్యార్థులు, ప్రయాణికులు



ముస్తాబైన గాంధీ పార్కు

వికారాబాద్ అర్బన్ : జిల్లా కేంద్రమైన వికారాబాద్‌లో ఎక్కడైనా పది నిమిషాలు హాయిగా వెళ్లి కుటుంబంతో గడుపుదామంటే అనువైన స్థలం లేకుండాపోయింది. అనంతగిరి, బుగ్గరామలింగేశ్వరం లేదా సినిమా తప్ప పార్కులోకి వెళ్లి కూర్చుందామంటే ఎక్కడ కన్పించదు. పేరుకే గాంధీ పార్కు, కాలనీ లోపల పార్కులు ఉన్నప్పటికీ అందులో ఎప్పుడు చెత్తాచెదారంతో, పిచ్చిమొక్కలతో నిండిపోయేది. ఇదంతా మొన్నటి వరకు కొత్త కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణరెడ్డి తన పని చురుగ్గా చేసుకుంటూ పోతున్నారు. ఇందులో భాగంగా గాంధీ పార్కుకు కొత్త మెరుగులు దిద్దుతున్నారు. ఎప్పుడు పిచ్చిమొక్కలతో దర్శనమిచ్చే గాంధీ పార్కు ఇప్పుడు అందంగా ముస్తాబై ఆహ్లాదం పంచుతుంది. ఎటు చూసినా పచ్చదనం కన్పిస్తుంది. ఇద్దరు ముగ్గురు కూలీలు నిత్యం పార్కులో పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్నారు. దీంతో మధ్యాహ్నం భోజనం చేయడానికి విద్యార్థులు, దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు గాంధీ పార్కులోకి వెళ్లి సేద తీరుతున్నారు. అభివృద్ధి చెందేందుకు పార్కులోకి వెళ్లేందుకు 5నుంచి రూ.10 తీసుకుని మరింత అభివృద్ధి చేయాలని పట్టణ ప్రజలు భావిస్తున్నారు.



ఆకట్టుకుంటున్న స్వాగత తోరణం



పార్కులో కూర్చున్న యువకులు